
గురువులు

వచన

ఆదిశంకరాచార్య దివ్యచరితామృతము


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్ధం మహానుభావులైన **మోహన్ పబ్లికేషన్స్** వెబ్ సైట్ వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్(http://www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) **మోహన్ పబ్లికేషన్స్** వారి వెబ్ సైట్: http://www.mohanpublications.com/
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com


ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) **- సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)**

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

మోహన్ పబ్లికేషన్స్ వారి వెబ్ సైట్:

http://www.mohanpublications.com/



అతి విశిష్టం ఈ దానం!

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

జగద్గురు

శ్రీ ఆదిశంకరాచార్య

దివ్యచరితామృతము



శతాధిక గ్రంథకర్త :
గురుశ్రీ గోపావఝుల గోపాలకృష్ణమూర్తి, ఎం.ఏ.
భాషా ప్రవీణ

కాపీరైట్ 2012 వెల : 36-00



అంకితం జగద్గురు శంకరాచార్య స్వామి దివ్యపాదారవిందములకు

అంకితం

క॥ డెబ్బదిరెండుమతమ్ముల
నిబ్బరముగతాన్‌జయించె నిటలేక్షణుడై
అబ్బురముగాదె ! శంకరు
డుబ్బుచునంకితమునిత్తునోమనిదీనిన్.

ప్రాప్తి స్థానము :
గురుశ్రీ గోపావఝుల గోపాలకృష్ణమూర్తి
డోర్‌నెం. 9-7-7, చందాసత్రం వెనుక, రాజమండ్రి.
సెల్ : 9959773207



అంకితం జగద్గురు శంకరాచార్య స్వామి దివ్యపాదారవిందములకు

అంకితం

క॥ **డెబ్బదిరెండుమతమ్ముల**
నిబ్బరముగతాన్‌జయించె నిటలేక్షణుడై
అబ్బురముగాదె ! శంకరు
డుబ్బుచునంకితమునిత్తునోమనిదీనిన్.

ప్రాప్తి స్థానము :
గురుశ్రీ గోపావఝుల గోపాలకృష్ణమూర్తి
డోర్‌నెం. 9-7-7, చందాసత్రం వెనుక, రాజమండ్రి.
సెల్ : 9959773207

కనకధరాస్తోత్రంలో 21 శ్లోకాలు ఉన్నట్లు మనకు తెలుసు. తాళపత్రాల్లో 3 శ్లోకాలు అధికంగా వున్నవి. అవి ఇవి -

1. బిల్వాటవీమధ్యలసత్సరోజే
   సహస్రపత్రే సుఖ సన్నివిష్టాం
   అష్టాపదాంభోరుహపాణిపద్మాం (బంగారం)
   సువర్ణవర్ణాం ప్రణమామిలక్ష్మీమ్
2. కమలాసవపాణినాలలాటే
   లిఖితామక్షరపంక్తిజంతోః
   పరిమార్జయమాతరంఘ్రిణాతే
   ధనికద్వారనివాసదుఃఖదోగ్ధ్రీమ్ (ఈనిన ఆవు)
3. అంభోరుహం జన్మగృహం భవత్యా వక్షస్థలంభర్తృగృహం మురారేః
   కారుణ్యతః కల్పయపద్మవాసే లీలాగృహంమే హృదయారవిందమ్

కీ.శే. యర్రాప్రగడ వెంకట సూర్యనారాయణమూర్తిగారి (అవిడి) తూ.గో.జిల్లా, ముట్టుకుంటే ముక్కలైపోయే 564+36 పేజీల గ్రంథం ఆధారంగా చాదస్తం లేకుండా రచించారు. భక్తులకు విసుగురాకుండా రచన వుండాలి. అందరికీ అర్థమయ్యేలా, ఎక్కువ అర్థం - తక్కువ పదం, లలితలలితములైన పదములపొందిక, మృదుమధుర రచన, చిన్నచిన్న వాక్యాలు, విశేషార్థాలు, స్వతంత్ర భావాలు, సామరస్య పూర్వక పరిష్కారాలు, ఇలా చాలాచాలా విషయాలతో సాగుతుంది నా రచన. ప్రాంతీయాలతో పరిమళిస్తుంటుంది-భక్తిభావం పొంగి పొరలుతూ వుంటుంది. హృదయం నుండి వెలువడి జాలువారే సెలయేరిది. దీని తుదమొదలు ఎవరికిని తెలియదు. హృదయం వున్న వారికి తప్ప ఒక విద్వాంసుని పరిశ్రమ మరొక విద్వాంసుడే సహృదయుడు, అసూయలేనివాడు గుర్తించగలడు. ధనం అందరికీ కావాలి. కనకధారాస్తోత్రం చాలామంది చదువుతారు మీరుచదివే స్తోత్రంలోలేనివి-3శ్లోకాలు పైన ఉదహరించాం. అది మీరు మీస్తోత్రంలో చేర్చుకుని పఠించండి. సత్ఫలితం పొందండి. నేను తి.తి.దే. ధర్మ ప్రచార పరిషత్‌వారు ఏర్పాటుచేసిన ఉపన్యాస కార్యక్రమం నిమిత్తం పశ్చిమగోదావరి, పెంటపాడువద్ద నున్న పడమర విప్పర్రు వెళ్ళాను. అక్కడ 11.12.2000 తేదీఉదయం 9 గం. సమయంలో చిరంజీవి కొడవటిగంటి వెంకట నరసింహాచార్యులు గారు నాకు శంకరావ తార చరిత్రము అనే గ్రంథం ఇచ్చారు. అది ముట్టుకుంటే ముక్కలైపోతున్నది. దానిని ఒక పసిపిల్ల వానిని సాకిన విధంగా భద్రపరిచాను. ఇప్పటి వరకు మధ్యలో ఒకరిద్దరు దానిని తీసుకువెళ్ళి బహు భద్రంగా తిరిగినాకిచ్చారు. నేటికి ఈ గ్రంథం యొక్క ముఖ్య ఆవశ్యకత నాకు అర్థం అయింది. ఈ విధంగా గ్రంథమాత సుకన్యగా మారింది. ఉద్గ్రంథం కాకుండా మరీ చిన్నది కాకుండా కష్టపడి దీనిని రచించి మీకందించాను.

ఈరోజు నాకృషి ఫలించిన సుదినం. ప్రతిరోజు దీక్షగా ఉదయం మాత్రమే రచించే యీ గ్రంథం ఈరోజు సాయంత్రం కూడా రచించబడి సంపూర్ణ దివ్య సుందరిగా మారింది.

శంకర పీఠాలు

తూర్పు - పురి (పూరీ జగన్నాథం) ఒరిస్సా రాష్ట్రం
దక్షిణం - శృంగగిరి (శృంగేరి) కర్నాటక రాష్ట్రం
పడమర - ద్వారక గుజరాత్ రాష్ట్రం
ఉత్తరం - బదరీనారాయణం

మహావాక్యాలు - తత్త్వమసి, అహం బ్రహ్మాస్మి, అయ - మాత్మాబ్రహ్మ, ప్రజ్ఞానం బ్రహ్మ, 19-6 11 తెల్లవారితే గురువారం బ్రాహ్మీముహూర్తం ఈ క్రింది విషయం వ్రాస్తున్నాను. కోయిల కూసింది. అమ్మ ప్రత్యక్షమయింది. శృంగేరీలో 1979లో శ్రీ గొల్లపూడి గోపాలకృష్ణమూర్తి గురుదేవులు (పీఠ విద్వాంసులు) నాకు ఉపదేశం ఇచ్చినపుడు 3 పర్యాయాలు రాత్రి భాగంలో అమ్మవారు ప్రత్యక్షమయ్యారు. అటువంటి నిదర్శనం కనిపిస్తేనే వారు ఉపదేశం ఇస్తానన్నారు. ఉపదేశానంతరం నాకు పృష్టాన్నభోజనం, నూతన వస్త్రాలు ప్రసాదించారు. నేను అభ్యంతరం చెప్పేను. మేమూ అలా తీసుకున్న వాళ్ళమే అన్నారు. ఆ సత్పురుషులు.

పీఠదేవతలు

శృంగేరీలో - శారదామాత - చంద్రమౌళీశ్వరలింగం

బదరీలో - పూర్ణాగిరి. పూరీ - దేవి విమల. ద్వారక - భద్రకాళి ప్రతి పీఠంలోను చంద్రమౌళీశ్వర స్ఫటికలింగాలను శంకరాచార్యుల వారు ప్రతిష్ఠించారు.

శంకరుల వారు శృంగ గిరికి వచ్చారు. (శృంగేరి) అక్కడ ఒక సర్పం పడగనీడలో కప్ప ప్రసవించడం చూచారు. పరస్పర విరోధ జంతువులు, మైత్రితో వున్నవేమి? అని ఆలోచించారు. అక్కడ ఋష్యశృంగ మహర్షి తపస్సు చేసినట్లు స్వామికి యోగంలో తెలిసింది. అక్కడ శారదామాతను ప్రతిష్ఠించారు. (701-2) సురేశ్వరాచార్యులు మొదలు ప్రస్తుత పీఠాధిపతులు శ్రీ భారతీతీర్థ మహాస్వాములు 35వారు. తపశ్శాలి యోగీశ్వరులు, శాంత మూర్తి, ధర్మ రక్షకులు, గురుభక్తి పరమావధిగా గల మహామహిమాన్వితులు (1974 మొదలు నేటి వరకు)

9-4-11 శ్రీమంతమైనది అజనాభదేశం (పూర్వనామం) శివసంకల్ప ముతో నిండినది. అదే భారతదేశం (ఇప్పటి నామధేయం) అనేక మతాలతో నిండి మత ప్రవక్తల వివిధ మత సిద్ధాంతాలతో అమాయకుల మనస్సులను

కలవరపరిచే మహావిపత్కర పరిస్థితి అది. అట్టి సమయంలోనే జ్ఞానప్రదుడైన పరమశివుడు అవతరించి ప్రజలను మేలుకొలిపి వారి అజ్ఞానాన్ని నిర్మూలించి, భక్తి జ్ఞానాలను వారికి అనుగ్రహిస్తూ వుంటాడు.

కైలాసంలో కదలిక మొదలయింది. శంకరుడు అవతరించకతప్పని అత్యవసర పరిస్థితి అది. శంకరుడు సన్యాసిరూపంలోనే సాక్షాత్కరిస్తు వుంటాడు వలసినపుడు కేరళ దేశం ప్రకృతి సౌందర్యంతో కల కలకల లాడుతూ వుంటుంది, అదే మళయాళ దేశం అక్కడ ప్రవహించేది పూర్ణానది. పూర్వం స్త్రీదేశంఅది. ఆ దేశంలోనే అర్జునుడు ప్రమీలచేతిలో ఓడిపోయాడు. కృష్ణపరమాత్మ ప్రమీలను అర్జునునకు వివాహం చేయించాడు. మళయాళ మంత్రాలు మహాప్రభావం గలవి. మళయాళదేశంలో చిన్న పల్లెటూరు కాలడి అక్కడి విప్రులు నంబూద్రి శాఖ వారు. వేదవేదాంగాది విద్యలలో నిష్ఠాతులు, నిష్ఠపరులు, బ్రాహ్మణఅగ్రహారం, కాలుదు కూడ కాలడిలో అడుగు పెట్టడానికి జడుస్తాడు. ఎదుకంటే అక్కడ అందరూ ధర్మం తప్పక నడుచుకుంటూ వుంటారు. అదీకాక సాక్షాత్తు శంకరుడే అచ్చట అవతరించ నున్నాడు.

కాలడిని పాలించే మహారాజు రాజశేఖరుడు ధర్మాత్ముడు. ఆయనకు పరమశివుడు స్వప్నంలో సాక్షాత్కరించి, నన్ను వెదుక్కొ ఇక్కడే భూమిలోపల ఉన్నాను. అని సెలవిచ్చాడు. రాజు ఉలిక్కిపడి లేచాడు. పండితులకు తన స్వప్నవృత్తాంతం వినిపించాడు. వారి నిర్దేశ ప్రకారం భూమిని పెకలించారు. స్ఫటికలింగం సాక్షాత్కరించింది. అందరూ మహదానందభరితులయ్యారు. రాజు తలిస్తే డబ్బులకు కొదవా? ఆలయం, శిల్పకళాసంశోభితంగా నిర్మించ బడింది. యధావిధిగా లింగ ప్రతిష్ఠ అయింది. రాజుపేర రాజరాజేశ్వర లింగంగా వెలసింది.


అక్కడ మహాశివ భక్తుడొకడున్నాడు ఆయన పేరు విద్యాధిరాజు. చాలా కాలానికి ఆయన చేసిన శివారాధన ఫలించి ఆయనకు ఒక సుపుత్రుడు కలిగాడు. ఆ బిడ్డ పేరు శివగురుడు.

జాతకర్మ, నామకర్మ, చౌల అన్నప్రాశన, అక్షరాభ్యాస, ఉపనయన సంస్కారములయిన అనంతరం, గురుకులంలో వేదవేదాంగాది విద్యలభ్య సించాడు శివగురుడు. గురుదక్షిణ సమర్పించాడు. గురువు అనుమతితో స్వగృహంచేరాడు. వివాహ వయస్కుడయ్యాడు. ఈ విషయం ఆనోట ఆనోట

విన్న మఖ పండితుడనే బ్రాహ్మణోత్తముడు తన కుమార్తె ఆర్యాంబను శివగురునకు ఇచ్చి వివాహం చేయాలని నిశ్చయించి విద్యాధిరాజును దర్శించి, విషయం విన్నవించి, సమ్మతింపచేసి, సుగుణవతి, శీలవతి, అనుకూలవతి అయిన తన కుమార్తెను శివగురునకు కన్యాదానం చేసి మహా వైభవంగా కల్యాణోత్సవం పూర్తిగావించాడు. అత్తవారింట అడుగు పెట్టి అందరి ఆయుర్దాయం పెంచింది ఆర్యాంబ. ధర్మపత్నిగా భర్తను సేవిస్తున్నది.

ఆర్యాంబా శివగురులు అన్యోన్యంగా జీవిస్తున్నారు. ఆర్యాంబ మహా పతివ్రత, శివగురుడు ఆమె సేవలకు ముగ్ధుడై ఆమె కోరికలను మనస్సులో తెలిసికొని అవితీరుస్తున్నాడు. శతాధిక వృద్ధులైన తల్లిదండ్రులు పుణ్యలోకాలకు తరలి వెళ్ళారు. పితృదేవతలు తరించాలి. పుత్రప్రాప్తి కావాలి. ఆర్యాంబా శివగురులు కఠోర నియమంతో ఈశ్వరారాధన చేసారు. వారి తపం ఫలించింది. శివగురునకు స్వప్నంలో శివసాక్షాత్కారం అయింది. సద్గుణ సంపన్నుడైన అల్పాయువు గల ఒకే ఒక పుత్రరత్నం కావాలా? దుష్టులైన బహుపుత్రులు కావాలా? అన్నాడు శంకరుడు. ఒక సుపుత్రుడే కావాలన్నాడు శివగురుడు. తథాస్తు అన్నాడు పరమశివుడు. మెలకువ వచ్చింది. భార్యకు స్వప్న వృత్తాంతం వినిపించాడాయన, సంతోషం పట్టలేక పోయేరు వారు. శివార్చన, సమారాధన, శేష ప్రసాద భక్షణ వారి నిత్యకృత్యాలయినవి. కాలక్రమేణ ఆర్యాంబ గర్భవతి అయింది. ఆమె కోరికలన్నీ తీర్చాడు శివగురుడు నవమాసాలు నిండాయి. అన్నీ శుభశకునాలే.

క్రీ.పూ. 509- అది యుధిష్ఠిర (ధర్మరాజు) శకం 2630 సం.లు గడిచినవి. నందననామ సం.ర వైశాఖ శుద్ధ పంచమి, ఆదివారం పునర్వసునక్షత్ర కర్కాటకలగ్నం, ఆర్యాంబకు సుపుత్రోదయం, లోకానికి జ్ఞానోదయం. అప్పటి గ్రహ సంపత్తి (కలియుగం 2593 సం.లు) మేషంలో రవి (ఉచ్చ) బుధుడు, పునర్వసులో (కర్కాటకం) స్వక్షేత్రం, చంద్రుడు మీనంలో శుక్రుడు (ఉచ్చ) గురుడు లగ్నంలో (ఉచ్చ) తులలో శని (ఉచ్చ) మకరంలో అంగారకుడు (ఉచ్చ) ఈ శుభ సమయం మహా పవిత్రం. అభిజిత్ ముహూర్తం. అందరికీ లభించనిది. సత్ఫలదమైనది. జాతకర్మ అనంతరం, నామకర్మ-శంకర -



ఆది శంకరాచ్యుల వారి జ్యోతిశ్చక్రము

శంకరుని కృపవలన జనించిన కారణాన 'శంకరుడు' అని దైవజ్ఞులు నామకరణం చేయించారు. చౌల, అన్నప్రాశన, అక్షరాభ్యాసాలయ్యాయి. ఐదవ యేటనే ఉపనయనం, నాల్గవ యేటనే పితృవియోగం. శివగురుడు శివైక్యం పొందాడు. ఉపనయనానంతరం వేదశాస్త్రాలు క్షుణ్ణంగా అభ్యసించాడు శంకరుడు గురుకులవాసం, మధూకరవృత్తి, గురుశుశ్రూషణలతో కాలం సులువుగా గడిచిపోతున్నది.

లక్ష్మీప్రసన్నం

అది ఒక శుభదినం. శంకరుడు మధూకరానికి గ్రామంలోనికి వెళ్ళాడు. అది ఒకనిరుపేద గృహం ఆగేడక్కడ. భవతి భిక్షాందేహి మాతా అన్నపూర్ణేశ్వరీ అని అర్థించాడు. ఇంటిపై ఆకులు చెదరినవి, ఒంటిపై బట్ట చినిగినవి. చంకలో బిడ్డ ఆకలి అంటూ నీరసంగా ఏడుస్తున్నాడు. సమయానికి స్వామి పిలుపు, గుండెఝల్లుమంది కులాంగనకు. స్వామీ! యజమాని భిక్షాటనకు వెళ్ళారు. ఆగండి క్షణం. ఆయన రాగానే మధూకరం సమర్పిస్తాం. మీ చేతిలో సమర్పించడానికి నా చేతిలో ఏమీ లేదనడానికి సిగ్గుపడుతున్నానంటూ తలవాల్చి కన్నీరు కార్చింది కాంతాశిరోమణి. తిలకించాడు బాలవటువు. నీ చేతిలో లేకుంటే నీ బిడ్డ చేతిలో వుందికదమ్మా అన్నారు, ఆమె పరికించింది చంకలోని చంటి బిడ్డను ఒక్క ఉసిరి కాయ, ఆహా అనుకుతంది. ఆశ్చర్యపోయింది. అదే సమర్పించింది. ఆనందించాడు ఆచార్య వటువు. అనుగ్రహం. మహాప్రసాదం అన్నారు. మహాలక్ష్మిని 21 శ్లోకాలతో స్తుతించారు. అమ్మ ప్రత్యక్షమైంది. తల్లీ! నీకృపచాలా గొప్పది. ఈ తల్లిదరిద్రం పోగొట్టుమన్నాడు. నాయనా! వీళ్లు పూర్వజన్మలో మహా పాపం చేసారు. ఎవరికీ ఏమీ పెట్టలేదు. ఆ పాప ఫలం ఇపుడనుభవిస్తున్నారు. ఎలామరి? అన్నది. నీదర్శనం పాపహరం భాగ్యప్రదం. ఆలోచించుమరి 'పత్రం పుష్పఫలం... ఇదిగో ఫలం, గైకొను, వీళ్లకు ఎట్టి ఫలం

యిస్తావో నీ యిష్టం! భక్త్యాసమర్పయేతుభ్యం అంటూ తన చేతిలోని ఉసిరి పండును లక్ష్మీమాత చేతనుంచాడు. శంకరవటువు నిరుత్తర అయింది. కనకధాత్రీఫలవర్షం–మరి మూడుశ్లోకాలు (తాళపత్రాలలోని అధిక శ్లోకాలు) పఠించి దరిద్రదేవతను సాగనంపి, శ్రీదేవిని సంతోషపరిచాడు. అవతార మూర్తి శంకరుడు. అదృశ్యమైంది ఆ తల్లి. మధూకరం మధురం సుమధురం. గృహయజమాని విచ్చేసారు. ఆయన చూచాడు స్వర్ణధాత్రీ ఫలాలు బంగారం లాంటి బాలవటువు. శరీరం, మనస్సు కూడా బంగరుమయం, అర్థమ యిందా త్రికాలవేదికి. బాలవటువు – పాదాలుకడిగాడు. స్వర్ణపుష్పార్చన, సర్వాలంకార సంశోభిత కులకాంత, చిరునవ్వు మోముతో స్వాగతించింది భర్తను వారి వంశాంకురం బంగరు మొలతాడు, పట్టుదట్టీ, కనకధాత్రీ ఫలంతో గజ్జలు ఘుల్లన కదలివచ్చాడు. ముగ్గురూ ముచ్చటగా పూజించారు. ముద్దుల శంకరుని, ఆశీస్సులిచ్చి అదృశ్యమయ్యాడు వటువు. బంగారు భవనంలో ప్రవేశించారు. గృహస్థులు మువ్వురు, భార్యా బిడ్డలతో సుఖ సంతోషాలనుభవించి బ్రతికినంత కాలం మహాలక్ష్మిని సేవించి అంత్యానికి ఆమె సాన్నిధ్యం పొందాడు యజమాని.

ఇక బ్రహ్మలోకానికి వెడతాం మనం. ఒక రోజు బ్రహ్మసభ చేసాడు. మునులు, ఋషులు, దేవతలు నిండి వున్నారు సభలో. వేద స్వస్తి జరుగు తున్నది. వయోవృద్ధుడైన దూర్వాసుడు బోసి నోటితో స్వస్తి పలికాడు. నవ్వింది సరస్వతి, చూచాడు ముని, రుద్రమూర్తిగా మారాడు. మానవులకు వార్ధక్యం సహజం. విద్యావయోవృద్ధులు ఆక్షేపించరాని వారు. చదువుల తల్లికి ఆమాత్రం అవగతం కాదా! సరే. నువ్వు భూలోకంలో జన్మించు మన్నాడు. హడలెత్తి పోయింది శారద. క్షమించమంది. విమోచనం అనుగ్రహించమని వేడుకొంది. బ్రహ్మ, మునులు, కిమన్నాస్తి శాంతించాడు ముని. కైలాసవాసి శంకరుడు భూలోకంలో అవతరించినపుడు నీకు దేవత్వం సిద్ధిస్తుంది. బ్రహ్మకూడా నీకు భర్తగా పుట్టి నీకు సంతోషం కలిగిస్తాడంటూ దుర్వాసుడు నిష్క్రమించాడు.

ఉభయభారతీ - విశ్వరూపుల వివాహం

అది శోషనదీతీరం. శ్రోత్రియ బ్రాహ్మణ అగ్రహారం. అక్కడ వేద వేదాంగ కోవిదుడైన విశ్వమిత్రుడు అనే విప్రవర్యుడు నివసిస్తున్నాడు. వయసు మీరిన ఆయన అపుత్రుడు, బిడ్డల కోసం చాలా కాలం తపించాడు. భార్య గర్భవతి అయింది. సుపుత్రికను కన్నది. ఆబాల పేరు ఉభయ భారతి (సరస్వతి

ఇలా పుట్టింది) ఉభయ = రెండు (సంగీతం, సాహిత్యం) రూపాల, భారతి, సరస్వతి దినదిన ప్రవర్థమాన అయింది.

హిమమిత్రుని కుమారుడు విశ్వరూపుడు చాలా దూరంగా వున్న అగ్ర హారం వీరి నివాసం. బ్రహ్మ యొక్క రెండవ రూపం విశ్వరూపుడు. విశ్వరూప ఉభయ భారతులు పరస్పర సుగుణాకర్షితులు. (రుక్మిణీ కృష్ణుల వలె) ప్రేమ అంకురించింది వారిమధ్య. ఆనోట ఆనోట తలిదండ్రులకు తెలిసింది. చిగురించి, పుష్పించి ఫలించింది. ఉభయులకు వివాహం చేసేరు తల్లిదం డ్రులు. విష్ణుమిత్రుడనే విప్రవర్యుడు ఈ పుణ్యం మూట గట్టుకున్నాడు. ఈ విశ్వరూప ఉభయ భారతులే – బ్రహ్మ, సరస్వతుల మరియొక రూపం. విశ్వరూపునకే మండనమిశ్రుడని పేరు. మండన మిశ్రుని వాదంతో ఓడించిన శంకరులు అతనికి సన్యాసమిచ్చి, సురేశ్వరాచార్య అనేనామంతో శృంగేరీ పీఠానికి మొదటి పీఠాధిపతిని చేసారు.

తల్లి కోరిక

శంకరమాత ఆర్యాంబకు వార్ధక్యం వచ్చిపడింది. పూర్ణానదీ స్నానం నిత్యకృత్యం ఆమెకు. నడవలేదు. వెళ్ళలేదు. వయసుతోబాటు చాదస్తం పండిపోయింది. అది శరీరవృక్షాన్ని విడిచి రాలడం లేదు. ఎలాగ? మండు వేసవి నదీ స్నానానికి వెళ్ళాలి రావాలి. ఒకటే విచారం. గ్రహించారు ఆచార్య స్వామి మాతృ హృదయం. అమ్మా! విచారించకు. నీ స్పర్శ కోసం పూర్ణానది నీ దగ్గరకే వస్తుందిలే అన్నాడొకనాటిరాత్రి తల్లితో అమాయకుడు అనుకొందామె. వేకువ అయింది మెలకువ వచ్చింది, పూర్ణానది తన వాలికిలో వుంది. ఆశ్చర్యపోయింది. బాల వాక్యం బ్రహ్మవాక్యం అనుకొంది. మనసార నమస్కరించింది నదీమాతకు. ముమ్మారు మునిగింది. మొక్కులు చెల్లించుకొంది, ఇక నిత్యస్నానం అందులోనే.

రాజు కోరిక

“శంకరుని మహిమలు విన్న కేరళ దేశపు రాజు రాజశేఖరుడు బాలస్వామిని దర్శించగోరి తన భవనానికి ఆహ్వానించాడు. స్వార్థం లేని శంకరులూతని ఆహ్వానం ఔననక – కాదనక మిన్నకున్నారు. అర్థమయింది. కవిరాజు రాజశేఖరునకు తానేపోయి స్వామిని దర్శించారు. తన నాటక త్రయం స్వామికి చదివి వినిపించారు. ఆశీర్వదించారు స్వామి. రాజ్య పాలనకు తరువాత వారసత్వం ఎవరికి? నీకాబోయే సుపుత్రునికే అన్నారు.

అప్పటి వరకు సంతానహీనుడైన రాజశేఖరునకు సుపుత్రోదయమయింది. అమిత ధనరాసులు స్వామిపాదుకలందర్పించాడు రాజు. కాలడి అగ్రహారీకులకు పంచి యిచ్చాడు శంకర బాలస్వామి రాజశాసనంగా –

వివాహం

వార్ధక్యంవచ్చి మీద పడింది. మృత్యువు అనే కొండ చిలువ రెండు కాళ్లను పట్టేసింది. నడక మందగించింది. క్రమక్రమంగా ఈ కాలసర్పం కంఠం వరకు మింగడం ఖాయం – అపుడే కంఠంలో గురక. ఇంకేముంది. దాని కాలకూటవిష ప్రభావమే ఈ గురగుర. ఎపుడో గటుక్కుమనడం ఖాయం. అబ్బిగాడికి బుద్ధిమంతురాలైన అమ్మాయి కావాలి. శంకర దర్శనానికి వచ్చే పండితులకు మునులకు ఈ విషయం చెబుతూనే వున్నది ఆర్యాంబ. సరేచూద్దాం అన్న వాళ్లందరు పిల్లనుచూడ్డం మాట ఎలా వున్నా ముందుగా శంకరుని జాతక చక్ర పరిశీలించారు. ఈ అల్పాయుష్కునకు పెళ్ళి చేయించి ఏ చిన్నారి గొంతు కోయగలం అని గుసగుసలాడుకున్నారు. ఆర్యాంబకూ ఈ విషయం తెలుసు. శివగురుడు ఏనాడో తనకు చెప్పాడు. అయినా తల్లి కోరిక. తన బిడ్డ గృహస్థుకావాలి. ఏదో తపన. మనో వేదన. గ్రహించాడు బాలశంకరుడు. అన్నాడు తల్లితో 'అమ్మా సంసారం దుఃఖసముద్రం. ఆయువుకల్పాంతం వరకు వున్నా ఇంకా బతకాలనే ఆశ వుంటుంది జీవికి. బ్రహ్మ కోట్ల సంవత్సరాలు జీవించినా మరణం మానదాయనకు. నన్ను గూర్చి నువ్వు చింతించకు అంత్యానికి హరినామస్మరణం అన్నారు ఆర్యులు. పంచములు సైతం జపించి తరించే పంచాక్షరి నిరతం జపించు. ముక్తి నీకు హస్తామలకం. నాపెళ్ళి ప్రయత్నం విరమించు అనిన బాలవిరాగి శంకరుడు తన బిడ్డ అయినప్పటికి, భర్తరూపమే ఇది కాబట్టి, భగవత్తేజము తన బాలునిలో దర్శించి మిన్నకున్నది మహా ఇల్లాలు.

అమ్మా! మరణ సమయంలోనైనా నేను సన్యసించాను' అన్న దానికి మోక్షం కరతలామలకం. నాకు ఎలాగూఅల్పాయువేకదా! నేను సన్యసించక తప్పదు. తండ్రి, భార్య, తల్లి దానికి అంగీకరించాలి. పై యిద్దరు ఎలాగు లేరు. ఇక నీ అనుమతి లభిస్తే చాలు. సన్న్యాసించడం చాలా సులువు అన్నాడు బాలశంకరుడు. కిక్కురుమనలేదు ఆర్యాంబ. తన అన్న జయదేవునకు కబురు పంపి రప్పించి విషయం వివరించింది. 'అపుత్రస్యగతిర్నాస్తి' మొ. సూక్తులతో అతని బుద్ధిమరలించాలని చూచాడు జయదేవుడు. మరి

శుక మహర్షిసంగతి! భక్తి జ్ఞానవైరాగ్య సంపన్నులకు పుత్రులతో పనే మున్నది? అన్నాడు శంకరుడు. అతని స్థిర నిశ్చయం అర్థం చేసుకున్న ఆర్యాంబ జయదేవులు ఆ ప్రయత్నం విరమించారు.

"సన్న్యాసం"

ఒకనాటి వేకువ జాము. ఆర్యాంబా శంకరులు పూర్ణానదీ స్నానానికి వెళ్ళారు. స్నానం చేస్తున్నారు. హఠాత్తుగా శంకరులు నదిలో మునుగుతూ, తేలుతూ, గుడ్లు మిటకరిస్తూ, నీళ్ళు మింగుతూ – అమ్మా! రక్షించు. నన్నేదో పట్టుకు లాగేస్తోంది అన్నారు. అవధ్యురాలను నేను ఎట్లా? ఈ దురవస్థ ఏమిరా అంటూ వాపోయింది. అమ్మా! ఈ దురవస్థ నుండి నన్ను ఒడ్డుకు చేర్చాలంటే నేను సన్న్యసించడానికి అనుమతించమన్నాడు. చేసేది లేక 'తథాస్తు'అన్నది ఆర్యాంబ. అమ్మయ్య ఈ జలచరం నన్నువిడిచి పెట్టేసిందమ్మా! సంసార మకరి నన్నేమీ చేయలేదిక, ఆతుర సన్న్యాసం అనుగ్రహించావు నీవు. ఈమాత్ర ఋణం రెండు విధాల తీర్చుకోవలసియున్నది నేను. నాకు జన్మనిచ్చావు, సన్న్యాసమిచ్చావు. ఈ ఋణాలు తప్పక తీర్చుకుంటాను. నన్ను అనుమతించు. నేనూ క్రమసన్న్యాదీక్షపొందాలి. సద్గురువును వెతుక్కోవాలి. పోయివస్తా. నన్ను నువ్వు స్మరించినపుడు నీ సాన్నిధ్యమందుంటా. అనుమతించమంటూ నిష్క్రమించాడు శంకరుడు. భర్త శివగురుని, కులదైవం శంకరుని స్మరిస్తూ చేసేది లేక స్వగృహం చేరుకున్నది ఆర్యాంబ.

యథావిధిగా గృహకృత్య నిర్వహణ, కృష్ణపూజ ఆమె నిత్యకృత్యాలు. పూర్ణానదీ తాడనానికి శిధిలమైన దేవాలయం. అందులో ఒరిగిపోయిన కృష్ణ విగ్రహం. కనుల ముందుకదలాడినవి ఆర్యాంబకు. ఎలా? అబ్బాయి వెళ్ళిపోయాడు. నాకుదిక్కెవరు? నా కోరిక తీర్చేదెవరు? ఆయన పునరుద్ధరణ, శ్రీకృష్ణ నిత్యార్చన, అనుకుంటూ రాత్రి నిద్రపోయిందామె. స్వప్నంలో కృష్ణ సాక్షాత్కారం. అన్నీ శీఘ్రం పూర్తి అవుతవి. నీ కోరిక తీరుతుందన్నాడు పరమాత్మ కన్ను తెరిచింది ఆర్యాంబ. బ్రాహ్మీ ముహూర్తం. ఎట్ట ఎదుట బాలశంకరుల సాక్షాత్కారం. అమ్మా నీకోరిక తీర్చిమరీ నేను కదలి వెడతాను. బెంగవవలదన్నాడు. అగ్రహారీకులను సమావేశపరచి, రాజశేఖరుడిచ్చిన ధనరాశులలో కొంత, కొంత యాచించి, ఆలయ నిర్మాణం, కృష్ణ ప్రతిష్ఠ పూర్తి గావించి, అర్చకులను నియమించి, అమ్మకు ఆ నిధి సమర్పించి, జ్ఞాతులకు తల్లిని వప్పగించి అదృశ్యుడయ్యాడు.

"అన్వేషణ"

ఉత్తరదిశగా ప్రయాణం. అది బ్రాహ్మీముహూర్తం. శారద అనుగ్రహం లభిస్తుందనుకున్నాడు. బ్రహ్మజ్ఞానప్రదం ఈ ముహూర్తం. వేదశాస్త్ర విద్యా దాయకం ఈ శుభముహూర్తం అనుకుంటూ అదే పోక. చూచేవారికి చూడ ముచ్చట, మాట్లాడేవారికి మనశ్శాంతి, పలుకేబంగారం. క్షణంలో మెరుపులా మాయమౌతాడు. ఎవరికీసమాధానం చెప్పడు. అంతా ఏకాగ్రత జనపదాలు, పల్లెలు, పట్టణాలు, పర్వతాలు, నదులు, అరణ్యాలు, అతిక్రమించి నర్మదా నదీతీరం చేరాడు. శివుడు లింగరూపాలుగా అసంఖ్యాకంగా అందులో నెలకొన్నాడు. ఆ విశ్వమూర్తికి ఆత్మలో అర్చన చేసాడు. మునులదర్శనం అయింది. ఒకమునిముందు పోతూ తనతో రమ్మని సైగచేసాడు. అనుసరిం చాడు శంకరుడు ఒక గుహ వెలుగులు చిమ్ముతున్నది. ఇంద్రియములను జయించిన (గోవింద) యోగి దర్శనం. కనులు మిరుమిట్లు గొలిపే కాంతి పుంజం. 'తస్మైశ్రీగురుమూర్తయే నమ ఇదం' ఈ గోవిందుడే నా గురుమూర్తి. నేను గోవిందడను కావాలి. అనుకొంటూ గోవిందునకు ప్రదక్షిణమాచరిం చాడు. పాదాభివందనం చేసాడు. గుహకు మాత్రమే ఎందుకనగా ఆ గుహ ద్వారం చాలా చిన్నది.

గోవిందభగవత్పాదాచార్య అందులో తపోనిష్ఠతో వున్నారు. ఈ ఆచార్య స్వామి ఆదిశేషుడు. పతంజలిగా జన్మించి యోగశాస్త్రం రచించారు. అనే విషయం శంకరుని ఆంతరాత్మకు అవగతమయింది. సద్గురుపాద పద్మాల యందు మనసు లగ్నం చేసి 'అన్యధాశరణం నాస్తి' 'త్వమేవ శరణంమమ' అన్నారు. ఎవరునువ్వన్నారు గురుమూర్తి. ఎవడనూ కాను చిదానంద రూప శివుడనన్నారు శంకరులు. అర్ధమయిందా చార్యవర్యులకు. దర్శనభాగ్యం కలిగించారు. బాలుని అభీష్టం మేరకు క్రమసన్యాసం ఇవ్వబడింది. శిఖా యజ్ఞోపవీత విసర్జన – శంకర నామకరణం – ఆచార్య అనేది ఆలోచనతో అనుగ్రహించినది. 'శంకారాచార్య' శం=శాంతిని, కర= కలిగించు ఆచార్య (ఆచరించే) గురువు అని ఉపదేశం ఇచ్చేముందు తాను ఆచరించి చూపేవాడే ఆచార్యుడనబడతాడనే అర్థంలో ఈ నామం శంకరబాలయతికి గురుముఖత అనుగ్రహించబడింది.

గురు శుశ్రూష మొదలైంది. విద్యలు వరిస్తున్నవి అలవోకగా అఖండ ఆత్మజ్ఞానం హృదయంలో నిండిపడింది. గోవిందులు బదరీ నారాయణ

మూర్తి దర్శనానికి పయనమయ్యారు. శంకరులు గురుస్థానాన్ని పూజిస్తు వుండిపోయారు. వర్షకాలం ముంచుకు వచ్చింది. నర్మద పొంగి పొరలింది. ఏళ్ళూ కోళ్ళూ ఏకమైపోయినై మానవులు, పశువులు నిరాశ్రయులయిరి. గోవిందస్వామిని శరణుకోరివచ్చారక్కడకు. స్వామిలేరక్కడ – శంకరాచార్య స్వామి వున్నారు. విన్నారు వారి ప్రార్ధన. ఒక కొత్తకుండ తెప్పించారు. పరవళ్ళు తొక్కుతున్న నర్మదను ఆహ్వానించారు. కిక్కురుమనలేదు నర్మద. పాము పాములవాని బుట్టలోదూరినట్లు నర్మద భాండంలో దూరి కూర్చుంది. అంతాసుఖాంతం. ప్రజలానందించారు. నతి,నుతిగావించారు. బాల శంకరా చార్యుల శక్తి,మహిమ, అర్ధమయిందందరికి. యథాస్థానాలకు వెళ్ళారు. గోవింద భగవత్పాదులు ఆశ్రమానికి విచ్చేసారు. శిష్యశంకరుల మహిమను భక్తుల ద్వారా విని విస్తుపోయారు. పూర్వ, అపూర్వ చరిత్ర జ్ఞాపకం వచ్చింది వారికి.

శంకరావతారం

హిమాలయాలలో దేవతల యజ్ఞం. ఇందుద్రు, దేవతలు, మునులు వేదికపై కిక్కిరిసి వున్నారు. గోవిందభగవత్పాదులు ఆ యాగం తిలకించ బోయారు. వ్యాసుల వారి దర్శన భాగ్యం లభించింది వారికి. స్వామీ! 'అహంభో! అభివాదమే' అని నమస్కరించి విన్నవించారు. వారితో 'వ్యాసో నారాయణోహరిః' కావుననే వేదవిభజన జరిగింది. వేదసారమైన పంచమ వేదం (భారతం) మాకు లభించింది. స్త్రీశూద్రుల కోసం పురాణాలు రచిం చారు. తమరు. పతంజలియోగశాస్త్ర భాష్యం, ఉపనిషత్తులు చాలా చాలా అందించారు తమరు. బ్రహ్మసూత్రాలు వేదాంత శిరోభూషణాలు, వీటికి ఏకాభిప్రాయం అవసరం. భాష్యరచనచేయవేడెద అని ప్రార్థించారు. విన్నారు వ్యాసమహర్షి. ఆనందం గోవిందా! పూర్వం దేవతలు పరమశివుని గూర్చి ఈ విషయమే పృచ్ఛ చేశారు. ఆయన అన్నది విను. పరమ రహస్యమది. నా అంశంతో జన్మించిన వ్యాస సమసామర్థ్యం కలిగిన 'శంకర బాలయతి – గోవింద భగవత్పాద శిష్యుడై అనేక మహిమలు కలిగి భారతావని అంతట సంచరిస్తూ వుంటాడు. హద్దు మీరిన నర్మదానదిని తన వద్దకు రప్పించి కడవలో కదలకుండ పదిలపరుస్తాడు. ఆ తరువాత ఆ శంకరాచార్య స్వామి బ్రహ్మసూత్ర భాష్య రచన గావిస్తాడు. అంటూ వ్యాసుల వారు వివరించిన శంకరావతార గాధ స్మృతివల్ల గోవిందుల వారి ఆనందం హద్దులు మీరింది.

బాల శంకరులను గాఢాలింగనం చేసుకున్నారు. తన దివ్య శక్తులన్నీ ఆయనలో ప్రవేశపెట్టేరు. ఈ గాథ అంతా ఆ ప్రియ శిష్యునకు వివరించి చెప్పేరు.

కాశీ ప్రయాణం

నాయనా! శంకర వటూ! శంకరాచార్య! నేను చెప్పేదీ, నీవు నేర్చేదీ కించిదపి నాస్తి! (కొంచెం కూడ లేదు) కదలు కాశీకి. గంగాస్నానం, విశ్వనాథ అన్నపూర్ణల దర్శనం. కాశీవాసం, కావాలంటే రాదు. గుర్వాజ్ఞ ఏమంటే – నీకు ఈ మూడు ముఖ్యం అని గోవిందులవారనగానే శిరోధార్యం అన్నారు శంకరుల వారు. పాదచారి బహుదూరం. కాశీని స్మరిస్తేనే చాలు కాశీవాసఫలం లభిస్తుంది. దూరదేశాంతరవాసులకిది ముక్తి మార్గం. గంగను స్మరిస్తే, దర్శిస్తే ముక్తి హస్తగతం. స్నానఫలం ఎవరు చెప్పగలరు. యుగాంత మందును, ప్రళయంలోను నశించనిది, శివుని ఆనందవనం, అవిముక్త క్షేత్రం. మహాస్మశానం, అనన్యచింతన, ఆలోచనాపరంపర అలా అలా కాశీకి తీసుకు వెళ్ళింది. గంగాదర్శనం శరీరం పులకింత, గమనం కలిగించేది. సద్గతిని అనుగ్రహించేది. ఉత్తర వాహిని, మణికర్ణిక, కాలభైరవ స్థానం. విశాలాక్షి పీఠం. అన్నపూర్ణానిలయం. ఏవేవో మధురభావనలు. భగీరథచరిత్ర విశ్వనాథనుతి విన్నవారందరు నిష్కాములయ్యారు. బాలసన్యాసికి పాదాభివందన పరంపర. శంకర, విశ్వనాథతేజః పుంజాలు కలిసిపోయి కాశీని ముంచెత్తినై. స్థిరనివాసి అయ్యాడు శంకరాచార్య స్వామి వారణాసిలో

సనందుడు శిష్యుడగుట

వచ్చేవారు, వెళ్ళేవారు, ఆబాలస్వామి దివ్యతేజం, పాండిత్యం, వాగ్ధాటి, తర్కం, వాదపటిమ – ఇలా చాలా చాలా చెప్పుకొంటూ పోతున్న జనముఖత విన్న వాళ్ళు, విమర్శలు చేయకుండా తమ భక్తి ప్రవత్తులు ప్రకటిస్తూ శంకర దర్శనం చేసుకుని తరిస్తున్నారు. విన్నాడొక బాలకుడు. విచ్చేసాడు స్వామి వద్దకు. పట్టాడు పాదాలు, ఉడుంపట్టు విడువకున్నాడు. లేనాయనా! అన్నారు స్వామి నారోగం కుదిరిస్తానంటేనే లేస్తానన్నాడు. తేజస్వంతుడీ బాలుడు. నా కార్యకర్తల్లో మొదటివాడు. కనులు మూసుకుంటే అవగత మయింది స్వామికి. 'మనోభీష్ఠ ఫలసిద్ధిరస్తు' అన్నారు. సాష్టాంగం వదలి నమస్కారం, అంజలి ఘటించి నిలబడ్డాడు బాలుడు. అబ్బీ! నీకులగోత్రాలు వివరించు నాయనా! అన్నారు.

స్వామీ! నాది చోళదేశం. కావేరీ తీరం బ్రాహ్మణకులం. వేదవేదాంగాలు, నిష్ఠనాకున్న సంపద. కాని ఒక పెద్దరోగం నన్ను పట్టి పీడిస్తున్నది. జపాలు, తపాలు, నదీస్నానాలు, తీర్థయాత్రలు ఎన్నిచేసినా ఆరోగ్యవిముక్తి లభించ లేదు. అంటూ బాలకుడు బ్రహ్మవాక్యాలు వల్లిస్తూనేవున్నాడు. స్వామి కన్నులు మూసుకుని పరికిస్తూనే వున్నారు. నారోగంపోయే దివ్యౌషధం కావాలి. ఇవ్వాలిఅంటూ – ఉద్రేకం పొందుతున్న బాలకుని అసలు రోగం అర్థ మయింది. ఆచార్యవర్యులకు భవరోగం (పుట్టుక, సంసారం) బాధిస్తున్నవీ బాలకుని. బ్రహ్మచర్య వ్రతమందే వీనికి ఆసక్తి. ఇక వీడు నేర్వవలసిన విద్యలు లేవు. వీడిది స్థిరవైరాగ్యం. కర్మలందాసక్తి లేదు. భక్తి జ్ఞానవైరాగ్యాలు వీనిలో స్థిరపడాలి. వీడు నా ప్రథమ శిష్యుడు కావాలి. నా విశ్వశాంతి యజ్ఞంలో వీడు పలాశసమిధ (మోదుగపుల్ల) యగుగాక అంటూ భవరోగస్య భేషజమ్' (జన్మసంసార రోగాలకు దక్షిణామూర్తి మాత్రమే గొప్ప వైద్యుడు).

గురవే సర్వలోకానాం – భిషజేభవరోగిణామ్
నిధయే సర్వవిద్యానాం – దక్షిణామూర్తయేనమః

అని ఆత్మార్పణ చేసి 'హస్తమస్తకసంయోగం' కావించారు. (తన చేతిని శిష్యునితలపై వుంచారు) ఆచార్య శంకరుల శక్తులు ఆబాలకునిలో ప్రవేశించినై క్రమసన్యాసం అనుగ్రహించారు. తదనంతరం ఆనందగిరి, చిత్సుఖుడు, అనే ఇద్దరు శంకరులకు శిష్యులయ్యారు. అనగా ముగ్గురు శిష్యులతో శంకరులు కాశీనగరంలో అద్వైతమత ప్రచారం కావిస్తుండిరి. పతంజలి రచించిన వ్యాకరణ భాష్యాన్ని విపులీకరిస్తూ శబ్ద శాస్త్రాన్ని రంజింప చేస్తుండిరి. వాల్మీకి రామాయణం అంతరార్థాన్ని అందరికీ అందిస్తున్నారు. యోగశాస్త్ర రహస్యాలు, అలంకారశాస్త్ర వివరణ, వ్యాసులవారి అష్టాదశ (18) పురాణసారం ఉపనిషత్ సారము, వేదములు సమ్మిళితంచేసి వేదాంతులను సమ్మతింపజేయుట–అనేక కార్యక్రమాలు అవిచ్ఛినంగా సాగడం వల్ల కాశికాపురి ఆనందనిలయంగా మారింది. పతంజలి, వాల్మీకి, వ్యాసులు – వీరి కవి హృదయం సహృదయులకు హృదయంగమంగా విశదీకరిస్తూ – వీరిని మించిపోయారని జనశృతి.

చండాలుని దర్శనం

ఒకనాటి బ్రాహ్మీముహూర్తం. ఆచార్యుల వారు తన శిష్యులతో గంగా స్నానానికి బయలుదేరారు. కొంతదూరం వెళ్ళాక ఒక చండాలుడు తప్ప

తాగితూలుతూ వస్తున్నాడు. చూచారు శిష్యులు మనం ఛాత్రులం. ఛత్రం పట్టినవాడే ఛాత్రుడు. గురువును ఎండవానల నుండి రక్షించడానికి శిష్యుడు ఛత్రం (గొడుగు)వలె సహాయపడాలి అనుకొంటూ 'గచ్ఛగచ్ఛ, దూరం గచ్ఛ' అన్నారు చండాలునితో వెళ్ళువెళ్ళు దూరంగా వెళ్ళు అని దీని అర్థం. ఎవరిని? శరీరాన్నా? ఆత్మనా? అన్నాడువాడు సంస్కృతంలోనే. అనుమానం వచ్చింది శిష్యులకు. ఆత్మకు అంటులేదు. అది అగ్నివంటిది. మీరు వేదం చదివారు. విప్రులయ్యారు. విప్రశ్శుచిః, అగ్నిశ్శుచిః, సన్న్యాసి అన్ని ప్రాణుల్లోను తనను (ఆత్మను) చూడాలికదా! ఏమిటీ వ్యత్యాసం అన్నాడు చండాలుడు. శిష్యులు గురుదేవుని వైపు చూచారు. గురుదేవులు ఆత్మలోనికి తొంగిచూచారు. అవగతమయిందాయనకు చండాలుడు – బ్రాహ్మణుడూ – శివుడు అందరూ ఒక్కడే–ఇదేనా అంతరాత్మ ప్రబోధం–నేనే బ్రహ్మమైయున్నాను. నాకెందుకీ భేదం అంటూ ఆలోచిస్తున్నారు. గురుదేవా! కాశీలో విశ్వనాధుడు మారువేషంలో సంచరిస్తూ వుంటాడని పెద్దలువా కొందరు అని సనందుడు అనగానే శివ చండాలా! చండాల శివా! అహం సః సః అహం' నీవే నేను, నేనే నీవు హంసస్సోహం పరమ హంస్సోహం అటూ చండాలుని పాదాలపై వ్రాలారు. విశ్వనాధుడు ప్రత్యక్ష మయ్యారు.

జగమెరిగిన బ్రాహ్మణోత్తమా! నిజం తెలుసుకున్నావు. ఇక జగడం లేదు. విను. వ్యాసుల వారి బ్రహ్మసూత్రాలకు అద్వైతపరంగా భాష్యాలు వ్రాయి ఇంతవరకు ఈ పనిచేసిన వారు లేరు నిజం తెలిసిన వారును లేరు. దుష్టమత ఖండనం కావాలి. లోకోద్ధరణ జరగాలి. నీ భాష్యం అందరి చేత పూజింపబడుతుంది. దిగ్విజయోస్తు అంటూ విశ్వనాథ స్వామి అంతర్ధానమయ్యారు. శంకరులు సంకల్పించారు.

బ్రహ్మసూత్ర భాష్యరచన

నరనారాయణ తపోవనం బదరీవనం. సరస్వతీ నదీతీరం. మనువు తపస్సు చేసిన పవిత్ర పుణ్యభూమి. ఆది మానవుల జన్మస్థలం. ఆర్యావర్తం. బ్రహ్మావర్తం. వ్యాసమహర్షి ఇతిహాసపురాణాలు రచించిన సరస్వతీ నిలయం. భాష్యరచనకు బహుప్రశస్తం ఎన్నుకున్నారు శంకరులాభూమిని. శిష్యులతో బయలుదేరారు. నదులు, తీర్థాలు, క్షేత్రాలు సేవిస్తూ, అడవులు, పర్వతాలు దాటుతూ, క్రూరమృగాలతో చెలిమి చేస్తూ, వృక్షచ్ఛాయలలో విశ్రమిస్తూ, పరిపక్వ ఫలాలు రాలినవి మాత్రమే పరిమితంగా సేవిస్తూ, శెలయేరుల

శీతలజలం మితంగా పానం చేస్తూ, పోతూ పోతూ – గంగానదీ పరివాహక ప్రాంత సుందర దృశ్యాలు తిలకిస్తూ, అప్సరసల విహారాలు అంతేలే అనుకొంటూ చివరకు చేరేరు అంతే వాసులతో అనుకొన్న అనువైన స్థలానికి ఆచార్యుల వారు. పెద్ద మర్రిచెట్టు నీడన కుటీరం నిర్మించారు. కుర్రలు. బాగున్నది. కరతలభిక్ష–తరుతలవాసం, మనసు నిండా తృప్తి, బ్రహ్మసూత్రాలకు భాష్యం వ్రాయాలి కదూ! వేదాంతం ముద్ద అది. ఉపనిషత్తుల భావం, సూత్రాలయితే వ్రాయవచ్చును గాని భాష్యం వ్రాయడం బహు ప్రయాస. బ్రహ్మ సూత్రాల గురించి కవి హృదయం తెలియాలంటే వ్యాసుల వారే తప్ప మరి యొకడు శక్తుడు కాడు. అందుకే 'వ్యాసోనారాయణో హరిః' అన్నారు. 'శంకర శ్శంకరస్సాక్షాత్' అన్నారు కనుక 'శివాయ విష్ణు రూపాయ–శివరూపాయ విష్ణవే' యధాంతరంనపశ్యామి – శివకేశవులిద్దరికీ అభేదం కనుక, శివస్యహృదయం విష్ణుః విష్ణోశ్చహృదయగ్ంశివః అయినది. దీనిని బట్టి వ్యక్తమయ్యేది ఏమంటే వ్యాస సహృదయం శంకరులకే ఎరుక కావున బ్రహ్మసూత్ర భాష్యరచన శంకరదేశికులకు నల్లేరుపై బండి నడక అయినది. సునాయాసంగా భాష్యరచన సుస్పష్టంగా, విస్పష్టంగా సాగింది. ఏరోజు రచన ఆరోజే శిష్యులకు పాఠంగా అవుతున్నది. అసలు బ్రహ్మ అంటే అనుభవ పూర్వకంగా తెలిసినపుడే బ్రహ్మ సూత్రాలకు భాష్యం వ్రాయగలరు. బ్రహ్మ అంటే ఆత్మ. ఆత్మ అంటే తాను తనను తాను తెలిసినవాడే ఈ ఘనకార్యం చెయ్యగలడు. ఏదో అయిపోయింది వ్రాసేసేం అంటూ చేతులు దులిపేస్తే సరిపోదు. అది అక్కడే రాలిపోతుంది. 'అథాతోబ్రహ్మజిజ్ఞాసా' అనేది బ్రహ్మ సూత్రాలలో మొదటి సూత్రం. బ్రహ్మము అనేది తెలియాలనే జిజ్ఞాస తపన, బుద్ధిబలం,మేధ, ప్రజ్ఞ వుంటేనే అది సాధ్యం. సాధన దానికి సంపత్తి, అవిరళ కృషి, ఏకాగ్రత, కాలనీమం, నిష్ఠ చాలా చాలా అవసరం శరీరము, ఇంద్రియాలు, జీవుడు, విజ్ఞానము ఇందులో ఏది బ్రహ్మ పదార్థం? నిస్వార్థంగా, వైరాగ్యభావంతో ఆత్మ విచారణ చేస్తూ రచనగావిస్తూ, శిష్యులకు పాఠం చెబుతూ, కుతూహలంతో వినవచ్చిన మునుల సందేహనివృత్తి గావిస్తూ మూడు వారాలలో రచన పూర్తి చేసారు ఆచార్యుల వారు.

భజగోవిందం భజగోవిందం భజగోవిందం మూఢమతే
సంప్రాప్తే సన్నిహితే కాలే నహినహిరక్షతి డుకృఙ్కరణే

ఇంకొకనాటి బ్రాహ్మీముహూర్తం శంకరాచార్యులవారు గంగానదీ స్నానానికి వెడుతున్నారు. ఒక విప్రుడు వ్యాకరణం వల్లిస్తున్నాడు. 'డుకృఙ్కరణే'

అనే సూత్రం అది. ఇలా ప్రతినిత్యం జరుగుతూనేవుంది. స్వామి చెవినపడిందది. వయసుమళ్లిన ఓవిప్రుడా ! నిన్ను 'డుకృఞ్కరణే' రక్షించదు. ఓ మూర్ఖుడా ! విను. నీకు కాలం సమీపిస్తున్నది. గోవిందుని భజించుము. అంత్యానికి హరినామ స్మరణ అంటూ భజగోవింద శ్లోకాలు 14 వినిపించారాయనకు. విన్నాడు వృద్ధుడు, భక్తి జ్ఞాన వైరాగ్య సంభరితమైన ఆ శ్లోక భావాలు మనసున నాటుకొన్నవి. మారిందాయన మనసు. స్వామి పాదాలాశ్రయించాడు. శిష్యునిగా చేరేడు.

ఉపనిషత్ భాష్య రచన

ఉపనిషత్తులు 108. ఇందులో పది ఉపనిషత్తులకు భాష్యం వ్రాస్తే చాలును అనుకున్నారు శంకరులు. అవి–ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండక, తిత్తిరి,ఐతరేయ,ఛాందోగ్య, బృహదారణ్యక అనేవి. ముందు వీనిలో అనుమానాలను తానే కల్పించుకొని సమాధానాలిచ్చారు. ఈరచనలో ఎవరిసహాయంలేదు.ఆత్మసాక్షి, దివ్యజ్ఞానం, తదనంతరం భగవద్గీతకు భాష్యంవ్రాసారు. ఈ మూడు (బ్రహ్మ సూత్రాలు. ఉపనిషత్తులు, భగవద్గీత) ప్రస్థానత్రయం అనబడతవి. బ్రహ్మసూత్రాలు మరిమరి పఠించి అనుభవంలోకితెచ్చుకోవాలి. ఉపనిషత్తులు పఠనమాత్రాలు. భగవద్గీతఆచరణ గ్రంథం. ఒకరుచెప్పిన అర్థం ఇంకొకరు చెప్పకుండా అనేకార్థ భరితం భగవద్గీత.

భక్తుల కోరికపై నృసింహ తాపనీయ, శ్వేతాశ్వతర ఉపనిషత్తులకు వ్యాఖ్యవ్రాసారు శంకరులు. 12మంత్రములతో కూడిన ఉపనిషత్ మకుటాయమానమైన మాండూక్యోపనిషత్‌కు గౌడ పాదుల వారు కారికలు వ్రాసారు. కాని అవి సుబోధకాలు కావు. అందువలన ప్రజల కోరికపై శంకరులు భాష్యం వ్రాసారు. ఇది దశోపనిషత్తులలోనిది. ఈ ఘనకార్యం పూర్తి అయిన తదనంతరం శిష్యులతో కలసి కాశీపురం చేరారు ఆచార్య స్వామి.

సనందుడు పద్మపాదుడగుట

సనందుడు బ్రాహ్మీ ముహూర్తంలో నిద్రమేల్కొనే వాడు. గొంతెత్తి గురు స్మరణ చేసేవాడు. మిగిలిన శిష్యులు అది విని మేలుకొనేవారు. గురుపాదుకలను కన్నులకద్దుకొని ఎల్లవేళల మనసులో గురుస్వరూపాన్ని పదిలపరచుకొని దర్శించేవాడు. గురుపాదధూళి శిరమున ధరించేవాడు. గురునివాసం పరిశుభ్రం చేసేవాడు. గురువుకు స్నాన అనుష్ఠాన పానభిక్షలు సకాలానికి జరిగేలా శ్రద్ధ గైకొనువాడు గురూపదేశ మంత్రం భక్తి విశ్వాసా

లతో జపించేవాడు. గురుపాద తీర్థం ముక్తిప్రదం అనే భావనతో పానం చేసేవాడు. గుర్వాజ్ఞ అక్షరాల పాటించేవాడు. గురువే సర్వశరణ్యం. పరబ్రహ్మం. అనే భావనతో గురుసేవ చేసే సనందుడు సర్వంతానైగురు ప్రేమను నిధిగా సేకరించుకున్నాడు. సనందునకు సూత్రభాష్యం మూడు పర్యాయములు చెప్పేరు ఆచార్యుల వారు. అది భరింపరానిదైంది. మిగిలిన శిష్యులకు. సన్న్యాసికి కూడా పక్షపాతమా? సనందనునకు ప్రత్యేకతా? సమయం కనిపెట్టి వాతపెట్టాలి వాడికి అనుకున్నారు వారు. వారి ఆత్మగతం అవగతం అయింది ఆచార్యవర్యులకు. వీళ్ల ప్రవర్తనలో మార్పు గోచరిస్తున్నది. సమయం రావాలి కదా అనుకున్నారు అంతరంగంలో.

ఒకరోజు ఆచార్యస్వామి శిష్యులతో కలసి గంగానది యిసుక తిన్నెపై విశ్రమించారు. పాఠం వేళ కావస్తున్నది. సనందుడు లేడు సన్నిధిలో ఇదే చక్కని సమయం మన పని చక్కపెట్టుకొనుటకు అనుకొంటూ, గురుదేవా! పాఠానికి సమయం తమ ఆజ్ఞ అన్నారు. సనందుడు రావాలి కదా నాయనలారా! అన్నారు స్వామి. కాలాతిక్రమణ దోషం... అంటూ నసిగేరు శిష్యులు. పిలుస్తా వుండండి. చాలాదూరంలో వున్నాడు సనందుడు అంటూ 'నాయనా! సనందా! వేగంగారా! వీళ్ళ పాఠం ఆగిపోతున్నది' అని బిగ్గరగా అరిచారు. కోసెడుదూరంలో వున్న సనందుడు విన్నాడది. చిత్తం! గురుదేవా! తమ ఆజ్ఞ అంటూ గంగానదివద్దకు పరుగు పరుగున వచ్చాడు. గంగదాటాలి. పడవ, తెప్పఏమీలేవు. గురుదేవా! అంటూ గంగలో కాలుమోపాడు. గంగమ్మ తన బిడ్డను కరుణించింది. ఆయనపాదం కింద పెద్ద పద్మం అమర్చింది. గురుదేవా! గురుదేవా! అంటూ ముందు పోతున్నాడు సనందుడు అనన్యభావంతో, ఇదిగో పద్మం, అదిగో పద్మం! అటు–ఇటు వెళ్ళువెళ్ళు అనే శబ్దం సనందుని ప్రతిపాదం కింద ఒక పద్మం అవలీలగా ఆవలి ఒడ్డు చేరాడు సనందుడు. పద్మపాదా! అంటూ శిష్యుని కౌగిలించుకున్నారు ఆచార్య స్వామి. ముఖపద్మాలు రెండువికసించినై, శిష్యముఖాలు ముడుచుక పోయినై, అసూయ అంతరించి పోయె, గురుకృప కోసం నిరీక్షణ అయింది శిష్యులకు.

వ్యాస దర్శనం

పతంజలి వ్రాసిన సూత్రభాష్యం ద్వైతులకు (జీవుడు వేరు – దేవుడు వేరు అనేవారు) మహదానందం కలిగించింది. కాని వ్యాసుల వారికి ఈ భాష్యం సమ్మతమా? అన్నారు అద్వైతులు. పతంజలికి కూడ అనుమానం

వచ్చింది. శంకరులు అద్వైతపరంగా భాష్యం వ్రాసినట్లు విని ఆ బిడ్డను చూడాలని వ్యాసులవారు ఆత్మలో భావించారు. మిట్ట మధ్యాహ్నం వేళ, ఎండ తీవ్రంగా వుంది. శిష్యుల కోరికపై పాఠం ముగించారు గురుదేవులు. ఇంతలో ఒకవృద్ధ బ్రాహ్మణుడు కుంటుతూ వచ్చాడక్కడికి.అందరూ అభివాదం చేసేరాయనకు 'నాయనలారా! మీరు చెప్పుకునే పాఠం ఏమిటయ్యా! అన్నారాయన. స్వామీ! మాఆచార్య స్వామి ప్రస్థాన త్రయం ఉపదేశిస్తున్నారన్నారు. ఆనందించారు వృద్ధులు. బాలసన్న్యాసీ చాలా ఆనందం. ఒక సూత్రభాష్యం వివరించుమయ్యాఅన్నారు శంకరులతో. తమచిత్తం. అడగండి అన్నారు. శంకరులు వృద్ధునితో. బ్రహ్మసూత్రలు, 3వఅధ్యా. మొదటి సూత్రం -తదుతర ప్రతిపత్తౌ.... ప్రశ్న నిరూపణాభ్యాం అని వున్నదికదా! దానిభాష్యం కాస్త వినిపించు నాయనా! అని వృద్ధస్వామి అనగానే బాలస్వామి -ఓహో! ఈ సూత్రంలో భాష్యకారుని ప్రజ్ఞాపాటవాలు బయటపడగలవని యీ విప్రోత్తముని భావం కావచ్చునని మనసున తలచి, 'జీవుడు వేరొక శరీరంలో ప్రవేశించేటప్పుడు సూక్ష భూతాలను వెంటబెట్టుకు పోతాడు' అంటూ క్లుప్తంగా భావం మాత్రం వివరించారు. దీనిపై వారిద్దరికి వాదోపవాదాలు జరిగినై. 8రోజులు వాదం జరిగింది. మీరిద్దరు శివకేశవులవలె నున్నారు. ఈవాద ప్రతివాదాలు బాలభావంతో నున్న మాకు అరటి పండు ఒలిచి చేతిలో పెట్టినట్లుగా విశదీకరించ ప్రార్థన, మీ నిజరూపం చూపండి అంటూ పద్మపాదుడు ప్రార్థించగా-తథాస్తు అన్నారు. శంకరులు. నిజరూపం చూపారు. వృద్ధ విప్రులు. తేజఃపుంజంలో వ్యాస మహర్షి సాక్షాత్కరం.

సశిష్యులై శంకరులు కృష్ణ ద్వైపాయను (వ్యాసులు) లను స్తుతించారు. ఆనందించారు మహర్షి. నీ భాష్యరచనను గూర్చి ఈశ్వరుని సభలో సిద్ధులు ప్రశంసించగా విని నీకడకువస్తిని నాయనా! నా శ్రమ ఫలించింది. బ్రహ్మ సూత్ర భాష్యం కేవలం రచనగానే మిగిలిపోదిక. శిష్యులకు పాఠం చెప్పి వారి ద్వారా లోకంలో ప్రచారం సాగించి, అది సజీవంగా నిలిచేలా చేసే నీ నిస్వార్థ సేవాతత్పరత అత్యంత ప్రశంసనీయం అన్నారు. విత్తనం మీదే వృక్షం మీదే. ఫలపుష్పాలు అన్నీమీవే. ఫలరసం మాత్రం నేను, శిష్యులు సేవించాము. ప్రజలకు పంచగలం. ఇంతకంటే చెప్పేదేమున్నది విష్ణురూపా! అంటూ సాష్టాంగం చేసారు. శంకరులు వ్యాసులకు. వరాలను గ్రహించారు. వ్యాసుల వారు నాయనా! నీవు చాలా మతాలను ఖండించవలసి యున్నది. దురహంకారుల మదం అణగాలి. విస్సన్న చెప్పినదే వేదం అనే వివేకహీను

లకు బుద్ధి చెప్పవలసిన సమయం ఇంకా చాలా యున్నది. నీ ఆయుర్దాయం ముగిసిననది. మణికర్ణికా ఘట్టంలో, నా సారథ్యంలో దేహ త్యాగం చేసే నీ మనోనిశ్చయం నా కవగతమైనది. నీ ఆయుర్దాయం ఎనిమిదేళ్ళే. నా యోగ మహిమతో దానిని పదహారు చేసారు. ఈశ్వరానుగ్రహంతోనీ ఆయుర్దాయం 32సం. (రెట్టింపు) కాగలదు. దిగ్విజయమస్తు. ప్రస్థాన త్రయమేనీకాయుధాలు. పదముందుకు. దుష్టమత ఖండనమే నీ అవశ్య కర్మం. అంటూ వ్యాసుల వారు అదృశ్యమయ్యారు.

శిష్యులతోకూడి ధర్మ ప్రచారం చేస్తూ పాదయాత్ర చేస్తున్నారు ఆచార్య శంకరులు. చరణాద్రిచేరారు. ముందుకు నడిచారు. వింధ్య పర్వతం అగుపించింది. చూడండి. అహంకార వింధ్య, సూర్యగమనాన్ని అడ్డుకొన్నది.. అగస్త్యుని బుద్ధిబలంతో శాశ్వతంగా నేలవ్రాలింది. దుష్టమతాలకు ఇదే ఉదాహరణం అంటూ సాగిసాగి, ప్రయాగను చేరారు. నాయనలారా! ప్రజాపతి బ్రహ్మ! ఇక్కడ అనేక యాగాలు చేసినందువల్ల ఇది ప్రయాగ అనే స్మారక నామధేయంగలదైనది' 'ప్రజాపతి అగ్నివేది' అని దీనికి మరొక పేరున్నది. ఇక్కడ నివసించినవారికి నూరు యజ్ఞాలు చేసిన ఫలలం లభిస్తుంది. ఇక్కడ భరద్వాజుని ఆశ్రమమున్నది. బ్రహ్మనాలుగు వేదాలను విభజించిన దిచ్చటనే. వనవాసానికి వెళుతూ శ్రీరామచంద్రమూర్తి మహర్షి యిక్కడ పాదం మోపి పవిత్రం చేసారు. భరతునకు భరద్వాజ మహర్షి విందు చేసిన దిచ్చోటనే. చూడండి అక్షయవట వృక్షం. ఇది మహా ప్రళయంలో కూడా నశించదు. అపుడు మార్కండేయ మహర్షి ఈ వక్షం క్రింత తపస్సు చేస్తారు. ఇక్కడ పితృకర్మ చేయాలి. గంగాయమునాసరస్వతీ సంగమం ఇది. సరస్వతి అంతర్వాహిని, బంగారు ప్రవాహం. ఇది యోగులే దర్శించగలరు. ఇక్కడ సువాసినీ స్త్రీలు వేణీదానం చెయ్యాలి. దాని ఫలితంగా వారికి ఏ జన్మలోను వైధవ్యంరాదు. అని శిష్యులకు వివరిస్తూ అమావాస్య నాటికి ప్రయోగ చేరుకుని, శిష్యులు తాను త్రివేణీ సంగమంలో స్నానం చేసేరు శంకరాచార్యస్వామి.

కుష్టు రోగి ఆరోగ్యవంతుడగుట

ఒకరోజు శంకర శిష్యుడొకడు అక్షయ వట వృక్షం వద్దకు వెళ్ళాడు. అక్కడ ఒక కుష్టు రోగి వ్యాధి బాధాపీడితుడై ఆత్మహత్యాయత్నంలో వుండడం చూచాడతడు. మనసు ద్రవించింది. కష్టపడి ఆ వ్యక్తిని గురుసాన్నిధ్యానికి

చేర్చాడు. అక్కడున్న వారందరు ముక్కు మూసికొని దూరంగా పోయారు. శిష్యుని ప్రార్థపై కన్నులు తెరిచారు శంకరులు. చూచారు. అర్థమయింది. తన దివ్య హస్తస్పర్శతో వానిని రోగిగా, తేజస్వంతునిగా చేసారు. ఉదంకుడని నామకరణం గావించారు. శిష్యవర్గంలో స్థానం కల్పించారు. ఈ మానవాతీత దివ్యశక్తికి చూపరులు జోహారులర్పించారు.

కుమారిల భట్టు జననం (కుమారస్వామి)

బుద్ధభగవానుడు బాగానే బోధించాడు. శుష్కప్రియులు, శూన్యహస్తాలు పనికిమాలినవి. సాధన నిరంతరాయంగా మూడుపువ్వులు, ఆరు కాయలుగా ఆయన సిద్ధాంతాలు ఊపందుకుని అవతారాంతంకాగానే కాలక్రమేణ వెర్రితలలు వేసి శాఖోపశాఖలుగా ఆ మతం చీలిపోయింది. బౌద్ధం బాగా వ్యాప్తిచెంది హిందూమతాన్ని ఏదో దృష్టితో చూచే ఆరోజుల్లో కర్మకాండను పునరుద్ధరించడానికి పుట్టిన మహాత్ముడే కుమారిలభట్టు.

అది మహానదీతీరం. జయమంగళగ్రామం. 2570 నాడు, యజ్ఞేశ్వర చంద్రగుణ పుణ్యదంపతులకు, కుమారిలభట్టు జన్మించాడు. వేదశాస్త్రాలు బాగా నేర్చాడు. జైమిని మహర్షి అడుగు జాడల్లో నడిచాడు. వేదమే పరమ ప్రమాణం వేదప్రమాణ విహీనవాక్యాలను నిరసించేవాడు. కర్మకాండ అతి ముఖ్యం అనే సిద్ధాంతం ప్రచారం చేసాడు. ఆనాటి బౌద్ధజైన మతాలు రాజాశ్రయం పొంది యితరులను నిరాశ్రయులను చేసారు. ఇది గమనించాడు కుమారిలభట్టు. ఆ మతాలను ఖండించడానికి వారి గ్రంథాలలో ఏమున్నదో ఆ సూత్రం తెలుసుకోవాలి. అందుకోసం బౌద్ధవేషం ధరించాడు. తక్షశిలలోని బౌద్ధ విశ్వవిద్యాలయంలో బహు నైపుణ్యంతో ప్రవేశించాడు. విద్యనభ్యసిస్తూ వారి - గుట్టు గ్రహించేవాడు. అక్కడి బౌద్ధులతనిని అనుమానించకుండా వుండేలా నేర్పుతో ప్రవర్తించాడు. బౌద్ధులు చేసే వేదనిందకు ఆయన సహించలేకపోయేవాడు. నిగ్రహం కలిగి వుండేవాడు. తన రహస్యం బయట పడితే ప్రాణహాని అవుతుందని ఎరిగి కార్యసాధన కోసం కష్టంగా కాలం వెళ్ళబుచ్చేవాడు. విద్యాభ్యాసం పూర్తి కావచ్చింది. ఒకరోజు సహపాఠులు, వేద శాస్త్రాలను, కర్మకాండలను బండబూతులు తిడుతున్నారు. చెవిలో సీసం కరిగించి పోసినట్లయింది. తన వేషం బైట పెట్టాడు. వాద ప్రతివాదాలలో వాళ్ల నోళ్ళు మూయించాడు. వీడు ద్రోహి అన్నారు వాళ్లు. గురువుకు విషయం విన్నవించారు. వాడు నిద్రపోయే

టప్పుడు మేడమీద నుంచి కిందకు తోసెయ్యండి వీడు బతక్కూడదు అన్నాడు బౌద్ధ గురువు. శిష్యులాపనికాస్తా పూర్తి చేశారు. బుద్ధుని అహింసా సిద్ధాంతం ఈ విధంగా మారింది. ఇట్టి చెడ్డ కార్యాలు చేయించేవాడు వారికి గురువు. మేడ నుండి కిందకు పడే సమయంలో తెలివి వచ్చింది కుమారిలభట్టుకు. వేదాలలో మహిమ అనేది కనక వుంటే నాకు ఏ విధమైనహాని రాకుండుగాక! అని నమస్కరించాడు. దూదిలో పడినట్టుయింది కాని ఒక కన్ను పోయింది. దృఢదీక్షతోనున్నాడు. భట్టపాద అనే మారు పేరుతో బయలుదేరాడు. అమరావతి చేరాడు. ధర్మాత్ముడైన సుధన్వమహారాజునాశ్రయించాడు. అక్కడ అంతా చార్వాకమతం. నాస్తికత్వానికికే పెద్ద పీట. భట్టపాదుడు వేదధర్మాలను సోదాహరణంగా వివరిస్తూ ఆస్తికత్వానికి అగ్రతాంబూలం ఇప్పించేవాడు. రాజు మౌనంగా వుండేవాడు. రాణికి ఆస్తికత, భక్తి ఎక్కువ. రాజును మార్చాలని ఆమె ఊహ. కుతూహలం కూడ. భట్టపాదుడు చాలా కష్టపడి రాణి దగ్గర పీఠం వేశాడు. రాజు బుద్ధిని మార్చాలంటూ రాణికి చెప్పి ఆ పని కాస్తా రాణి ద్వారా పూర్తి చేసి కృతకృత్యుడయ్యాడు.

ఎలాగంటే రాజు సభలో భట్టపాదుడు ప్రతిజ్ఞ చేసాడు. - రాజభవనం శిఖరంపైనుండి కిందకు దూకి బతికి బావుండాలి. వారి మతమే రాజు అంగీకరించాలి అన్నాడు. ఇది కఠినాతి కఠిన పరీక్ష. ప్రజలంగీకరించలేదు. రాణికాదన్నా భట్ట వినలేదు. రాజు పత్రాలు వ్రాయించాడు. రేపే పరీక్ష. ముందు భట్టునే భవనంపై నుండి దూకమన్నారు. దైవబలం సంపూర్ణంగా వున్న భట్టు ఆ పని కాస్త పూర్తిచేసాడు. చెక్కు చెదరలేదు. రవ్వంత హాని జరగలేదు. అంతటా జయజయ ధ్వానాలు వేదగానాలు ధర్మప్రతిష్ఠాపనాచార్య అన్నారందరూ. రాణి ఆనందించింది. రాజు విస్తుపోయాడు. 21 చార్వాకమతాచార్యుల తలలు ఖండించమని రాజాజ్ఞ. ఆ వరుసలో అమర సింహుడు మాత్రం మిగిలేడు. రాజు భట్టువచ్చారక్కడు. అమరసింహుడు కొన్ని శ్లోకాలు పఠిస్తున్నాడు. విన్నాడు భట్టు. ఇది సంస్కృతనిఘంటువు. ఇది సమాజానికి అత్యవసరం. ఇతన్ని చంపకండి అన్నాడు. రాజు ఆపమన్నాడు. తలారులు అన్నారు. రాజా! వరుసలో మొదట వున్నవాడే మారాజు, ముందుగా మేము ఈతని తల ఖండించాలి. 'అటు నుండి నరకుమన్నాడీ పండితుడు. మేమలా చేసాము. చివరకు మిగిలిందీయన ఒక్కడే. అనగా రాజు అమరసింహుని బుద్ధిబలం, యుక్తి చాతుర్యమే ఈయన ప్రాణాలు నిలిపింది అని మెచ్చుకుంటూ అమరసింహుని పేరుతో

అమరనిఘంటువును పూర్తి చేయించాడు. రాజుకు కృతజ్ఞతలు తెలిపి కుమారిలుడు దేశసంచారం చేస్తూ “వేదమతం-కర్మసిద్ధాంతం” అనే నినాదంతో అందరినీ కర్మిష్ఠులను చేస్తూ ప్రయాగలో స్థిరనివాసి అయ్యాడు.

కుమారిలుని తుషాగ్ని ప్రవేశం

కర్మాచరణం భక్తి జ్ఞానవైరాగ్యాలకు మూలం. దానిని సాధించడానికి, నాస్తికమతాలైన బౌద్ధజైన రహస్యాలు తెలుసుకోవడం కోసం వారి మతం స్వీకరించాను. వేషం మార్చాను. పని పూర్తి కాగానే యథాస్థితికి చేరాను. చేసిన పాపం చెబితే పోతుంది. ఇక చాలు నాకు నేనే శిక్ష విధించుకొంటూ అంటూ ఊకరాశిగా పోసి అందు కంఠంవరకు మునిగి, దానికి తానే నిప్పంటిచకుని, నిప్పులలోపెట్టిన వంకాయవలె కుతకుతలాడుతున్న కుమారిల భట్టును దర్శించే నిమిత్తం, శంకరాచార్యుల వారు భట్టు సాన్నిధ్యానికి విచ్చేసారు. ఆయనను దర్శించారు. నీవీ శిక్ష విధించుకోవడానికి కారణమేమి? అన్నారు. కారణం వివరించారు భట్టు. అన్యమత స్వీకారం. తన్నాశనం. ఈ రెండు పాపాలకు నాకు తగిన శిక్ష యిదే అన్నారు. నీవు బతకాలి. సూత్ర భాష్య వార్తికాలు వ్రాయాలి. నీకు ప్రాయశ్చిత్తం అనవసరం. ఈ శిక్షచాలు. విరమించుమన్నారు. అంగీకరించలేదు భట్టు. మండన మిశ్రుడనే పండితుడు వార్తికాలు వ్రాయ సమర్థుడు. మీరాతనిని జయించి ఆ పని పూర్తి చేయించండి. అవసానకాలంలో తమ దర్శనం అవి ముక్తక్షేత్రమరణం వంటిది. చాలునంటూ మౌనంతో కన్నులు మూసాడు భట్టు. ఒక దివ్యజ్యోతి ఆ శరీరం నుండి వెలువడి శంకరునిలో కలిసింది.

ప్రభాకరాచార్యుడు శంకరాచార్య దాసుడగుట

గంగానదికి అవతల తీరంలో ప్రతిష్ఠానపురం వున్నది కుమారిల భట్టు శిష్యుడు ప్రభాకరాచార్యుడు అక్కడ వున్నాడు. ఆయన మహాపండితుడు. కర్మిష్ఠి, మహాధనవంతుడు. యజ్ఞాలు యాగాదులు చేసి దేవతలను సంతుష్టి పరచినవాడు. గర్వం ఎక్కువ చాలామంది ఆచార్య శంకరులను దర్శిస్తున్నట్లు తెలిసి కూడా తాను ఆయన దర్శనం చేయలేదు. ఆయనను దర్శించవెళ్ళారు శంకరులు. తాను గొప్పవాడు కనుక శంకరులే తననుచూడవచ్చారనే అవివేక అహంకార గర్వంతో ఆచార్యదేవులను కర్మిష్ఠులుగా మార్చి తన శిష్యునిగా గైకొన నెంచినాడు. వాదన ఆరంభించాడు. ఓడిపోయినాడు. 'దాసోహం' అన్నాడు.-దానికి బలమైన కారణం వుంది.

మూగవాడు పండితుడగుట

ప్రభాకరాచార్యులకు ఒక కుమారుడున్నాడు. వాడు మూగవాడు. వాడి పేరు పృథివీధరుడు. గ్రహవైద్యం, భూతవైద్యం చేయించారతనికి వాడు మారలేదు. లేక లేక పుట్టిన ఆబిడ్డకు ఇపుడు 13 సం.లు వీనిని తమ యోగశక్తితో యథాస్థితికి తేవాలని ప్రార్థించాడు. ప్రభాకరాచార్యుడు శంకరులను. శంకరులు అంతర్ దృష్టితో చూచారు. అర్థమయిందాయనకు. ఈబిడ్డ మహాజ్ఞాని తండ్రి కర్మిష్ఠి. వీరిద్దరికి వాద ప్రతివాదాలు జరిగితే తండ్రి ఓడిపోతాడు. పైగా జ్ఞానిసర్వత్ర భగవద్దర్శనం చేయాలి గాని హేతువాదం చేయకూడదు. అందు వలన ఈ బిడ్డ మౌనంగా వున్నాడు. ఇది వ్యాధి కాదు అని నిశ్చయించుకుని ఆ బిడ్డను కొన్ని ప్రశ్నలు వేసారు ఆచార్యస్వామి. బాలుని తలపై తన హస్తం వుంచారు. ఎవరునువ్వు? నీ సంబంధం ఎవరితో? ఎక్కడ నుండి వస్తివి? ఎక్కడకు వెళ్ళెదవు. నీపేరేమి? అన్నారాయన. నేను ఆత్మను. నాతోనే నాకు సంబంధం. నాకు రావడం పోవడం లేవు. నేనుస్థిరుడను అంతట నిండివుండేవాడను ఇలా ఆ బాలకుడు గళంవిప్పాడు. ఈ దృశ్యంచూచి, బాలకుని ఆత్మజ్ఞాన వాక్యాలు విని అందరు విస్తుపోయారు. పృథివీధరునకు 'హస్తామలక' నామకరణం చేసారు ఆచార్యులువారు. అనగా హస్తమందలి ఉసిరికాయ నోట్లో వేసుకోవడం ఎంత సులువో ఆత్మజ్ఞానం వివరించి చెప్పడం ఈ బాలునకు అంత తేలిక అని గ్రహించిన ఆచార్యులవారు ఈ బాలకునకిదే నామకారణం స్థిరమవుతుందని 'హస్తామలక' అని పిలిచి ఆచార్య శబ్దం ఆ నామానికి అంత్యమందుంచి, తన జ్ఞానం అందరికి అర్థమయేలా తానాచరించి చూపగలడనే అద్భుత రహస్యాన్ని అందరికీ వెల్లడి చేసి పృథివీధరుడు జ్ఞానాచార్యుడని బట్టబయలు చేసారు. ప్రభాకారాచార్యులు ఏదో దివ్యలోకంలో ఈ ఘట్టం జరిగినట్లుగా మైమరచిపోయి ఆచార్య శంకరుల పాదపద్మాలపై తన తలసోకేలా నేలపై వ్రాలిపోయారు. ఆయన అజ్ఞానం పటాపంచలై పోయింది. లేవమన్నారు ఆచార్యులు. లేచి చేతులు జోడించి ఆజ్ఞ అన్నాడాయన. ఈతడు నీ బిడ్డ కాదు. కేవలం ఆత్మస్వరూపం. ఇతడు నాకవసరం. అనన్య మనస్కుడవై వీనిని మా కిమ్మన్నారు. చిత్తం అన్నాడు. ప్రభాకరుడు శంకరుల ముఖ్య శిష్యులలో హస్తామలకు డొకడయ్యాడు.

శంకరులమాహిష్మతీపుర ప్రయాణం

మాహిష్మతీపురంలో మండనమిశ్రపండితుడొకడున్నాడు. ఇతడు బ్రహ్మదేవుని అవతారం మహాకర్మిష్ఠి. ఓపట్టాన ఈయనను ఎవరును జయించలేరు. ఈయనను చూడాలని ఆచార్యుల వారి ఆకాంక్ష. మాహిష్మతీ పురం చాలాదూరంలో వున్నది. పాదయాత్రలో దానిని - చేరాలంటే బహు ప్రయాసం అనడం కంటే సమయ నష్టం ఎక్కువ అవుతుందని చెప్పక తప్పదు. ఆలోచించారు. ఆయుర్దాయం తక్కువ. ఆచరించవలసినది ఎక్కువ. ఎలా? యోగమార్గమే శరణ్యం. శిష్యులతోసహా ఆకాశయానంలో ఆ పురబాహ్యతటాక తీరంలో నిలిచారు క్షణంలో. అక్కడ ఒక ఉద్యానవనం. అందులో విశ్రాంతి తీసుకున్నారు. చెట్ల నీడలలో శిష్యులతోసహా. అమ్మ లక్కలు చెరువు నీళ్లు తీసుకు వెళ్ళుటకు వచ్చారు. మండన మిశ్రుని గృహం ఎక్కడ తల్లులారా! అన్నారు. స్వామీ! మీరు ఏమీ శ్రమపడనవసరంలేదు. పంజరాలలో చిలుకలు, మొ. పక్షులు, వేదాంత చర్చలు గావిస్తూవుంటవి పక్షులు, పరిచారికలు కూడా దేవభాషనే మాట్లాడుతూ వుంటారు. ఈ గుర్తులను బట్టి మీరు సులువుగా ఆ యింటికి వెళ్ళవచ్చునన్నారు వారు.

బయలుదేరారు శంకరులు. కనిపించింది మండన మిశ్ర గృహం. తలుపులు బిడాయించి వున్నవి. యోగశక్తితో ఆకాశానికెగిరి మండనుని మండువాగుండా లోపలికి దిగారు శంకరులు. ఆరోజున ఆబ్దీకం. మండ నుని ప్రార్థనపై వ్యాసమహర్షి ఆయన శిష్యులు జైమిని మహర్షి అక్కడకు భోక్తలుగా వచ్చారు. కర్మభ్రష్టులైన శంకర సన్యాసి దర్శనం అయింది. స్నానంచేసి తీరాలి. ఎలా? కర్మజరుగుచుండగా మధ్యలో స్నానమా? కర్మనాశనం అయిపోతుంది కదా! అనుకుంటూ, కోపంతో రెచ్చిపోయాడు. ఓబోడీ ఎలావచ్చావ్? అన్నాడు. రావడం లేదు, పోవడం లేదన్నారాచార్యులు. అంటే? శివోహం. ఆత్మ స్వరూపం. ఇలా చాలాసేపు వాద ప్రతివాదాలు జరుగుతుండగా - వ్యాసులవారన్నారు - మండనా! అభ్యాగతస్స్వయంవిష్ణుః నీ కర్మకాండ ఈ ఆచార్యస్వామి రాక వల్ల సఫలమయింది. ఈయనను అర్చించు'మన్నారు. శంకరులను అర్చించి కోపం దిగమింగి, సశిష్యులై భిక్షగైకొనుడన్నాడు. నాకు వాదభిక్ష కావాలన్నారు ఆచార్యులు. అంగీకరిం చాడు మండనుడు. ఆబ్దికం పూర్తిఅయింది. వాదం ఆరంభం అయ్యే ముందు మధ్యవర్తిత్వం నెరపే న్యాయ నిర్ణేతలు కావాలి. వ్యాసజైమినులను ఆ పీఠాన్ని

అధిష్ఠించమని అభ్యర్థించాడు మండనుండు. ఇందుకు అర్హురాలు ఉభయ భారతి మాత్రమే. ఆమె సరస్వతి అవతారం అంటూ ఆస్థానం ఆమెకు సమర్పించి, ఆమెను అందుకు సమ్మతింపజేసి వ్యాసజైమినులు నిష్క్రమిం చారు.

వాదం ఆరంభంఅయె. కర్మవల్లభక్తి, దానివలన జ్ఞానము, జ్ఞానం వల్ల వైరాగ్యం, ఆపై ముక్తి-ఇలా క్రమసోపాన మార్గం మానవులందరకు అత్యంతావశ్యకం అన్నారు మండనులు. కేవలం జ్ఞానం వల్లనే ముక్తి అన్నారు శంకరులు. వేదాలు, వేదాంగాలు, ఉపనిషత్తులు మొ. ఉదాహరణలుగా పేర్కొంటూ వాద ప్రతివాదాలు సాగిస్తున్నారు ఉభయులు. లోక క్షేమం కోసం, స్వార్థం లేకుండా వారిరువురు జయాపజయాలను లెక్కించకుండా రోజుల తరబడి వాద ప్రతివాదాలు కావిస్తున్నారు. ఉభయ భారతికిని విన కుతూహలముగనున్నది వాదన. తాను ఎవరినీ కాదనలేదు. భర్త బ్రహ్మ స్వరూపుడు. ఆచార్యులు శివస్వరూపులు, న్యాయ నిర్ణయం చాలా కష్టం. తనకు గృహకృత్యాలు, అతిథులకు, అభ్యాగతులకు ఆహ్వాన అర్చన, అన్నపానాదులు, తనకెలా? సమయాభావం తటుక్కుమన్నది ఆమె మనసులో చక్కని ఆలోచన. ఇవిగో పూలమాలలు, మీ గళసీమలయంద లంకరిస్తా. ఎవరి మాలవాడిపోతుందో వారోడిపోయినట్లు అంటూ ఆ పని కాస్తాచేసి, శ్రోతలకు, ప్రేక్షకులకు వాద ప్రతివాదుల నప్పగించి తాను కనుమరుగైతన పని తాను చేసుకుంటున్నదాయిల్లాలు.

ఆరు రోజులు వేదశాస్త్ర వాద ప్రతివాదాలు. ఉపనిషత్ వేదాంతాలు సమాధానములుగా ఆచార్యుల వారు మండనుని వాదాన్ని ఖండిస్తుండిరి. మండనుని మెడలోని మాల వాడింది. చూచుకొన్నాడు మండనుడు. తలను వంచాడు. అంటే ముండనానికి అంగీకరించాడు. ఓడిన వారు రెండవ వారికి శిష్యుడు కావలె. గురుమతం స్వీకరించవలె. సన్యాసియై జ్ఞానియై ప్రవర్తిల్లవలె. దేవతలు సాక్షులు దీనికి. అందరు విస్తుపోయి చూస్తుండగా ఉభయ భారతి విచ్చేసిన దక్కడకు. 'శంకరభగవాన్' మీరు సర్వజ్ఞులు. ఆనాటి బ్రహ్మలోకంలో దూర్వాసుడు నాకు శాపమిచ్చినాడు. అది తమ దర్శనంతో తొలగిపోయింది. ఇక నాకు సెలవన్నది. తల్లీ, నేనంగీకరించి నపుడు నీవు నీ లోకానికి వెళ్ళవలెనన్నారు శంకరులు. మండనుని సంశయా లను సమర్థవంతంగా తీరుస్తున్నారు. మండనుని సంశయాలు తీరడం లేదు. ఆ బాల్యం అతడు కర్మిష్ఠికావడమే ఈ సంశయాత్మకు కారణం.

జైమినిని ప్రార్థించారు మండనులు. ప్రత్యక్షమయ్యారు జైమిని అన్నారాయన. మండనా! శంకరులకు మండనము నీకు ముండనము, బ్రహ్మసూత్రాలుకు భాష్యం వ్రాసి, అందరికీ దానిని అందుబాటులోకి తెచ్చిన మహా బ్రహ్మజ్ఞాని, అపరశంకరులు అయిన ఈ శంకరులను కాదనే సాహసం ఎవ్వరికీ లేదు. నీ అజ్ఞానం ఇంకను నశించలేదు. ఈ సర్వజ్ఞుని దర్శనమాత్రముచేతనే నీ సంశయాలు ఛిన్నములు కావలె. దక్షిణామూర్తి స్వరూపులగు ఈ శంకరులకు 'దాసోహం, జితోస్మి, పాదాభివందనం' అనమంటూ ఆజ్ఞాపించి, అక్షరాలా తన ఆజ్ఞను అనుష్ఠింపజేసి అదృశ్యమయ్యారు జైమిని. కర్మకాండకు స్వస్తి పలికారు మండనులు. (జైమినిది కర్మసిద్ధాంతం).

ఆచార్య శంకరులను స్తుతించారు. అపర శంకరులు నా అపరాధమును మన్నింతురగాక! నా అజ్ఞానము నశింపజేసి నాలో సుజ్ఞాన ముదయింప జేసిరి. ఉపనిషత్ విజ్ఞానమే సర్వదాశిరోధార్యము, పరమాచరణీయము, తత్త్వమసి మహావాక్యము జీవేశ్వరాభేదమును వ్యక్తీకరించుచున్నది. గురు పాదుకలే సర్వార్థదాయికాలంటూ ఆచార్య శంకరుల పాదాలపై వ్రాలి పోయారు మండనులు. శంకరులు ఉభయభారతి వంకచూచారు. ఆచార్య స్వామీ ఇంత వరకు జరిగిన నా జీవిత చరిత్ర నా బాల్యంలో ఒక యోగి మాతల్లికి తన దివ్యజ్ఞానంతో విశదీకరించినదే. ఇక కొంత కథ మిగిలిపోయి నది. తమరు నా భర్తను ఓడించారు. కాని సంపూర్ణముగా కాదు. ఆయన వామార్ధ శరీరంనాది కదా! నన్ను కూడ వాదంలో తమరు జయించి సంపూర్ణ జయం పొందండి అన్నది ఉభయ భారతి. సత్యం! శిరోధార్యం అన్నారు ఆచార్యులు. కాని ఒక విన్నపం. సన్న్యాసి వాద ప్రతివాదాలు చేయరాదు. ఇపుడు జరిగినదంతా లోకానికి సత్య విషయం తేటతెల్లంచేయుటకే. అదీకాక స్త్రీలతో వాదించుట సన్న్యాసికి సకలశాస్త్ర విరుద్ధం అన్నారాయన. ఇదియును లోకక్షేమానికే కదా! ఉపనిషత్తులలో గార్గి అనే స్త్రీయాజ్ఞవల్క్యమహర్షితో వాదించినది కదా! పైగా జనక మహారాజు కొలువులో నీతో వాదించాలని నాకు కుతూహలంగా వున్నది. తమరు కాదనవలదు అని కోరిన ఉభయ భారతిని మన్నించి వాదానికి అంగీకరించారు ఆచార్యుల వారు. వాదం మొదలైంది. శంకరమండనుల వాదంలో వేదశాస్త్ర వేదాంత ఉపనిషదాదన లన్నీ అయిపోయె, ఇక తమకేమీ మిగలలేదు. ఆలోచించింది భారతి. ఇతడు ఆబాల బ్రహ్మచారి. పైగా అస్ఖలితవిరాగి. ఈయనకు తెలియని శాస్త్రమొక్కటి మాత్రం మిగిలి యున్నది. అదే కామశాస్త్రం. కామకళాశాస్త్ర

వాదంలో ఈతనిని తప్పక నేను జయించగలను. ఈ శాస్త్రంలో పరిజ్ఞానం ఈయనకు మృగ్యం. అని దీర్ఘాలోచన చేసిన భారతి అన్నది.

శంకరయతీంద్రా! మన్నిచండి. మహర్షులు వ్రాసిన శాస్త్రం కామకళా శాస్త్రం. స్త్రీ పురుషులలో కామకళలు శుక్ల,కృష్ణ పక్షాలలో ఎట్లుంటవి? అపుడు వారి ప్రవర్తనలే విధమున నుండును? ఆకళలెన్ని? వాటి స్వరూపాలు, ఉనికి వివరించండి అన్నది భారతి. ఇది ఉభయభ్రష్ఠ సమస్య. ఈ ప్రశ్నలకు సరియగు సమాధానాలిస్తే సన్న్యాసవ్రతభంగం. ఇవ్వకపోతే ఓటమి? ఎలా? ఇది దేవరహస్యం. ఇది కుయుక్తివలె నుండె. ఉన్నది ఉన్నట్టుగా సమాధానమిస్తే–ఓహో! యతీంద్రులకు కామ శాస్త్ర పరిజ్ఞానము కన్న – అనుభవజ్ఞానమెక్కువ అని అందరును గేలి చేయుదురే! ఆలోచిద్దాం. యుక్తికి ప్రయుక్తియే సమంజసం. మూడు మాసములు వ్యవధినిచ్చినచో ఈ ప్రశ్నలకు సమాధానాలందిస్తామన్నారు శంకరులు. ఇప్పటికే 17 రోజులు వాదం జరిగినది. వాదం ముగిసిందనుకుంటే – కాదు కాదని మొదటికి తెచ్చింది భారతి. సరే కానిమ్మన్నారు. సరే కానిండన్నది భారతి.

పరకాయ ప్రవేశం

మండన భారతుల వీడ్కోలుగైకొని ఆపుర ప్రాంత ఉద్యానవనంలో ఆ రాత్రి గడిపి, వేకువనే కాలకృత్యాదులు నెరవేర్చి యోగశక్తితో ఆకాశమార్గాన పయనిస్తున్నారు పరివ్రాజకమూర్తి. మార్గమధ్యంలో ఒక మహాఅరణ్యం. అక్కడ ఒక మృతకళేబరం. దానిచుట్టూ రాచకాంతల రోదన. చూచారు శంకరులు. మూసేరు కనులు. దివ్యచక్షువు – తెరచుకున్నది. అర్థమయింది గత చరిత్ర. పద్మపాదా! అటు చూడు. ఈ ప్రాంతాన్ని పాలించే మహారాజు ఈ అడవికి వేటకు వచ్చి యిక్కడ ప్రాణాలు విడిచారు. ఈయనకు నూర్గురు భార్యలు ఎంతో అందగత్తెలు. అరుగో రోదిస్తున్నారు. ఇపుడు నేను వీరి దుఃఖాన్ని పోగొడతా యోగి లోకక్షేమం సర్వదాఆచరణీయం. ఎలాగున అందువా? నేను నా యోగశక్తితో రాజు శరీరంలో ప్రవేశిస్తా. రాణులు ఆనందిస్తారు. ప్రజలను రక్షించడానికి రాజుకావలె. ఈ రాజు యొక్క కుమారునికి పట్టాభిషేకం చేస్తా. ఈ రాచకాంతలతో విహరిస్తూ కామ కళాశాస్త్రం నేరుస్తా. అనుభవరాహిత్యంగా నా పనిముగుస్తుంది. తిరిగి నా శరీరంలో ప్రవేశిస్తా. భారతిని కామకళా శాస్త్రంలో జయిస్తా! నా పనిపూర్తి యగు అన్నారు శిష్యునితో.

స్వామీ! మీరు సర్వజ్ఞులు. దివ్యదృష్టితో మీరు త్రికాల జ్ఞానాన్ని తెలిసికొనే సామర్థ్యం గలవారు. పరకాయ ప్రవేశం వల్ల పరమయోగులు కూడ పతనం చెందుతారు. పూర్వం మత్స్యేంద్రనాధుడు ఒక మహారాజు మృత కళేబరంలో ప్రవేశించి ఆ రాజ్యాన్ని ధర్మం నాలుగు పాదాల నడిచేలా పాలించాడు. కొన్నాళ్ళకు మంత్రులకు అనుమానం వచ్చింది. పూర్వంలో వున్న రాజు ఇలా లేదు. రాజ్యం సుభిక్షంగా వున్నది. ఈ రాజును కాపాడవలసిన బాధ్యత మన అందరిపైన వున్నది అని వారందరు తీర్మానం చేసుకున్నారు. ఈ విషయం రాణులకు తెలిసి, అనేక శృంగార లీలావిలాసాలతో ఆయనను తృప్తిపరుస్తూ, తాము సుఖిస్తు వుండిరి. మత్స్యేంద్రుని తత్త్వజ్ఞానం మరుగున పడిపోయింది. గోరక్షకుడనే శిష్యుడు మత్స్యేంద్రుని పూర్వ శరీరాన్ని అతి జాగ్రత్తగా రక్షిస్తూ – అంతకంటే మిన్నగా పరకాయంలో వున్న తన గురువును కాపాడాలని భావించి, నాట్యాచార్యునిగా రాజాంతఃపురంలో ప్రవేశించి అనుపానుకనిపెట్టి, అదను చూచుకొని రాజును చేరి వేదాంతబోధలు చేస్తూ చివరకు మత్స్యేంద్రుడు తన పూర్వ శరీరంలో ప్రవేశించేలా చేసాడు. ఇదీ కధ. తమరు సర్వజ్ఞులు, పరిపూర్ణులు, పరమాత్మ స్వరూపులు, త్రికాల వేదులు, నిశితపరిశీలన చేసి నిర్ణయం గైకొనుడి అన్నాడు.

పద్మపాదా! శిష్యుని కర్తవ్యము నీవు నిర్వర్తించితివి. పరకాయ ప్రవేశము శ్రీకృష్ణలీల వంటిది. అగ్నిశుచి, వ్రతతముడు శుచి, విప్రుడుశుచి, వీరందరి కంటే యోగిసబాహ్యాభ్యం తరశుచి. సత్కార్యసాధనకు సత్యమార్గము సర్వదా అనుసరణీయము. తన్మేమనశ్శివసంకల్పమస్తు! నిస్వార్ధ సేవే నాయీ కార్య సాధనకు మూలం. లోకక్షేమమే దీనికి పరాకాష్ఠ. ఇక తదనంతరకృత్యం విను. నేను విసర్జించిన శరీరాన్ని నీవు, నీ సహపాఠులు గడువు పర్యంతం బహు జాగ్రత్తతో కాపాడండి. అంటూ ఒక పర్వతాగ్రంపై దిగేరు. శిష్యులు ఆ పర్వతగుహ గురు శరీరరక్షణకు అనువైనదని నిశ్చయించుకున్నారు. ఆచార్యస్వామి సూక్ష్మ శరీరంతో అమరుక మహారాజు శిరోరంధ్రము చేరి ఆరాజు శరీరంలో ప్రవేశించారు. ప్రాణవాయువును ఆ శరీరంలో ప్రవేశ పెట్టారు. అమరుకుని మృతకళేబరం మూలుగుతూ లేచి కూచున్నది. రాణుల ఆనందానికి అవధులు లేవు. పురజనులానందించారు. రాజునకు కర్పూర హారతులు సమర్పించారు. మంగళధ్వనులతో పురప్రవేశం చేయించారు రాజును, రాణులను అక్కడ శాంతి హోమాలు జరిగినై.

కొన్ని రోజులకు రాజు శాంతి పొందాడు. ఒకరోజు సభచేసాడు. మంత్రి దండనాథ పురోహిత ప్రజా సంఘం ధర్మం తప్పకుండనుండవలె. వర్ణాశ్రమ ధర్మాలు తప్పరాదు. ప్రజలందరూ నీతిమాలిన వారు కారాదు. రాజ్యరక్షణ అందరి కర్తవ్యంఅంటూ శాసించారందరినీ. అందరికీ ఆ శాసనం వేదశాసనం అయింది. నూతన రాజ్యం రామరాజ్యంగా మారింది. అంతటా ఆనందో బ్రహ్మ. రోజులు గడుస్తున్నకొలది రాజ్యం సుభిక్షంగా మారింది. మంత్రులకు అనుమానం వచ్చింది. అల్పకాలంలో అధిక పరిణామం. రమణీయం, కారణం వెలికితీయాలి. అమరుకుని అందరు మరచిపోయారు. కొన్నాళ్ళకు మనకును జనంలో అదే పరిస్థితి దాపురించవచ్చు. ఇక రాజోద్యోగుల అవసరం వుండదు. పదండి ముందుకు అంటూ మంత్రులు సమావేశమయ్యారు. అమరుక మృతకళేబరంలో ఎవరో ఒక దివ్యయోగి ప్రవేశించియుండవచ్చు. ఆదివ్యతేజం ఈ అమరుక శరీరంలో దాగియుండలేక బయట మిరుమిట్లు గొలుపుతున్నది. ధర్మం నాలుగు పాదాల నడుస్తున్నది. అమరుక శరీరంతో అమరకాంతల వలె ఆనందించే ఆ రాజపత్నులు నిత్యనూతన దివ్యతేజోవిరాజితలు. కామకళా విలాసాలు శాస్త్రీయంగా రాచకాంతలలో ప్రస్ఫుట మౌతున్నవి. అనివారు చర్చించారు. తదనంతరం రాణులు అనుమానించారు. పూర్వ స్థితి వేరు. నూతన కామకేళీవిలాసలు మైమరపులు, దేహకాంతులు, శరీర పరిణామాలు, అమరుకుని పూర్తిగా మరిచాము అంటూ తమ తమ అనుమానాలు నూతన రాజసం సర్గం. స్వర్గసుఖాతీతం, భోగానుభవం – అన్నీ ఉటంకిస్తూ నిర్లజ్జలై కారణం తెలియగోరి మంత్రులతో ఆలోచించారు వారందరు. పట్టపురాణి ఏకాంతంగా ప్రధానమంత్రితో సమాలోచన చేసింది. అమరుకుని మృతకళేబరంలో ఒకదివ్యయోగి ప్రవేశించినట్లు నిశ్చయించారు. రాజును–శాశ్వతుని జేయదలపెట్టిరి. ఒక ఉపాయము పన్నిరి. రాజ్యంలోవున్న అనాధ ప్రేతలను వెదకి దహనం చేసి ఆ చితాభస్మం సమీప నదులలో నిమజ్జనం చేయించాలని నిశ్చయించిరి. రాజ్యంలో దండోరా చేయించిరి. అనాధ ప్రేతలను వెదకి వెదకి చూపుతున్నారు ప్రజలు. అవి దహింపబడుతున్నవి. ప్రజలు హర్షిస్తున్నారు. భూనభోంతరాళాలలోని శవాలన్నీ దహించబడుతున్నవి. శంకర శిష్యులకు ఈ వార్త చెవిని బడింది. పర్వతగుహలో దాచిన గురువుల శరీర రక్షణ భయం కలిగింది. రాజభటుల దృష్టికి వెళ్ళినచో ఈ దివ్య శరీరం క్షణంలో భస్మం కాగలదని భయభ్రాంతులయిరి వారు. దుఃఖంతో కుమిలిపోయారందరు. ఇది ఎవరికీ తెలియరాదు.

పద్మపాదుని ప్రబోధంతో దుఃఖం దిగమింగేరందరు. అమరుకుని కొలువు కూటం చేరాలి. ఎలా? గురువును ప్రబోధించాలి అది చాలా కష్టం. కత్తిమీద సాము. కారణం లేకుండా రాజదర్శనం ఎలా లభిస్తుంది. జన వాక్యంతు కర్తవ్యం. రాజు సంగీత ప్రియుడు, పద్మపాదులు సశిష్యుడై గాయక వేషం ధరించాడు. రాజమార్గాలలో, రచ్చబండల కడ, నాలుగు వీధుల మొగలలో సంగీత సభలు విస్తృతంగా జరిపారు. శ్రోతలు, ప్రేక్షకులు మహదానంద భరితులయ్యారు. అంతఃపురానికి శోకిందీ గాలి. రాణుల మనోభీష్టం తీరాలి. రాజాజ్ఞ అయింది. గాయకులు అంతఃపురంలో నిరాటంకంగా ఆనందంగా అడుగుపెట్టారు. పున్నమి చంద్రుడు నక్షత్రాలతో కూడినట్లున్న దివ్యకాంతులతో, నవ్యకాంతలతో, భవ్యభోగాలనుభవించి, శరీరాన్ని తృణప్రాయంగా భావించి, అన్యచింతనలేని అమరుక మహీపతిని దర్శించారు. గురుదర్శనం అయిందని పరమానందభరితుడై, అపరచితరాగాలాపనలతో సంగీత గానాలతో రాజును, రాణులను పరవశింపజేసారు. రాణుల కౌగిళ్ళలో మత్తు గొలిపే సుఖం కంటే ఈ సంగీత గానం మస్తుమస్తు సుఖమస్తు అనిపించింది మహారాజుకు. గాన సభ ముగింపు సంకేతం ఇవ్వలేదు రాజు. భ్రమ ఏల రాజా! భ్రమరగీతం వినండి అంటూ పద్మపాదుడాలపించాడు.

నిగనిగమెరిసే ఓ తుమ్మెదా! నీ నిజస్థితి తెలుసుకో! పైపై మెరుపులకు పరశించిపోతుంటివి. మెరిసేదంతా బంగారమా! అనేక పద్మాలపై వ్రాలేవు. అందలి రకరకాల తేనెలు త్రాగేవు. మత్తుతో ఊగేవు. తూలుతూ వాగేవు. అది నీకే అర్థంకాదు. రాత్రి అయింది. పద్మంలో బంధించబడ్డావు. శృంగార సఖులు నీకై పరితపించారు. ఫలితంశూన్యం. అంతా చీకటి. వారి దీనాలాపాలు నీకు వినబడలేదు. నువ్వు పద్మంలో బిక్కు బిక్కుమంటూ వుండిపోయావు. సూర్యోదయం అయింది. పద్మపత్రాలు విచ్చుకుంటున్నవి. నీకై పెచ్చరిలిపోయిన నిర్లజ్జలయిన నీ కులకాంతలు నేనంటే నేనంటూ నీదర్శనానికి తహతహ లాడేరు. నువ్వు భ్రమతో ఆభ్రమరాలను బాహువులలో బంధించావు. ఇది నీ దినచర్య. ఇలా రోజులు గడుస్తున్నె, దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకో నీయౌవనం, ఈ సుఖం అరక్షణంలో అంతరించిపోయావే. మళ్ళీ పద్మంలో బంధించబడతావ్. అనుకోని అంత్యదశ నీకు. అంగనామణులు నీకుఅర్పించేవి రెండు కన్నీటి చుక్కలు. ఇది ఎంత వరకు భావ్యం? చాలా శోచ్యం! అనే అర్థం వచ్చేలా భ్రమర సంగీతం వినిపించాడు పద్మపాదుడు.

మేలు కొన్నారు గురుదేవులు. శిష్యకర్తవ్యం నెరవేరింది. అమరుక దేహం నుండి ఆ క్షణమే బయటపడ్డారు. సింహాసనంలో ఒరిగిపోయింది అమరుక దేహం. సంగీతమాధుర్యం అటువంటిది అనుకున్నారు రాణులు. తన్మయత్వ స్థితి అనుకున్నారు. కాని వారి ఊహనిజం కాదు. మంత్రులు, దేవ వైద్యులు, రాజు దివంగతుడైనట్లు నిశ్చయించారు. రాణులా దేహంపై వాలిపోయినారు. భోగం బొగ్గులైపోయింది. శృంగారరసం కన్నీరుగా మారింది. సంగీతం విషాదగీతం ఆలపించింది.

అనాథప్రేత సంస్కారాలు చేసే రాజభటులు పర్వత గుహలోని శంకరుల కళేబరాన్ని కనుగొన్నారు. శిష్యుల మాటలు పెడచెవిన పెట్టి చితిలో నుంచేరా దేహాన్ని. గురు శరీరం సహజపూతం. అగ్నిపూతం కానక్కరలేదు. స్తోత్రం, స్మరణం, జపం, ధ్యానం చేసేరు ఆకాశం నుండి ఒక దివ్యతేజం గురు దేహంలో ప్రవేశించింది. ఆచార్యుల దేహం లేచి కూచుంది. అందరికీ ఆశ్చర్యం. రాజభటులు భయంతో పరుగులంగించుకున్నారు. శంకరుల కాలుసేతులు కాలివుండుట గమనించిన శిష్యులు కంగారు పడ్డారు. గురు దేవా! తమరు యథాస్థితిరావాలి అంటూ బహు భంగుల ప్రార్థించారు. లక్ష్మీనరసింహస్వామిని స్తుతించారు శంకరులు. సంసార దుఃఖహర అంటూ! 13 శ్లోకాలు ఆశువులుగా వెలువడిన ఆయన నోట కాలుసేతులు కమనీయకాంతులతో నిండి పూర్వరూపం వచ్చింది. శిష్యుల సంతోషానికి మేరలేదు. అంతా సుఖాంతం. గురుస్తుతి. ఆశీర్వాదం. సశిష్యులై సమీప పర్వతోపరిభాగాన విశ్రమించారు, పరమ హంసవలెనైన ఆచార్యస్వామి.

అమరుక ఆస్థాన సంగీతవిద్వాంసులపై అనుమానం వచ్చింది మంత్రులకు. ఆ పట్టాన బంధించారు. వారిని అమాత్య సైనిక ప్రధానులు. మీ సంగీతమే మా రాజు ప్రాణాలు తీసిందన్నారు. సంగీతం సర్వరోగ నివారిణి. అది ప్రాణాలు నిలబెడుతుంది. గాని ప్రాణాపహారికాదు. ఇలా అన్నారు శంకర శిష్యులు. జరుగుతున్న అనుమాన సంకట పరిస్థితిలో కొందరు రాజభటులు పరుగు పరుగున వచ్చి ఇంతకు ముందు జరిగిన శంకరాచార్య దేహ దహనం-చితినుండి స్వామి లేచి కూర్చుండుట-ఈ మొ. యావద్వృత్తాంతం వినిపించారు. మంత్రులకు మతిపోయింది. గాయకులకు క్షమాపణ చెప్పి వారిని విడిచిపుచ్చారు. ఈ కథ విన్న పద్మపాదాది శిష్యులు పరమానందభరితులయ్యారు. గురుదర్శనం చేసుకున్నారు. తమ సంతోషం

ప్రకటించారు. ఆచార్య ఆశీర్వాదం అందుకున్నారు. గగన మార్గంలో మండనమిశ్ర గృహం చేరుకున్నారు శంకరులు.

దర్శించారు మండన మిశ్రులు. గడువు పూర్తియైనట్లు తలపోశారు. అన్యథాశరణం నాస్తి. త్వమేవ శరణం మమ' అన్నారు. ఉభయ భారతి శారదగా ప్రత్యక్షమైనది. నీవు సర్వజ్ఞుడవు. నా సగపరాజయమును అంగీకరిస్తుంటినన్నది. ఇక వాద ప్రతివాదాలకవకాశం లేదు గదా! అనే ఆ శారద పలుకులకు అక్కడ గుమిగూడిన పండిత పామరులందరును ఔనని తలలూపిన వారైరి. ఇక సెలవు ననుగ్రహించుమన్నది. ననుమన్నించు నాతో అదృశ్యజ్ఞానజ్యోతిగా కదలిరా అన్నారా చార్యుల వారు. తథాస్తని, తన బ్రహ్మతేజం శంకరులకిచ్చి తాను తన లోకానికి పయనము కాగా అచట వారందరు ఆశ్చర్యపోయి కళ్ళప్పగించి భారతిని దర్శిస్తూ వుండి పోయిరాయె. మండన మిశ్రులు అహంబ్రహ్మాస్మి అన్నారు. తన సంపద పేదలకు పంచి యిచ్చారు. సన్న్యాసదీక్షననుగ్రహించు మని శంకరులను ప్రార్థించారు. అంతా కల అనుకున్నాడు. తన గత చరిత్ర మరచిపోయినాడు. ఆచార్యులు క్రమసన్న్యాసం అనుగ్రహించారు. కర్మల మర్మం ఇదే అన్నారు. గురుస్సాక్షాత్ పరబ్రహ్మ అని మండనులు గురుపాదుకలను కనులకద్దుకున్నారు. 'సురేశ్వరాచార్య' బిరుదనామం అనుగ్రహించారు. మండనులకు. అది స్థిరమయిందాయనకు.

సంసారం ఒకస్వప్నం. స్వప్నచరిత్ర మెలకువతో సమసిపోతుంది. ఒక తోలుబొమ్మలాట ఈసంసారం. ఆడించేవాడు కనిపించడు. ఆట అయిపోతుంది. అందరును దానిని దర్శించినంతసేపు ఆనందిస్తారు, ఆక్రోశిస్తారు. నిజంగా భావిస్తారు. చివరకు ఇది కేవలం తోలు బొమ్మలాట అనుకుంటారు. అన్నిటికీసాక్షి ఆత్మ. అదే దైవం దాని ప్రతిరూపం జీవుడు. జీవుడు కర్మ బద్ధుడు. నీవు గతంలో కర్మబద్ధుడవు. ఇపుడు సర్వాత్మవు. జీవుడు శిధిల దేహాన్ని విడిచి వేరొక దేహంలో ప్రవేశిస్తాడు. వస్త్రం జీర్ణమైనపుడు మరొక వస్త్రం ధరిస్తాంకదా! అంతామాయ, సంశయరహితుడవై, సర్వసంగ పరిత్యాగివై సద్గతి పొందుము. కర్మరహితుడవై జీవన్ముక్తుడవగుము. 'సద్గురు పాదుకాభ్యాంనమః' అన్నారు శంకరులు. తలవంచారు మండనులు. ఈ కథ సర్వత్ర వ్యాపించింది. కర్మ-సిద్ధాంతులైన మండన మిశ్ర శిష్యులు తలలు వంచారు. వారును ఇతరులును, వినిన వారు, స్వామిని దర్శించిన

వారు శంకర శిష్యులైరి. ఎక్కడ చూచినా శంకర శిష్యులే. అందరూ అద్వైతులే. జీవేశ్వరభేదం లేదు. ఎవరి నోట విన్నా అహం బ్రహ్మాస్మి వాక్యమే వినిపిస్తున్నది. శంకరులు స్వశిష్యగణంతో దక్షిణ దేశయాత్రకు బయలు దేరారు. మాహిష్మతీ పురం చేరారు, పాదచారులుగా వేదఘోషలు, శాస్త్ర చర్చలు, పరస్పర విరుద్ధమత సిద్ధాంతాలు, మనోవైకల్య కారణాలు, జ్ఞానమే మోక్షహేతువు. అందరం ఒకటే. భేదబుద్ధి విడనాడండి. ధర్మాన్నాశ్రయించండి. రక్షణ కవచం మనకది-అంటూ ప్రబోధంచేస్తూ మహారాష్ట్ర దేశంలో అడుగు పెట్టారు. 'పరాత్పరుడున్నాడు. అందరికీ ఆయనేగా, నీరు, ఆహారం, వసతి అనుగ్రహిస్తుండిరి. తల్లి గర్భకోశంలో నున్న శిశువుకు ఇవన్నీ అక్కడ సమకూర్చేదెవరు? నీవా? నేనా? తల్లిని ఆధారంగా వుంచి తాను నిమిత్త మాత్రునిగా నటిస్తూ ఈ ఘనకార్యం చేసేవాడే ఆపరమాత్మ. ఆయనే ఆత్మ అనబడుచుండె. ఆ తల్లి తొల్లి జగన్మాత. ఆమాత ఆదిపరాశక్తి. ఆ శక్తిని త్రికరణ శుద్ధితో నమ్మిన వానికి అర్చనతో పనిలేదు. ఇలా ప్రబోధిస్తూ ముందుకు నడిచారు శంకరులు. మహారాష్ట్రులు విన్నారు పండిత పామరులు నిశ్శంకులయ్యారు. శంకర మతం స్వీకరించారు. శ్రీశైలానికి బయలు దేరారు స్వామి. వేదశాస్త్ర చర్యలతో అనుసరించారు, అంతేవాసులు ఆచార్యస్వామిని.

త్రిలింగ దేశంలో ప్రసిద్ధమైనది శ్రీశైల మల్లికార్జున మహాలింగం. ఈ లింగం ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటి. అష్టాదశ మహాపీఠశక్తులలో భ్రమ రాంబికాదేవి యిక్కడ వెలిసింది. శ్రీశైలశిఖరం దర్శించిన వారికి జన్మ వుండదు. ఇలా ఈ క్షేత్రం ప్రసిద్ధి పొందింది. సిద్ధులు, యోగులు, ఇక్కడ తపస్సు చేసి అనేక యోగ శక్తులను పొందిరి. అంటూ అనేక అపూర్వగాథలు, పూర్వగాథలు, స్థలపురాణం శిష్యులకు వినిపిస్తూ పాదాచారులై శ్రీశైలం చేరారు శంకరులు. 'సంధ్యారంభవిజృంభితం' అంటూ మల్లికార్జున స్వామిని స్తుతించారు. భ్రమరాంబికను మమాశక్తిగా స్థాపించారు. పాశుపతమతస్థులను పద్మపాదాదిశిష్యులు వాదంలో ఓడించారు. అద్వైతమతంలో అనేక మంది చేరారు. వైష్ణవులు, శైవులు, శంకరుల మరణాన్ని కోరుకొనేవారు. తార్కికులు, సాంఖ్యులు, వీర శైవులు, వీర వైష్ణవులు, జైనులు, నాస్తికులు, న్యాయ మీమాంసా దర్శన శాస్త్రజ్ఞులు శంకరుల వాదంలో పరాజితులయ్యారు.

కాపాలికుల కుట్ర

శంకరులను జయించలేని కాపాలికులు కుట్ర పన్నేరు. కుతంత్రం చేసారు. ఒక కాపాలికుడు ఏకాంతంలో నున్న శంకరులను దర్శించి తెగ పొడిగేడు. పరోపకారార్థం మీ శరీరం, మీరు సర్వజ్ఞులు తేజోమూర్తులు, జ్ఞానస్వరూపులు, నిస్వార్థంగా మీరు అద్వైత మతాన్ని ఆసేతు శీతాచల పర్యంతం వ్యాపింపజేస్తున్నారు. లోకమే కుటుంబం మీకు. ఈ దీనుని చిన్నకోరికను తీర్చసమర్థులు-అంటూ గుక్క తిప్పుకోకుండా వాగేడు. నక్క వినయంప్రదర్శిస్తూ పూర్వచరిత్ర అర్థం చేసుకున్న స్వామి అన్నారు. కాపాలికా కోరుకో, బిడియ పడకు. 'త్యాగేనైకే అమృతత్వమానశుః' సన్న్యాసిసర్వత్యాగం చెయ్యాలి. అది లోకక్షేమానికే - అనగా విని స్వామీ! కాలభైరవ హోమానికి మీకపాలం అనుగ్రహించండి అన్నాడు నిర్భయంగా. తలవంచారు ఆచార్య స్వామి. కత్తిపైకెత్తేడు కాపాలికుడు. ధ్యానసమాధిలో దూరంగావున్న పద్మపాదునకు ఈ భయంకర దృశ్యం కన్నులకు కట్టినట్లయింది. తన యిష్టదైవం నరసింహస్వామి రూపంధరించాడు. పరుగు పరుగున గర్జిస్తూ వచ్చి కోరలు, నఖాలు ఆయుధాలుగా కాపాలికుని చీల్చిచెండాడేడు. ఈ భయంకర దృశ్యం దర్శించిన దేవతలు, శంకర శిష్యులు భయకంపితులై యోగంలో మైమరచిన గురువులను యథాస్థితికి తెచ్చారు. తిలకించారు శంకరులు. నరసింహ స్వామిని కల్పాంతోజృంభమాణ' అంటూ ప్రార్థించగా పద్మపాదునిలోని నృసింహరూపం అదృశ్యమయింది.

సహశిష్యులు ప్రశ్నించారు. పద్మపాదా! నీకీ అద్భుత శక్తి ఎలా లభించింది. అనేప్రశ్నకు సమాధానంగా పద్మపాదులన్నారు. వారితో సోదరులారా! వినండి. అహోబిల పర్వతారణ్యములో నేను తపస్సు చేస్తుండగా? ఒక కిరాతుడు నావద్దకు వచ్చాడు. స్వామీ! మీరు చేస్తున్న దేమిటి? ఎవరి కోసం? ఎందుకు అన్నాడు. అబ్బాయి! నేను చేసేది తపస్సు. ఒక విచిత్ర మృగం కోసం. అది కనిపిస్తే నాకోరిక తీరినట్లే అన్నాను. అన్నదే తడవుగా వాడు నిద్రాహారాలు మాని, ఏకాగ్రతతో అడవి అంతా గాలించి నరసింహ స్వామిని పసిగట్టి పనిగట్టుకుని బంధించి నా వద్దకు తెచ్చాడు. నేనాశ్చర్య పోయినాను. ఎలా దొరికింది కిరాతా నీకీ మృగం అన్నాను. అదేటి సామీ! అదే పనిగా, చూపు దాని మీదే పెట్టి అంతటా నెతికాను. దొరికేసిందంతే అన్నాడు. నేను సిగ్గుపడ్డాను. వాడికి మంత్రయంత్రాలు లేవు. ఏకాగ్రత

అనుకున్నా. స్వామీ! నాకఠోర తపస్సు మీకు తృప్తినియ్యలేదా! పరమ మూర్ఖునకు బందీవై వచ్చేవా? ఏమిటీ రహస్యం అన్నాను. నరసింహునితో ఏమున్నది పద్మపాదా? అంతా ఏకాగ్రత అంటూ స్వామి అదృశ్యమయ్యారు. అప్పటి నుండి నాకు స్థిర ఏకాగ్రత అలవడింది స్వామి. ప్రసన్నులయ్యారు. త్రికాలజ్ఞానం అనుగ్రహించారు. అనే పద్మపాదుల అమృత వాక్కులు అంతేవాసులకు ఆదర్శసూత్రాలయ్యే ఈ కథవిన్న వారికి - భూత, రోగ బాధలు తొలగి, అకాల మృత్యువులు దూరమై, కోరికలు తీరి, భక్తి జ్ఞాన వైరాగ్యాలు కలిగి ముక్తి లభిస్తుంది. అంటూ ముగించారు పద్మపాదులు.

గోకర్ణ క్షేత్రానికి బయలుదేరారు ఆచార్య స్వామి. సముద్రం గోవుయొక్క చెవి ఆకారంగా భూమిలోనికి చొచ్చుకొనిపోవుటచే ఈ క్షేత్రానికి యీ పేరు వచ్చింది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో మహా బలేశ్వరం అనే లింగం యిక్కడ వెలసింది. పరమశివుడు రావణాసురునకిచ్చిన ఆత్మలింగమేయిది. రావణ సంహారంఅయ్యాక శ్రీరామచంద్రమూర్తి బ్రహ్మహత్యాదోషం పోవడానికి ఈలింగాన్ని అర్చించి యిచ్చట కొంతకాలం వుండడంవల్ల దీనికి రామతీర్థం అనే పేరువచ్చింది. శంకరాచార్యులవారు ఈలింగాన్ని అర్చించి, పార్వతీ మాతను దర్శించి మూడురాత్రులిక్కడవుండి, హరిహర దివ్యక్షేత్రాన్ని దర్శించడానికి బయలుదేరారు. వీరశైవులు, వీర వైష్ణవులు, మతకలహాలతో కొట్టుకు చచ్చే రోజులలో హరిహరులిద్దరు ఏకరూపంలో వాళ్ళకు ప్రత్యక్షమై వారిని శాంతపరిచారు. ఆచార్యస్వామి హరిహర స్వామిని దశావతార స్తుతితో ప్రస్తుతించారు.

మూకాంబికా క్షేత్రానికి చేరారు శంకరులు. మూకాంబికా ఆలయానికి వెళుతున్నారాయన. ఆ సమీపంలో మృత శిశువును ఒడిలో నుంచుకుని తల్లిదండ్రులు శోకిస్తున్నారు. చూచారు జగద్గురువులు. జాలిపడ్డారు. ఆకాశవాణి అన్నది 'ఈ ఘట్టం చూచి, ఈ బిడ్డను బతికించి, తల్లిదండ్రులను ఆనందింపజేయనివాడు కూడా ఏడ్చిన వాళ్ళతో సమానం' అనే మాటలు విని - 'ఇవి అమ్మపలుకు'లని భావించి శంకరుని ప్రార్థించారు. 'అమ్మా! ఈ అమ్మ దుఃఖాన్ని పోగొట్టే సర్వసమర్థవు నీవు. తరువాత నీ చిత్తం! మా భాగ్యం అన్నారు. శిశువు బతికి లేచి కూచున్నాడు. తల్లిదండ్రులు, ప్రేక్షకులు పరమానందభరితులయ్యారు. శంకరులు జగదంబకు కృతజ్ఞతలు తెలిపారు. పాదాభివందనాలు చేసారందరు స్వామికి. అవి అమ్మకు అర్పించి, అమ్మను అర్చించి స్తుతించారు గురుదేవులు. బలి అగ్రహారానికి ప్రయాణం అయ్యారు.

బలిఅగ్రహారం సద్విప్రులలో నిండి వుంటుంది. అక్కడ మృత్యువు ప్రవేశించదు. అందరూ ధర్మాత్ములవడమే అందుకు కారణం. అక్కడి బ్రాహ్మణోత్తములు నిత్యాగ్నిహోత్రులు, వేదవేదాంగ కోవిదులు. భక్తి శ్రద్ధలతో కర్మలనాచరించువారు. వారిని చూచి ఆచార్యస్వామి చాలా సంతోషించి తత్త్వోపదేశం చేసి, వారిని శిష్యులుగా స్వీకరించి, వారి పూజలందుకుని శృంగగిరికి ప్రయాణమయ్యారు.

ఋష్యశృంగ మహర్షి తపస్సు చేసిన పవిత్ర స్థలమే శృంగగిరి. తుంగానదీ తీరంవేదగానంతో మారుమ్రోగుతుంటుంది. అది యజ్ఞ భూమి. మహర్షులకు నివాసం. పండితులకు ఆలవాలం. పరమ పవిత్రస్థలమైన ఆ పుణ్యభూమిలో పీఠం స్థాపించాలని ఆచార్యుల వారికి ఆకాంక్ష జనించింది. అద్వైత మత స్థిరత్వానికి ఆ మఠం మర్రివృక్షం కావాలని స్వాములవారి ఆశయం. మఠం నిర్మాణానికి స్థిరలగ్నంలో శంకుస్థాపన జరిగింది. మనోహరంగా మఠ నిర్మాణం మహాశిల్పులుగావించారు. శారదాదేవి ప్రతిష్ఠించబడింది. పీఠాధిపతిగా సురేశ్వరాచార్యులవారు నియమించబడ్డారు. ఈ సమయంలో ఒక బ్రహ్మచారి శంకరులను దర్శించారు. ఆయనకు చదువు లేదు. స్వామి పాదాలాశ్రయించి తన గోడు విన్నవించారు. ఆయన వినయవిధేయతలు ఆచార్యులను ముగ్ధులను చేసినవి. శిష్యునిగా స్వీకరించారాయనను. తన ఆనందమే ఆ బ్రహ్మచారికి 'ఆనందగిరి' అనే నామకరణము చేయించినది స్వామి వారిచేత. ఆనందగిరి గురుసేవలో అతీతుడు. అట్టివాడు! 'నభూతో నభవిష్యతి' ఆనందగిరికి గురుసేవయే తపస్సు. అదే ఆహారనిద్రలు. గురువునకు సర్వత్యాగం చేయడమే అతనికి పరమావధి. ఆనందగిరిని విద్యా మేరు గిరిగా, మందరగిరిగా జేయసంకల్పించారు ఆచార్యుల వారు.

ఒకనాటి సంగతి. ఆనందగిరి గురుదేవుల కాషాయ వస్త్రాలు గైకొని తుంగానదికి వెళ్ళి క్షాళనగావిస్తున్నాడు. సహపాఠి అతనితో అన్నాడు. అదే పనిగా చేస్తున్న నీ చాదస్తం మాశాస్త్రపాఠానికి అంతరాయం కలిగిస్తున్నది. రారమ్మని తొందరచేసేడాతనిని. ఆనందగిరి చెవికి ఆ మాటలు వినిపించవాయె. అతడు గురుసన్నిధి చేరి విషయం వివరించినాడు. మిగిలిన శిష్యులు పాఠానికి తొందరచేస్తుండిరి గురుదేవులను. రానీయుడానందుని అంటున్నారు. పద్మపాదులపై గురువులకభిమానం. నామాట మన్నించండి. గిరి మొద్దఅబ్బాయి. శాస్త్ర పరిచయవిహీని. సూత్రభాష్యపాఠం అర్థమౌతుందా? గురుదేవా! పాఠం ఆరంభించగోరెదము. గోడతో సమానమైన గిరికి యీ

పాఠంవల్ల గోరంత ప్రయోజనం కూడ వుండదన్నాడు గురువులతో అతడు. విన్నారు గురుదేవులు. అన్నారిలా ఆగండి నాయనాలారా! మీగర్వం అణిగే క్షణం రాబోతున్నది అని మనస్సులో అనుకొని, తన దివ్య కరుణాకిరణం ఆనందగిరిలో ప్రవేశపెట్టారు. తక్షణమే గురువస్త్రాలు శుభ్రపరచి, మడతలు పెట్టి తెస్తున్నాడు ఆనందగిరి. 'భగవన్నుదధౌ' అంటూ తోటక వృత్త శ్లోకాలు ఆయన నోట వెలువడుతుండె. గురుసన్నిధి చేరాడు. శ్లోకాలు అందరు విన్నారు. వీడు నిరక్షరకుక్షి. వీడికి శారద అనుగ్రహం-గురుకృప సంపూర్ణముగనున్నవి అని ఎవరి తన్నా వారే వారి వారి ఆత్మలో ఆశ్చర్యం పొందుతూ మిన్నకున్నారు. చూడండి ఆనందగిరి తోటకాచార్యుడుగా మారేడు అంతేవాసులారా! అన్నారు. ఆచార్యులవారు. అందరి గర్వంఅడుగంటి పోయింది. పద్మపాదుడు గురు భక్తి స్వరూపం. హస్తామలకుడు గురుకరుణా విలాసం, సురేశ్వరులు కేవలం జ్ఞానవికాసం. తోటకాచార్యులు గురు సేవారూపం. విష్ణువునకు ధర్మార్థ కామమోక్షాలు నాలుగు భుజాలుగా ప్రస్తుతించబడినై. వేదాలు, నాలుగు చతుర్ముఖ బ్రహ్మకు నాల్గు ముఖాలు. నిష్కామకర్తయోగం. జ్ఞానయోగం, ధ్యానయోగం, భక్తియోగం శంకరులకు నాల్గు భుజాలై యున్నవి.

సనక, సనందన, సనత్కుమార, సనాతన అనే నలుగురు బ్రహ్మకుమారులు, పద్మపాద, హస్తామలక, సురేశ్వర, తోటక అనే ఆచార్యులు శంకరులకు శిష్యులు.

సూత్ర భాష్యానికి వార్తిక రచన

చాలాకాలం సంసారంలో మగ్గి, కర్మకాండలో (మండన మిశ్రులు) మునిగి తేలిన సురేశ్వరులుగా ప్రథమ పీఠాధిపతి యగుట శంకర కృపా విలాసం అని చెప్పక తప్పదు. సురేశ్వరులు తరువాత పీఠాధిపతులందరును ఆ జన్మ బ్రహ్మచారులు, అస్ఖలిత సన్న్యాసులు అవడం శంకర లీలా విలాసం. ఇదంతా అల్పజ్ఞులకు అవగతంకాదు. శృంగేరిలో నున్న సురేశ్వరులు తమ పేరు చిరస్థాయిగా వుండాలని భావించారు. గురువును దర్శించారు. తన అభీష్టం విన్నవించారు. గురుదేవులన్నారు. అవగతం సురేశ్వరా! నా బ్రహ్మ సూత్ర భాష్యానికి వార్తికాలు రచించుమని ఆజ్ఞాపించారు. ఆనందం అయింది. సురేశ్వరులకు, శిష్యులకు తెలిసిందా నిర్ణయం. అన్నారిలా ఆచార్యులతో, చిరకాలం సంసారంలో మునిగి తేలిన కర్మిష్ఠి - నూతన

సన్న్యాసి ఈ వేదాంత వ్యాఖ్య వ్రాయుటా? జైమిని మహర్షిని కాదన్న ఈ ఘనుడు పూర్వవాసనలు విడువగలడా! వాదంలో ఓడి మిమ్మల్ని కాదనలేక పణ కారణంగా సన్న్యాసించిన ప్రబుద్ధుడు. అనగా విని బ్రహ్మచర్యం నుండి సన్న్యాసం స్వీకరించిన మహాగురుభక్తి తత్పరుడు పద్మపాదుడు, తమ శిక్షణలో ఆరితేరినవాడు. లేదా గురుకృపా విశేషి, సరస్వతీ ప్రసన్నుడు తోటకా చార్యులు. వీరే ఈ వార్తికాలు రచించే సర్వసమర్థులు అంటూ గురువునకు విన్నవించి నిష్క్రమించారు. హస్తామలకా చార్యులు. గురువులుకిమ్మనలేదు. ఏకాంతంలో ఆలోచిస్తున్నారీ కార్యాచరణ సమర్థులను గూర్చి ఇదే సమయ మని-పద్మపాదులు గురుసన్నిధి చేరి - గురువర్యా! హస్తామలకులు తమ భాష్యానికి వార్తికాలు వ్రాసే సర్వసమర్థులు. అపుడు బంగారానికి సువాసన వచ్చినట్లుంటుంది. ఇది నా విన్నపం అన్నారు. ఆనందించారు ఆచార్యుల వారు. పద్మపాదా! సత్యవాక్యం పలికితివయ్యా! బాహ్య ప్రపంచంతో సంబంధంలేని ఆజన్మ జడుడీ హస్తామలకుడు. వీని తండ్రి వీనిని నాకప్ప గించె. జ్ఞానభిక్షనర్థించే క్షణంలో వీడు జ్ఞానియయ్యె. ననగా విని పద్మపాదుడు ఆశ్చర్యచకితుడయ్యె. గురుదేవా! ఇందుకు ఏదో బలవత్తర కారణం వుండి వుండాలని నా భావన. త్రికాల వేదులైన తమకు తెలిసియుండునని కూడా విశ్వాసం. విన కుతూహలముగనున్నది. అనగానే ఆచార్యులు వారన్నారు.

'హస్తామలకుని పూర్వచరిత్ర

పద్మపాదా! ఒకసారి యమునా నదీ తీరంలో ఒక సిద్ధుడు యోగసమాధిలో నుండె. ఒకయిల్లాలు నదీస్నానానికి వచ్చి తన రెండేళ్ళబిడ్డను చూస్తుండ మని సిద్ధునకు చెప్పి స్నానం చేస్తున్నది. సిద్ధునకిదేమీ తెలియదు. యోగంలో శరీరం మరచియున్నాడు. పసివాడు తప్పటడుగులు వేస్తూ నదిలోకి వెళ్ళి మునిగిపోయాడు. వాడి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. తల్లి వానిని చూచిగొల్లుమంది. బిడ్డను సందెటపట్టి సిద్ధుని ముందు వైచి వీనిని బతికించు అని అరిచింది. సిద్ధుడు కన్నులు తెరిచాడు. విషయం అర్థమయింది. జాలిపడ్డాడు. యోగశక్తితో సూక్ష్మశరీరం ధరించి శిశుమృతకళేబరంలో ప్రవేశించె. బిడ్డ లేచికూర్చుండె. తల్లి పరమానంద భరితయయ్యె. ఆ బిడ్డయే హస్తామలకుడు. సిద్ధుడే హస్తామలకుడు. పారలౌకిక విజ్ఞాని పరతత్త్వాన్వేషి అవుతాడు. అందువల్ల హస్తామలకుడు వార్తికాలు వ్రాయలేదు. మండన మిశ్రుడు (సురేశ్వరులు) మహాపండితుడని ఉభయ భారతి ప్రకటించె.

ఇపుడతడును పనికి రాకపోయె. యెట్లా మరి! అని ఆలోచనలో మునిగేరు శంకరులు.

ప్రస్తుతానికి ఆ పని విరమించారు. సురేశ్వరులను పిలిచారు. వార్తికాలు వ్రాసేప్రయత్నం విరమించు సురేశ్వరా! ఉత్తమ వేదాంత గ్రంథం రచించు మన్నారు. గుర్వాజ్ఞ శిరసావహించాడాయన గ్రంథం వ్రాసి తెచ్చారు. గురువుగారు ఆమూలాగ్రం పరిశీలించారు. అందరికీ అర్థమయ్యె, వేదాం తులు మెచ్చే గ్రంథం అన్నారు. పద్మపాదాదులకిచ్చే పవిత్ర గ్రంథాన్ని వారు దానిని నిశితంగా పరిశీలించారు. రంధ్రాలు దొరకలేదు. తలలు వంచారు. సరేశ్వరులను అపరశంకరులనుగా భావించారు. 'వైష్కర్యసిద్ధి' అనే నామ ధేయం ఆ గ్రంథానికి సుస్థిరం చేశారు శంకరులు.

1. ఫలితం కోరకుండా కర్మలు చేస్తూ సిద్ధిని (మోక్షం) పొందడం
2. కర్మలు చేయకుండా సిద్ధిని పొందడం అని దీని అర్థం.

గ్రంథాన్ని శంకర పాద పద్మాలకు అంకితం చేసి గురువును ఆనందింప జేసారు సురేశ్వరులు. బృహదారణ్యకోపనిషత్తు, తైత్తిరీయోపనిషత్తు, అను వానికి శంకరులు భాష్యం వ్రాసారు. వాటిని వార్తికాలు వ్రాయమని సురేశ్వ రులకాజ్ఞాపించారు. ఆపని తొందరగా పూర్తిచేసి, ఇవి తత్త్వ గ్రంథములే అని గురువుచేత మన్నించబడ్డారు సురేశ్వరులు.

పద్మపాదులు సూత్రభాష్యానికి టీక వ్రాసారు. 'పంచపాదిక' 'వృత్త' అని వాటికి నామకరణం చేసారు గురుదేవులు పరిశీలించారు. పంచపాదిక శాశ్వత కీర్తిని పొందుతుందని అనుగ్రహించారు. హస్తామలక, తోటకాచార్యు లిద్దరును గుర్వాజ్ఞతో అద్వైత ప్రచారానుకూలగ్రంథద్వయం రచించి గురుపాదకలకు సమర్పించారు. సురేశ్వరుల

భవిష్యజ్జన్మ :

ఒకనాడు శంకరులు సురేశ్వరులను సన్నిధికి పిలిచి ఆదరించి అన్నారు. 'నాయనా! నీవు వచ్చే జన్మలో భారతదేశంలోనే జన్మిస్తావు. అప్పటి నీపేరు 'వాచస్పతి'. భామతీ వ్యాఖ్యానం అనే పేరుతో బ్రహ్మసూత్రభాష్యానికి వార్తిక గ్రంథం వ్రాస్తావు. అది జగత్ప్రఖ్యాతి పొందగలదు. వేదాంతులు ఆ గ్రంథాన్ని విధిగా ఆచరిస్తారు. నీ కోరిక ఇప్పటిది అప్పుడు అలా నెరవేరుతుందన్నారు. ఈ సత్యవాక్యాలు స్వామి వారు పలుకునప్పటి గ్రహ స్థితిని బట్టి చెప్పినవి-

పద్మపాదుని తీర్థయాత్రలు

గురువు అనుమతి లేనిదే శిష్యుడేపనీ చేయరాదు. అందువల్ల ఆచార్య స్వామిని దర్శించి, విషయం విన్నవించి అంగీకారం కోసం ఆగి వున్నాడు పద్మపాదుడు. నాయనా! పద్మపాదా! గురుసేవకు మించిన యాత్ర ఏమున్నది. పాదచారివై బాధలుపడవలెను గదా! ఏకాకిగా వెళ్ళేటప్పుడు వచ్చే కష్టాలు ఎవరు తీరుస్తారు? అనుష్ఠానానికి సమయ భంగం ఔను గదా! అన్నారు గురుదేవులు. సన్యాసికి పాదయాత్ర అత్యంతావశ్యకం. కష్టనిష్ఠురాలను కాదని తాను ఏకాకికావలెననేది సన్యాసికి పరమధర్మం. పుణ్యం- పురుషార్థం కలిసివచ్చే ఈ నాప్రయత్నానికి గురుబలం (ఆశీర్వాదం) చాలును. మహాత్మా! అన్నాడు పద్మపాదుడు. శిష్యుని విశ్వప్రయత్నం గురుస్వామికి అవగతమయింది. తథాస్తన్నారు. వెంటనే దైవభక్తితో యాత్రలు చెయ్యి. నలువురు పొయ్యే సులువైన దారిలో వెళ్ళుమన్నారు. నా హృదయంలో తమను సర్వదా స్మరిస్తు నడుస్తానన్నాడు పద్మపాదుడు. పరాన్నం, పరద్రవ్యం, కనీసం పరజలం స్వీకరించకు. సన్యాసులు కనిపిస్తే సాష్టాంగం చెయ్యి. వెర్రిగా ఎవరినీ నమ్మకు. దొంగ సన్యాసులు నిన్ను దోచుకుంటారు. 'శుభస్య శీఘ్రం. శుభం భూయాత్' అన్నారు ఆచార్య వర్యులు. బయలుదేరాడు పద్మపాదుడు గురుపాదాభివందనం ఆచరించి, గురుస్మరణతో ముందుకు నడుస్తునుండె.

ఆర్యాంబా శంకరుల ఆఖరి కలయిక

ఆర్యాంబకు వృద్ధాప్యం దాపురించింది. ఆ సర్పం ఎప్పుడో గుటుక్కున మింగుతుంది. అది ఆమెకు తెలుసు. 'నాయనా! వస్తావా? వస్తున్నావా? అని పలువరిస్తున్నది. అంతకు మించి మరేమీ లేదు. వినిపించింది విశ్వజ్ఞానికి. నిద్రలేదు రాత్రంతా వేకువనే బయలు దేరేరు వేరే ఆలోచన లేదు. అంతా అమ్మే. అది మనకు తరగతి సొమ్మే అనుకుంటూ క్షణంలో శృంగేరి నుండి కాలడికి యోగమార్గంలో చేరారు. తల్లికి మగత నిద్రలో తెలిసింది. మా బాబు వస్తాడనుకొంది. మంచం వద్ద నిలబడి మాతా! 'అహంభో అభివాదయే' అంటూ సాష్టాంగం చేసారు. లేని ఓపిక తెచ్చుకుని లేవదీసింది బిడ్డను ఆర్యాంబ. తండ్రీ! చెప్పినమాట వినని యీ శరీరంతో పనేమి నాకు. దహనమయ్యేది దేహం! శిథిలమయింది శరీరం. నా శరీరం నివాసగృహంకాదు శౌరికి. ఇక దీనిని సంస్కరించు సాగనంపు అంటూ

కన్నీటి చుక్కలు రెండు విడిచింది. (నేనును - గురుశ్రీ) అంత్యానికి హరి నామస్మరణం-ఆ స్వామిని చూపించవా! అంటూ ఆక్రోశించింది. (నా కడుపులో దుఃఖతరంగాలు-గురుశ్రీ) "అనాద్యంతమాద్యం-శివేశాన తత్పూరుషా ఘోరవామ" అంటూ స్తుతించారు. మహేశ్వరుడు సపరివారంగా ఆర్యాంబకు దర్శనం ఇచ్చాడు. నాయనా! వీళ్లదోలా వున్నారు. నేననుకున్న వాళ్ళు కాదన్నది తల్లి బిడ్డతో. "శ్రియాశ్లిష్టో విష్ణుః గదీ శంఖీ చక్రీ వనమాలీ హరిః ధ్యేయః" అంటూ స్తుతించాడు శంకరుడు.

శంకరుడు శంకరుడు హరిని హరిని స్తుతించినట్లున్న దక్షరాలా ఆ స్తోత్రం పాలసంద్రంలో శేషపాన్పుపై పవళించిన పద్మనాభుడు సాక్షాత్కరించాడు. ఎట్టఎదుట. సంతృప్తాహం అందామె. ఇదిగో ఏం చేసుకుంటావో నాయనా తీసుకో నాశరీరం అంది. ఒకకాంతిపుంజం ఆకాశంలో నిలబడింది. నీశరీరం నుండితీసి నా ఈశరీరాన్ని నాకు నీవిచ్చావు తల్లీ! అర్హరీతిని అర్చిస్తానన్నారు అప్రయత్నంగా శంకరులు. ఆకాశంలో అద్భుతం దివ్యవిమానం. ఆర్యాంబతేజో శరీరాన్ని అలంకరించి అల వైకుంఠపురానికి అట్టే చేర్చింది. (నా రామలక్ష్మికోసం 2 సార్లు పూలవిమానం వచ్చింది - గురుశ్రీ) శంకరులు సంకల్పసిద్ధులు.

ఆర్యాంబ అంత్యేష్టి ఆచరించిన శంకరులు

తల్లిరుణం తీర్చుకోవాలి. కర్మకాండ చెయ్యాలి. జ్ఞాతులు వచ్చారు. శంకరా! నీవు సన్యాసివి. నీకు కర్మార్హత లేదన్నారు. దహనం ఆపమన్నారు. నేను నాతల్లికి వాగ్దానంచేసేను. అదినెరవేరుస్తానన్నారాయన. మా సహకారం నీకుండదని వారు ఎవరిదారిన వారు వెళ్ళేరు. తన దొడ్డిలో చితిపేర్చి తల్లికుడిభుజం మధించి అగ్నిని సృష్టించి అమ్మకు అగ్నిసంస్కారం కావించారు. అది ఆచారంగా తరువాతి వారు తమ దొడ్డిలోనే శవదహనాలు కావిస్తున్నారు. ఇది ఒకందుకు మంచి దయింది. శవాన్ని చాలా దూరం మోసే శ్రమ వారికి తప్పింది. అంతా ఆచార్యుల వారి జగదుపకార బుద్ధియై యుండె. తనకు సహకరించని విప్రులకు తాను చేసిన సత్కార్య సహాయము సహాయపడినది. అట్టివారే మహాత్ములనబడుదురు.

'పద్మపాదుల తీర్థయాత్రలు

శ్రీకాళహస్తి, కంచి, పుండరీక క్షేత్రము, శివగంగ మొ. క్షేత్రాలు దర్శించేరాయన. కావేరీ తీరంలో రంగనాథ స్వామిని సేవించారు. దక్షిణంగా

ప్రయాణంచేసారు. తమ మేనమామ గ్రామం చేరారు. అక్కడి బంధు
మిత్రులు, మేనమామ ఆయనకు స్వాగతం పలికారు. వారికి ధర్మోపన్యాసం
గావించారు. అందరు ఆనందించి స్వామిని పూజించి ఆతిథ్యం ఇచ్చారు.
నారాయణ స్మరణలతో వారికి ఆశీస్సులందజేసేరాయన. తాను వ్రాసిన
'టీకా గ్రంథాన్ని మేనమామ యింట భద్రపరిచారు. అద్వైత ప్రతిపాదితమైన
శంకరభాష్యానికి పద్మపాదులు వ్రాసిన టీకాగ్రంథము కర్మ, మీమాంసా
మతములను ఖండిస్తున్నది. కానిపద్మపాదుని ప్రజ్ఞాపాటవాలు ఈ గ్రంథంలో
ప్రస్ఫుటంగా ప్రతిబింబిస్తున్నవి. కపటప్రేమ నటిస్తున్న మేనమామ ఈ
గ్రంథాన్ని నాశనం చేయాలని మనస్సులో అనుకున్నాడు. బహుభద్రంగా
దానిని దాచివుంచుతానని పద్మపాదునకు చెప్పి గ్రంథం కళ్లకద్దుకొని
గైకొన్నాడు. ఇదంతా నిజమని భావించిన పద్మపాదులు ముందుకు నడిచారు.

మార్గమధ్యంలోని పుణ్యక్షేత్రాలను దర్శిస్తూ కొన్నాళ్ళకు రామేశ్వరం
చేరుకున్నారు. సేతువు, దర్భశయనం, రామేశ్వరాలయం, గంధమాదనం,
మొ. దర్శించారు. శిష్యులకు వాటి పూర్వగాథలు వినిపించారు. ధర్మ
ప్రచారంచేస్తూ తిరుగు ముఖం పట్టేరు. మేనమామ యింటికి వచ్చారు.
టీకాగ్రంథం గురించి ప్రశ్నించారు. అది నాయింటితోబాటు అగ్నికి ఆహుతి
అయిపోయింది. అంటూ మొసలి కన్నీరు కార్చాడు మేనమామ. అంతా
దైవనిర్ణయం. మళ్ళీ వ్రాస్తానులే అన్నారు పద్మపాదులు. ఆ మాట వినగానే
మేనమామ గుండెల్లో నిప్పురగులు కొంది. ఒకటేమంట. అసూయ. ఈ
రోగానికి మందులేదు. సరేలేచూద్దాం అనుకున్నాడు, మనసులో పద్మపాదుడు
గ్రంథం యథాతథంగా వ్రాస్తున్నారు. ఆయనను భిక్షావందనానికి పిలిచాడు
మేనమామ. భిక్షాస్వీకరణం అయింది మొదలు మతిస్థిమితంలేదు పద్మపాదు
లకు, మతిమరుపు వచ్చేసింది. గ్రంథరచన ఆగిపోయింది. ఆ నోట ఆనోట
విని కేరళలోవున్న గురుదేవులను దర్శించి తరించానని సంతోషించేడాయన.
కాలడిలోవున్న స్వామికి తన యాత్రా చరిత్ర టీకాగ్రంథం దహనం అగుట,
మొ. విషయాలు విన్నవించారు. దుఃఖించారు. ఇదంతా నాపాపం. గ్రంథం
దగ్ధమయింది స్వామీ అంటూ గురుపాద పద్మాలనంటి, కన్నీటితో అభిషేకిం
చారు వాటిని. జాలిపడ్డారు స్వామి. లే పద్మపాదా! వ్రాసుకో అని పంచపాదిక
(టీకాగ్రంథం) ఆమూలాగ్రం వినిపించారు. చెప్పడం, వ్రాయడం పూర్తి
అయ్యింది. ఇరువురు సంతోష భరితులయిరి. ఈ మహాత్మార్యం ఎవరికి

సాధ్యం అంటూప్రజలు ప్రశంసిస్తుండగా రాజశేఖర మహారాజుకు తెలిసింది.
తాను పూర్వం శంకరులకు వినిపించిన తన నాటకత్రయం-అగ్నికి ఆహుతి
అయింది. స్వామిని దర్శించాలి అనుకొని కాలడికి వచ్చి చేతులు జోడించి,
స్వామిని దర్శించి చేతులు కట్టుకొని, బిక్కమొగంవేసి విషయం విన్నవిం
చారు. రాజా! చింతించకు. వ్రాసుకో అంటూ నాటకత్రయం యథాతథకంగా
వినిపించారు.రాజు ఆశ్చర్యచకితుడయ్యాడు. పాదదాసుడయ్యాడు. నాటక
త్రయం వ్రాసుకున్నాడు. కన్నులకద్దుకున్నాడు. నన్ను శాసించు స్వామి
అన్నారు.ధర్మంగా రాజ్యం పాలించుమన్నారు ఆచార్యస్వామి. సెలవ్ అన్నాడు
రాజు.నిజనివాసం చేరాడు. ఆచార్యస్వామి పద్మపాదాది శిష్యులతో బయలు
దేరారు.

రామేశ్వర యాత్ర

శిష్యులు స్వామిని అనుసరించారు. సుధన్వమహారాజు సపరివారుడై
వెంటనంటి వచ్చాడు. చిద్విలాస, బుద్ధి, వృద్ధ, భానుమరీచి మొ. వేలాది
శిష్యులు జేజే అంటూ, యాత్రలు చేస్తు మార్గమధ్యంలో 'మధ్యార్జునక్షేత్రం
జేరుకున్నారు. మధ్వులు స్వామిలో వాదప్రతివాదాలు చేసారు. క్రమబద్ధమైన
వాదంలో వారిని ఓడించారు స్వామి. వారు తలలు వంచారు. జాలికలిగింది
స్వామీకి. మధార్జునేశ్వరుని ప్రార్థించారు. ఏదినిజం? సాక్ష్యంచెప్పు సర్వాంత
ర్యామి అన్నారు. లింగం నుంచి కాంతులు ఉదయించినై, అభయ హస్తం
వారికి అగుపించె. అద్వైతమే సత్యం అనే వాక్యం మూడు పర్యాయాలు
వినిపించె. ఈ సాక్ష్యం కనివిని ఎరగం 'నభూతో నభవిష్యతి' అంటూ
నోళ్ళు వెళ్ళబెట్టేరందరు. తమ తలలు శంకరుల పాదములందుంచారు.

రామేశ్వరంలో శాక్తేయులు

భవానీ దీక్షాపరులు. అమ్మవారి పాదములను మెడలలో ధరిస్తారు.
తల్లిలేనిదే బిడ్డలేడు. శక్తిలేనిదే జగము లేదు. అమ్మవారు స్వాధీనభర్తృక.
(శివుడు ఆతల్లికి లొంగిపోయారు) ఇలా వాదించారు వారు. అంతా నిజమే.
'తన్మేమనశ్శివసంకల్పమస్తు' అనుకోండి. లోకం శుద్ధమాయావిలాసం.
మాయాను జయిస్తే యింకేం కావాలి. సోహం భావం పూజకు ముఖ్యం.
ఆమె-శివుడు, శివుడు-జీవుడు, జీవుడు-ఆత్మ, ఆత్మ-పరమాత్మ, ఇవి రెండు
రెండు. వీటికి అభేదం. ఇదే అద్వైతం అన్నరాయన. ఔనన్నారు భవానీలు.
ఆగిపోయిందివాదన. అందరు శంకర శిష్యులయ్యారు. ఇదే విధంగా లక్ష్మీ

ఉపాసకులు, ధనమూలం ఇదం జగత్తన్నారు. జగత్తు మిథ్య, ఎప్పటికేనా అది నశించేదే. దానితోపాటు ధనమున్ను. ధనం-సంపాదన రక్షణ, వినాశన లక్షణాలు గలది. దుఃఖత్రయం ధనాన్ని ఆశ్రయించి ఉంటుంది. లోకంతో బాటు నశిస్తుంది. స్త్రీ చిత్తం వంటిదే ధనం దుఃఖత్రయాతీతవస్తువు వేరే ఒకటి వున్నది. అదే పరమాత్మ. ఆత్మ నెరిగినవాడు పరమాత్మకాగలడు. దుఃఖవిముక్తినొంది మోక్షం పొందుతాడు. ఇదే అద్వైతసారం అన్నారాయన. వారు మౌనం వహించారు. శిష్యులుగా మారేరు. తరువాత సరస్వతీ ఉపాసకులు వాదించవచ్చిరి. వారన్నారు స్వామీ! మేము మీరు శారదనే - అంటే సరస్వతినే ఉపాసిస్తున్నాం. ఏమంటారు? అంటే విని నిజమే మీ శారద విగ్రహరూప నా శారద నిగ్రహరూప. ఆమె వాణి అనగా వాక్కు. అదే వేదం వేదోఖిలోధర్మమూలం. అన్ని ధర్మాలు అందులోనివే. వేద ధర్మం తెలిసిన వాడువేది అంటే దేనిని తెలియాలో దానిని తెలిసినవాడు. అతడే జ్ఞాని, విజ్ఞాని, సుజ్ఞాని, ఆత్మజ్ఞాని కాగలడు. జ్ఞాన దేవతు కైవల్యం, కైవల్యం తరువాత మిగిలేదేమీ లేదు. అన్నారాయన అంగీకరించారు వారు. శిష్యులయ్యారు. ఆ తరువాత వామాచారులు వచ్చారు. మద్యమాంసాలతో దేవతను తృప్తిపరుస్తాం. అవి ప్రసాదంగా స్వీకరిస్తాం. ఉపాసనాపరులం. భృగు మహర్షి అడుగుజాడలలో నడుస్తాం అంటూ మత్తెక్కి మాటలేవాళ్లను చూచేరాయన. నాయనలారా! మీది బ్రాహ్మణ ధర్మం కాదు. అందరూ ఆదిశక్తినే ఉపాసిస్తున్నారు. మీరుకాని మీ రక్తాలు వేరు. ఒకరి రక్తం ఒకొరికి సరిపడదు. జీవహింస మహాపాపం. మీ బిడ్డలలో ఒకరిని అమ్మవారికి బలియిచ్చి ఆ మాంసం తినగలరా? బిడ్డలందరు ఒకటే కదా! అమ్మవారు జీవులందరినీ తన బిడ్డలవలె కాపాడదా! అందరూ ఆమె బిడ్డలే కదా! తల్లి తన కడుపును నింపుకోవడం కోసం తన బిడ్డలనే చంపమంటుందా? మీ మూర్ఖత్వం విడవండి. అమ్మకు-జీవులకు అభేదం. ఇదే అద్వైతం అనగానే వామాచారపరులు అమ్మ స్త్రీ రూపం ఆమెను ఆమె కిష్టమైన వస్తువులు సమర్పించి అర్చిస్తాం అన్నారు. అయితే మీ యింట్లో అమ్మ, చెల్లి, కోడలు, కూతురు అందరును స్త్రీలేకదా. అందరినీ సమానంగా భావించగలరా! అది మీ చేత కానపుడు పరస్త్రీలను భార్యనుగా భావించవచ్చా? చెప్పమన్నారు శంకరులు. అదెలాసాధ్యం అన్నారు వారు. అయితే సాధ్యం కాని వస్తువును సుసాధ్యం చేసుకునే ప్రయత్నం గల మీరు మీ ప్రయత్నం జ్ఞాన సాధనకు

వినియోగించండి. జ్ఞానాదేవతు కైవల్యం అన్నారు. మరొక మాట రాలేదు వామాచారులకు. శంకర శిష్యగణంలో కలిసిపోయారు వాచారులందరును.

శంకరాచార్య స్వామీ రామేశ్వరయాత్ర చేస్తూ కంచి చేరారు. అక్కడ శ్రీరామ ప్రతిష్ఠితుడైన రామేశ్వరుని దర్శించి అభిషేకం చేసారు. అక్కడ వున్న వీరశైవులు మెడలో లింగం, శిరమున శూలం ధరించి, ఫాలభాగం, వక్షస్థలం, నాభి, బాహువులయందు కాల్చిన శూల డమరుకాల చిహ్నాలు కలిగి, వీరశైవులు, పాశుపతులు అనబడుతూ స్వామితో వాదానికి వచ్చారు. మీరుకూడ మాచిహ్నాలు ధరించండి. కైలాస ప్రాప్తి అవుతుందన్నారు. కేవలం చిహ్నాల వల్లే కైలాస ప్రాప్తి అయితే వేదాలు, మంత్రాలు దేనికి? పశువులకు కూడా ఈ చిహ్నాలు తగిలిస్తే కైలాసమే గదా! సృష్టిలో అన్ని ప్రాణులకు ఈ చిహ్నాలు తగిలించండి. అందరూ కైలాసానికి పోతారు. ఇక సృష్టి కించిత్తు కూడ మిగలదు. మీరు చిహ్నాలతో శరీరం కాల్చుకున్నారు. అట్టివాళ్ళను చూస్తే కట్టుబట్టలతో స్నానం చెయ్యాలి. వేదాలు వల్లించండి. కర్మలు ఆచరించండి. భక్తిజ్ఞానవైరాగ్యాలు కలిగితేనే కైలాసం అన్నరాచార్యుల వారు. ఇలా బోధించిన స్వామి వచనాలు వాళ్ళను మార్చివైచినై. పాశుపతులు అద్వైతులుగా మారి శంకరులశిష్యులయ్యారు.

తదనంతరం అనంతశయన క్షేత్రంలో విష్ణుశర్మ అనే విష్ణు భక్తుడు. తనవారిలో ఆరువిధాలుగా మారిన, వివిధ ఆచార వ్యవహారాలు గల అనేక వైష్ణవులతో స్వామిని దర్శించి వాదానికి ఉపక్రమించాడు. కర్మలే మాకు ప్రాధాన్యం. అన్నికర్మల ఫలంవిష్ణుపాదారాధనమే. వేరేయికయేమీ లేదన్నాడు. మరి వేద విహితకర్మల మాటేమిటీ. అన్ని ధర్మాలకు వేదమే మూలం కదా! అవికాదని మేమేదో చేస్తున్నామంటూ తెలిసీ తెలియని విధంగా వ్యవహరిస్తే అదిమూర్ఖత్వంఅవదా! అద్వైత భక్తి అందరికిని అత్యంతావశ్యకం కాదా! నిష్కామకర్మలు-బ్రహ్మార్పణ బుద్ధితో ఆచరించండి. అంటూ పంచాయతనపూజ వారికి ఉపదేశించారు. శివుడు, విష్ణువు, సూర్యుడు, పార్వతి, గణపతి అనే దేవతల శిలాసమూహమే పంచాయతనం. ఇది నిరాకారం. నిర్గుణం, నిరంజనం, నిశ్చలం, నిర్వికారం అంటూ స్వామి వారికి పంచాయతన దీక్షననుగ్రహించారు. అందరు భక్తి తత్పరులైస్వామి ఆజ్ఞ శిరసావహించారు. ఇంకను భాగవతులు, శారంగపాణి యను వైష్ణవుడు, పాంచరాత్రులు, వ్యాసదాసుడనే వైఖానస ప్రముఖుడు, వైష్ణవ మతాంతర్గత కర్మహీన శాఖీయులు, మొ. వారనేకమంది అద్వైతులయ్యారు.

అనంతశయన క్షేత్రం నుండి సుబ్రహ్మణ్య క్షేత్రానికి చేరుకున్నారు స్వామి. హిరణ్యగర్భమతస్థులు, అగ్నిదేవోపాసకులు, సౌరమతస్థులు, అందరును అద్వైతులయ్యారు. గణవరపురం చేరారుస్వామి. గణపతి మతస్థులు, హరిద్ర, ఉచ్ఛిష్ఠ,నవీన,స్వర్ణ, సంతాన అనబడే అనేక శాఖల వారు శంకరుల తార్కిక, మీమాంసా వాదపటిమలకు విస్తుపోయి దాసులయ్యారు. గణవరపురం నుంచి కాంచీపురం చేరారు స్వామి. సప్తమోక్షపురాలలో ఇది ఒకటి. ఇక్కడ తాంత్రికవిద్యలు,వామాచారంతాండవిస్తున్నవి.ప్రజలు భయకంపితులగు తుండ్రి, చూచారు స్వామి. ముందు ప్రజల భయం పోగొట్టాలి. భక్తులను చేరదీశారు. దివ్యసుందర శిల్పసంశోభిత దేవాలయం నిర్మింపజేసారు. అందులో కామాక్షిని ప్రతిష్ఠింపజేసారు. దక్షిణాచారపద్ధతిని అర్చనాదికాలను ఏర్పాటుచేసారు. అమ్మపిలిస్తే పలికేలా ఉన్నది. భక్తుల భయం పటాపంచ లయింది. తరువాత శివాలయం - లింగప్రతిష్ఠ జరిపించారు. శివకంచి యని దానికి నామకరణం చేసారు. వరదరాజస్వామి వారిని ఆశ్రయించి విష్ణు కంచి అనే పట్టణం నిర్మింపజేసారు. శైవవైష్ణవ భక్తులు ఐకమత్యంతో వారివారి దేవతలను పూజించేలా ప్రబోధం చేసారు. అక్కడ ఒక నెల రోజులున్నారు. తరువాత తామ్రపర్ణీనదీతీరం చేరుకున్నారు. అక్కడి వారికి జ్ఞానోపదేశం చేసారు. ఎన్నాళ్ల నుండో వారిలో పాతుకుపోయిన భేదబుద్ధి స్వామివచనామృతపానంతో పటాపంచలయింది. అందరూ అద్వైతు లయ్యారు. శిష్యగణం అపరిమితం అయింది ఆచార్యుల వారికి.

ఆచార్యుల ఆంధ్రదేశ సంచారము

ఆంధ్రదేశంసమస్యాత్మకమైనది కాదు. ఇక్కడ అద్వైతాన్ని నొక్కి చెప్పనవ సరంలేదు. మతాలను సరిదిద్దవలసిన అవసరం అంతకంటే లేదు. దివ్యక్షేత్ర దర్శనం ముఖ్యం అనుకుంటూ స్వామి శిష్యగణంతో బయలుదేరి అడుగు పెట్టేరు అందరికీ ఆనందం కలిగిస్తూ ఆంధ్రంలో. కవులు, పండితులు, వేదాంతులు, విజ్ఞానులు, స్వామిని దర్శించారు. కేవలం శంకరావతారమే. అందులకే గోవింద భగవత్పాదుల వారు శంకరులకు క్రమసన్న్యాసం ఇచ్చి కూడా నామకరణం నాటి నామమే అనుకుంటూ ఆనందించారు. భక్తి ప్రపత్తులతో స్వాగత సత్కారాలందించారు. దీక్షానామంగా (శంకర) అని స్థిరపరిచారు. స్వామి వేంకటేశ్వరస్వామిని దర్శించి, నమస్కరించి, పూజించి, అనుగ్రహంపొంది విదర్భరాజధానీ నగరానికి ప్రయాణమయ్యారు.

మార్గంలో శిష్యులకు అనేక పుణ్య కథలు వినిపిస్తూ, సందర్భవశాత్తు కలి దోషాలను కాలరాసే నలదమయంతుల కథ వినిపించారు. విదర్భరాజు క్రథకేశ్వరులు స్వామిరాకకు పరమానందభరితులై సపరివారంగా స్వాగత మొసగి, సగౌరవంగా రాజధానిలో విడిదిచేయించారు. భక్తిశ్రద్ధలతో స్వామిని పూజించారు. అనేకమంది భక్తులకు దివ్యదర్శనం లభించింది. భైరవ తంత్ర జ్ఞులు కూడావచ్చారు. వారికి పద్మపాద, మొ.వారు తత్త్వరహస్యం తెలిపి అద్వైతులుగా మార్చేరు వారిని, శంకరులు అనుగ్రహసంభాషణం చేసేవారు. మహోపన్యాసాలిచ్చేవారు.

కొన్నాళ్ల తరువాతశంకరులు కర్ణాటక దేశానికి వెళ్లాలనుకున్నారు. అక్కడ కాపాలిక మతం మర్రి చెట్టులా వేళ్లు, ఊడలు నేలలో పాతుకొని పోయి పరమత తుపానులను పట్టించుకొనకున్నది. ఈ విషయం తెలిసిన స్వామి తప్పక కర్నాటకంవెళ్ళి ఆ మతదౌష్ట్యం నివారించాలనే స్థిర నిశ్చయానికి వచ్చారు. ఇదితెలిసిన మహారాజు స్వామిని దర్శించి - స్వామీ! మీరు కర్నాటకను దర్శించవద్దు. అక్కడ కాపాలిక పిశాచం కరాళనృత్యం చేస్తున్నది. దానిని బంధించడానికి ఎవరి శక్తియుక్తులు చాలకున్నవి అని విన్నవించారు. అప్పుడు స్వామిని వెన్నంటివచ్చే సుధన్వమహారాజు - స్వామి పాదసేవకు డను నేనుండగా కుతంత్రాలు, కుయుక్తులు సాగవు. పదండి యతిరాజా! అన్నారు. ఇద్దరు రాజులును స్వామి భక్తి పరాయణులే. చివరకు వారిద్దను ఏకమై స్వామిని సాగనంపినవారు అనుసరించిన వారలైరి.

కర్నాటకం - కాపాలికం

ఎక్కడచూచినా కాపాలిక మతమే. కాపాలికులే. లెక్కకు మిక్కిలిగా తైతక్క లాటలు. ప్రజలు భయభ్రాంతులై బిక్కు బిక్కుమంటూ మాటా మంతీ లేక వారి మధ్య మగ్గిపోతుండ్రి. కాపాలికులు తాంత్రికవిద్యలో మహా పండితులు. కాని వారి గురువు క్రకచుడు మాత్రం అనేకవిద్యలలో మహోద్దండ పండి తుడు. నిరంకుశుడు. స్వైరవిహారి, నిర్భయతాండవ నృత్యం వాని నిత్య కృత్యం. శిష్యులనోట శంకరులమాట విన్నాడు. క్రకచుడు. శవభస్మం శరీరం నిండా పూసుకుని, చేతులలో శూలం, మనిషిపుర్రె ధరించి వేలాది శిష్య కాపాలికులు క్రకచుని పాదాల చెంత వాలేరు. కొందరన్నారు. శంకరులను జయించడం కష్టం. వాదం కాదు. ఆయుధమే శరణ్యం. మన మత గ్రంథాలు ఆధారంగా మనల్ని జయిస్తాడాయన. అదే ఆయన ప్రత్యేకత. ఇలా చాలా

మంది ఓడిపోయేరాయన ముందు అంటూ తమ తమ అభిప్రాయాలు వెలిబుచ్చేరువాళ్ళు. ఒక కాపాలికుడన్నాడప్పుడు త్రిమూర్తుల కంటే అధికుడాయన. నేను చూచానాయన్ని. దివ్యతేజంతో వెలిగిపోతుంటాడు. దివ్య చక్షువుతోనే ఆయన్ను చూడగలం. అనగానే క్రకచుడు మండిపడి – అయితే మరీ సులువు. ఆయుధాలున్నాయిగా అన్నాడు. అదికాదు గురువరా! కాంచీపురంలో పదివేలమంది శిష్యులున్నారాయనకు. విదర్భరాజు ఆయనను మన వద్దకు రానీయలేదు. సుధన్వరాజు ఆయనకు అండగా ఆయన వెంట వచ్చాడు. ఏమోబాబూ! ఏమవుతుందో అనగా విని, నోరుముయ్యరా పిరికి పందా! నేనుండగా మీఅవసరం అణుమాత్రం అవసరంలేదన్నాడు క్రకచుడు. శంకరుని దర్శించాడు. నానా తిట్లు తిట్టేడు. మద్యమాంసాలతో మా భైరవుని పూజించు. మట్టిపాత్ర అవతలపారెయ్యి, సుధన్వుడు విన్నాడవి. ఈ తాగుబోతుని ఈడ్చుకుపొండి అన్నాడు. క్షణంలో ఆ పని కాస్తా అయింది. గండ్రగొడ్డలితో మిమ్మల్నందరినీ నరుకుతా అంటూ వూగిపోయేడు వాడు. కాపాలికులను శాసించాడు. వాళ్ళు క్షణంలో గండ్రగొడ్డళ్ళతో శంకర శిష్యులపై విరుచుకుపడ్డారు. వారందరు శంకరుని ఆశ్రయించారు. సుధన్వమహారాజు కాపాలికుల ఆయుధాలను ఖండించి వేసాడు. అంతట శాంతి. ఒక్క చుక్క కూడా రక్తం లేని యుద్ధభూమిని చూచి రాజు ఆశ్చర్యపోయాడు. క్రకచుడు కాలభైరవుని ప్రార్థించాడు. కపాలంలో కల్లుపోసి సగం తాగి, మిగిలినది భైరవ సమర్పణ చేసాడు. భైరవుడు ప్రత్యక్షమయ్యాడు. క్రకచా! శంకరులు నా అవతారం. నేను శంకర శరీరం నుండి వచ్చాను. (ఆ శంకరులు ఈ శంకరులుఒక్కరే) మేమంతా ఒకటే (అద్వైతం) నువ్వే వేరు నువ్వు ఎవరినీ ఏమి చేయలేవన్నారు. శంకరులు కాలభైరవుని స్తుతించారు. ఆయన నాట్యం చేసారు. ఆనందంతో అతిగా నవ్వి అన్నారు. శంకరా! నువ్వు నా శంకరుడవే. దుష్టమతాలను నిర్మూలించు. నీకు మా అండ ఎల్లప్పుడూ వుంటుందన్నారు. అదృశ్యుడయ్యేడాయన. ఈ అద్భుత ఆశ్చర్య సన్నివేశం అవలోకించిన కాపాలికులు నిరాయుధులై, మతాచార్యుని విడిచి పలాయనం చిత్తగించారు. రాజదూతలకాజ్ఞాపించారు స్వామి. కాపాలికులను రప్పించారు. వారికి పద్మపాదాదులచే ప్రాయశ్చిత్తం చేయించారు. పంచాయతన దీక్ష వారికి అనుగ్రహించారు.

క్రకచుడు తన పుట్టుపూర్వోత్తరాలు వినిపించేడు. మొదటిది – స్త్రీ పురుషులు స్వేచ్ఛగా విహరించవచ్చు. వీరి కలయిక ఆనందప్రదం. ఈ

స్వైరవిహారానికి విధి నిషేధాలు లేవు. ఆయన పేరు దీక్షితుడు. మా తండ్రి మద్యం అమ్ముతాడు. అతని కూతురు మా అమ్మ. ఇంత కంటే ఏం చెప్పాలి? మాతండ్రి వద్దకు జ్ఞానులువస్తారు. వాళ్లకు మద్యం వాసన అసహ్యం కాదు. నాకు, మా తండ్రికి మద్యం మహాప్రీతి. మాతండ్రి వద్దకు వచ్చే జ్ఞానులలో మీరొకరు. మీరు మమ్మల్ని పూజించండి అన్నాడు. వాడిని సంఘ బహిష్కృతిని చేయమని సుధన్వమహారాజును ఆజ్ఞాపించారు శంకరులు. శంకరుల ఆజ్ఞ వేదశాసనం. అదే రాజశాసనం అయింది. క్రకచుడు అడవుల పాలయ్యాడు.

చార్వాకవిజయం

చార్వాకులు శంకరులను దర్శించారు. కంటికి కనిపించేదే నమ్మాలి. కర్మలుచేస్తాం. తద్దినాలు పెడతాం. చచ్చినవాళ్ళు తిన్నారా? సుఖించేరా? అంతా డబ్బుకర్చు. ఇపుడు పొందిన సుఖమే సుఖం. అంతకు మించి ఏదీ లేదు. అన్నారువాళ్లు. వేదం ఏది చెప్పిందో అదే చేయాలి. పుణ్యలోకం పొందాలంటే పుత్రుడు పురుషునకు కర్మకాండచేయాలి. ఇది విధి తప్పదు. అనగా విని చార్వాకులు కర్మకాండను అంగీకరించారు.

ప్రాణులనే ఉపాసించేసౌ గతులు, యంత్రమంటే ఆధారంగా కాలజ్ఞానం తెలియజేసే క్షపణకులు. జినుడు మాత్రమే దేవుడు అనే జైనులు, అహింసయే పరమధర్మం అనే బౌద్ధులు క్రమంగా శంకరుల అద్వైత బోధ విని శిష్యులుగా మారిపోయారు. తరువాత శంకరులు కర్నాటక యాత్ర ముగించి అనుమల్ల పురంలో చేరారు.

మల్లారిపురం పూర్వనామం అను మల్లపురం. మల్ల అనేరాక్షసుని చంపి ప్రజలను రక్షించిన శంకరునకు మల్లారి అని పేరు. అరి అంటే శత్రువని అర్థం.మల్లపీడ తొలగిన తరువాత మల్లారి అనే పేరుతో శంకరుని అర్చిస్తున్నారు. అక్కడి ప్రజలు మల్లారివాహనం శునకం. శునకాలను కూడ వారు నిత్యం పరమభక్తితో పూజిస్తారు.(అంటే కాలభైరవ రూపంలో, శునక వాహనంపైవచ్చి మల్ల అనే రాక్షసుని చంపినవాడు శివుడు) శంకరులు వారిని జయించి అద్వైతులుగామార్చి, ప్రాయశ్చిత్తాలు అయిన తరువాత వారికి పంచాయతన పూజ నేర్పించారు. ఇరవై రోజులున్నారక్కడ.

మరుంధన నగరం స్వామిచేరుకున్నారు. అక్కడ ఆలయం లేదు. అక్కడ నివసించరాదు. వెంటనే విష్వక్సేనమందిరం నిర్మింపజేశారు. విష్వక్సేనుని

ప్రతిష్ఠించారు. గోపురం, మందిరం, జలాశయ నిర్మాణాలు పూర్తి అయినవి. వైఖానసులు స్వామి బోధలు విన్నారు. సోహం భావంతో పూజచేయండి శ్రీమన్నారాయణమూర్తిని అని శంకరులు వారికి ఉపదేశం, సందేశం, ఆదేశం ఇచ్చారు. మనోన్మనీముద్ర ధరించి యోగంలో చాలా కాలం అక్కడ వుండి జీవేశ్వర సంధానంతో ప్రజలను ఆశ్చర్యచకితులను చేసేరు. యోగ సమాధినుంచి స్వామి లేచే వరకు అనుగ్రహ సంభాషణ విని తరించాలనే కోరికతో అనేక మంది అశేష ప్రజానీకం అక్కడ వుండిపోయారు. వారికి అద్వైత తత్త్వంబోధ చేసేరు. వారందరు అద్వైతులయ్యారు.

మన్మథమతస్థులు స్వామిని కలిసారు. సుందరీ మణులతో కామక్రీడా సుఖం పొందడమే మోక్షం. అట్టి మహాసుఖం మన్మథుని వల్ల మనకు లభిస్తున్నది. కాబట్టి మా దేవుడు మన్మథుడు. ఆ దైవాన్నే మేము ఆరాధిస్తాం. మన్మథోత్సవంలో పాల్గొని తమరున్ను అత్యంత సౌఖ్యం పొందండి అన్నారు వాళ్లు. క్షణికసుఖం నరకహేతువు. శాశ్వత సౌఖ్యం యిచ్చేది జ్ఞానం. అది మోక్షహేతువు. ఇది వేద ధర్మం. అంటూ వారికి చెప్పి పంచాయతన పూజ వారికి అనుగ్రహించేరు ఆచార్యస్వామి. వారందరు స్వామి హితోపదేశం ప్రకారం నడుచుకొంటూ అద్వైత మతస్థులయ్యారు. తదనంతరం మాగధ పురం చేరుకున్నారు శంకరులు.

మాగధపురం స్వర్ణమయం. బంగరు భవనాలు. నవరత్న భరితాలు. అక్కడి జనం కుబేరోపాసకులు. వాళ్ళంతా వాళ్ళ సంపదలు చూచుకొని మురిసిపోతూ వుంటారు. మా దైవం కుబేరుడు. ఆయన దేవతలందరికీ ధనం ఇచ్చిన మహాసంపన్న పురుషుడు. 'ధన మూలం ఇదం జగత్' మీకు కావాలికదా స్వామీ ధనం. కుబేరుని సేవించేది యక్షిణి. మనం వీరిద్దరినీ సేవిస్తే సిరిసంపదలతో తులతూగగలం రండి రండి అన్నారు వారు ఆచార్యుల వారిని. విన్నారుస్వామి–నాయనలారా! ధనం సంపాదించడం కష్టం. దానిని రక్షించడం ఇంకా కష్టం. ధనంనాశనం అయినపుడు వచ్చే దుఃఖం అంతులేనిది పూర్వజన్మ పుణ్యం వల్ల ధనం లభిస్తుంది. 'త్యాగం చేయడమే ధన సంపాదనకు పరమార్థం. ధనం ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో ఎవరికీ తెలియదు. ఇది దుఃఖైక మూలం. అని వారికి చెప్పి శాశ్వతానందం కలిగించే భక్తి జ్ఞానవైరాగ్యాలతో మోక్షం పొందాలి. అదే ధనం అదే శాశ్వతం అన్నారాయన. అంగీకరించారు వారందరు. పంచాయతన దీక్ష పొందేరు వారందరు.

దేవేంద్ర భక్తులు ఆచార్యులను దర్శించారు. మేము దేవేంద్రుని సేవిస్తాము. ఆయన దేవతలందరికిని ప్రభువు అమృతం ఆయన ఆహారం, కల్పవృక్షం, కామధేనువు, చింతామణి, అప్సరసలు ఆయన సొత్తు. నిరంతర భోగపురుషుడు. భాగ్యశాలి మాదైవం ఆయన మాతోబాటు ఆయనను సేవించండి స్వామి అన్నారువారు. నాయనలారా! నూరుయజ్ఞాలు చేస్తే ఇంద్రుడవుతాడు. కాని వాని పదవి ఎప్పుడు వూడిపోతుందో వానికే తెలియదు. ఆ భయంతో ఆయనగారు ఎవరు తపస్సు చేస్తున్నా తన పదవికి ఎసరు పెడుతున్నారేమోననే అనుమానంతో వాళ్ళ తపోభంగం కావిస్తు వుంటాడు. ఇంద్రుని పుణ్యం ఈ కారణంగా నశిస్తూ వుంటుంది. రాక్షసుల భయం సరేసరి. నిద్రాహారాలు సహజంగాలేని తాను–కలవాట్లు పలుకుతూ వుంటాడు. ఏనుగు సింహకలలోకి వస్తుందేమోనన్న భయంతో అది సరిగా నిద్రపోదు. కన్నుమూసి వెంటనే తెరుస్తూ వుంటుంది. దినదినగండంగా రోజు గడుపుతూ 'క్షీణేపుణ్యేమర్త్యలోకం విశంతి' తన పుణ్యం క్షీణించగానే భూలోకంలో పుడతాడు మీఇంద్రుడు. ఈయనను పూజించిన వారు కూడా ఇదే విధంగా 'పునరపిజననం–పునరపి మరణం' పుడుతూ చస్తూ వుంటారు. శాశ్వతత్వం అనుగ్రహించే పరమాత్మ తత్త్వం తెలుసుకునే ప్రయత్నం చెయ్యండి. దానికి భక్తి జ్ఞానవైరాగ్యాలే మూలం.

యమభక్తులు వచ్చి తమ మతాన్ని పొగుడుకున్నారు. నచికేతునకు మీ యముడు నమస్కరించాడు. అతనికి వరాలిచ్చాడు. మార్కండేయుడు, అజామిళుడు సుందరుడు, మొ.వారు యముని స్వాతంత్ర్యాన్ని నియంత్రించలేదా! పరమాత్మకు యముడుదాసుడు అన్నారు శంకరులు. వరుణ,భూమి, వాయు, తీర్థమతస్థులు వచ్చారు. ఇవన్నీపంచభూతాలు. పరబ్రహ్మ శాసనంతో ఇవి మెలగాలి. ఇవి అస్వతంత్రలు అన్నారు శంకరులు. శూన్య(ఆకాశ) మతస్థులు మా మతమే గొప్పదంటూవచ్చారు. ఆకాశానికి కారణం బ్రహ్మ. ఖం అనగా బ్రహ్మ. అదే ఆకాశమయిందన్నారు స్వామి. వరాహమతస్థులు తగుదునమ్మా అంటూ సిద్ధమయ్యారు. వరాహ చిహ్నాలు (కోరలు మొ.) ధరించారు వారు. ఎముకలు ధరించేదెవరు? భూతవైద్యులు. మీది తాంత్రిక విద్య. దీని వల్ల జ్ఞానంరాదు. మోక్షానికి మీరుఅనర్హులు అన్నారు స్వామి. లోకసేవక మతస్థులు వచ్చారు. సమాజానికి సేవచేస్తేనే సద్గతి లభిస్తుంది అన్నారు వారు. ఇవి ఇష్టాపూర్తికర్మలు. వీటివల్ల స్వర్గప్రాప్తి మాత్రమే. తదనంతరం జన్మ తప్పదు.

మోక్షంపొందడానికి సహాయంచేసే జ్ఞానమే అన్నారు స్వామి. గుణోపాసకులు స్వామినిఎదుర్కొన్నారు. గుణములు మోక్షప్రదాలు కావు. నిర్గుణోపాసన వల్లనే మోక్షం లభిస్తుందన్నారు ఆచార్యులు. సాంఖ్యులు వాదనకు దిగేరు. అవ్యక్తం (ప్రధానం) ఇందుండి జగత్తు పుట్టింది. జగదుద్భవకారణమైన అవ్యక్తాన్ని మేము ఉపాసిస్తామన్నారు వారు. జగన్మిథ్య-అంటే అసత్యం. చివరకు నశించేది మీ అవ్యక్తం. శాశ్వతమైనది బ్రహ్మ పదార్థం అన్నారు శంకరులు. కపిలమతస్థులు కదలివచ్చి ఎదుర్కొన్నారు స్వామిని. కపిల మహర్షి మా గురుదేవులు. ఇంద్రియములను అరికట్టి ధ్యానయోగంతో సర్వాన్ని సాధిస్తాం అన్నారు వారు. ఇంద్రియ జయందుస్సాధ్యం. ఇక ధ్యానసంగతి వినండి. అందులో ఏకాగ్రత వుండదు. ఏకాగ్రత లేనిదే ముక్తిరాదు. అన్నారు. ఆచార్య శేఖరులు. భావాతీత ధ్యానం ఎవరి వల్లా కాదు అనే మాట విని వారు తలలు వంచారు.

ప్రయాగ నుండి వారణాసికి

కాశీచేరుకున్నారు శంకరులు. కాశీ కలకలలాడింది. అశేష ప్రజానీకం స్వామికి అభివాదం చేసి హారతులిచ్చారు. కర్మమతస్థులు మాత్రం అద్వైతాన్ని అంగీకరించలేదు. కర్మలే అన్నిటికీ మూలం కర్మ వలననే మోక్ష ప్రాప్తికూడా అంటూ చెప్పుకుపోతున్నారు. మీకర్మానుష్ఠానం కేవలం యాంత్రికం, తాంత్రికం కూడా. దేవతలంతా అనిత్యులు. కొన్నాళ్ళకెవరు వుండరు. అట్టి అల్పాయుష్కులను కర్మాచరణతో సంతుష్టి పరిచే మీరును వారివలెనే నశించడం తప్పదు. జ్ఞానమే మోక్షప్రదం అనివివరించి చెప్పి వారిని నిరుత్తరులను చేసారు శంకరులు. చంద్రమతస్థులు వచ్చారు. 'ఆహ్లాదనాత చంద్రః' ఆయనే మాదైవం అన్నారువారు. స్త్రీ కూడా ఆహ్లాదం ఇస్తుంది మనకు. అది మూడు రోజుల ముచ్చటే. జ్యోతిషంలో చంద్రుడు స్త్రీగ్రహం. వృద్ధిక్షయాలతో వేగిపోతూ వుంటాడాయన. ఆయన శాశ్వత బ్రహ్మం కాదు. మీరును అట్లే అస్తవ్యస్తంగా జీవితం గడపాలి. ఆలోచించండి అన్నారు ఆచార్యుల వారు. ఔను-కాదు అనలేక అలా మౌనం వహించారు వారు.

ఆరుమాసాల నుండి స్వామి ఆజ్ఞపై వారిని అనుసరించి వస్తున్న క్షపణకుడు కాలం కలిసి రానందుకు విసిగివేసారి కాలం గొప్పది స్వామి. చివరకు మీరున్ను కాలధర్మం చెందాలి కదా! అన్నాడు. కాలం కూడా పరబ్రహ్మ నుండియే పుట్టింది క్షపణకా! దానికీ స్థిరంలేదు. గతకాలం, వచ్చుకాలం

(భూత,భవిష్యత్) కాలగతి వక్రం. పరబ్రహ్మ మాత్రమే స్వాధీనకాలుడు. గ్రహించుమన్నారు. పరబ్రహ్మకు కాలం అధీనం కనుక పరబ్రహ్మ నాశ్రయించుమన్నారాయన. చిత్తం అన్నాడు క్షపణకుడు. పితృమతస్థులు వచ్చి పితృపూజ సర్వార్థదాయకం. మేము పితృదేవతలనే పూజిస్తాం. అదే మా వ్రతం అన్నారువారు. నిజమేమీరన్నది. మీ వంశవృద్ధికై వారి ఆశీర్వాదం పొందడానికి మాత్రమే మీపూజ పనికివస్తుంది. అది బ్రహ్మజ్ఞానం ప్రసాదించదు. 'ఇస్తినమ్మావాయినం-పుచ్చుకున్నానమ్మా వాయినం' వంటిదది. జ్ఞానమే బ్రహ్మ జ్ఞాన ప్రాప్తికి ఆధారం బ్రహ్మజ్ఞానమే ముక్తిదాయకం అన్నారు గురుదేవులు. గరుడ, శేషభక్తులు, నారాయణ మూర్తికి ప్రయాణ సుఖం, శయ్యాసుఖం, కలిగించే గరుడ, ఆదిశేషులను మేము దైవాలుగా నమ్మిపూజిస్తాం అన్నారు వారు. మీరు చెప్పిన రెండు సుఖాలు తాత్కాలికాలు. శాశ్వత సౌఖ్యం ప్రసాదించేది పరమాత్మ. ఆయనను నమ్మి మోక్షం పొందమన్నారు శంకరులు.వారు తమ ఆజ్ఞ అన్నారు వీరు. సిద్ధులు సిద్ధమయ్యారు. మణి, మంత్ర, ఔషధ సిద్ధులు పొందిన, సత్యనాథుడు మొ. మా గురువులు శ్రీశైలాది దివ్యక్షేత్రాలలో వున్నారు. అంజనాలు, యక్షిణీ విద్యలు మాసొత్తు అంటూ వారు మట్టిని బంగారం చేయడంవంటి విద్యలు ప్రదర్శించారు. తన యోగ శక్తితో వాటిని మాటుమాయం చేసేరు ఆచార్యులవారు. మీవిద్యలు ప్రజలను మభ్యపెట్టి ధనం సంపాదించడమే ప్రధానలక్ష్యంగా గలవి. మీదైహిక శక్తి సన్నగిల్లినపుడు మీ సిద్ధులు అబద్ధాలవుతవి. శాశ్వత మోక్షసిద్ధికి సిద్ధంకండి. అని వారిని హెచ్చరించారు స్వామి. తక్షణమే సిద్ధం సిద్ధం అన్నారు వారు.

గంధర్వోపాకులు వచ్చారు. విశ్వావసుగంధర్వుడు మా దైవం. వివాహం కాక కాల, వయో అతీత కన్యాబ్రహ్మచారులకు గృహస్థవరం ప్రసాదించేది మా గురుదేవులు. వారి మంత్రజపం మానవులకు మంగళప్రదం అన్నారు వారు. అంతానిజమే. మీరన్నది కేవలం ఐహికమార్గం. ఆముష్మికప్రదుడు కాదు మీదైవం. బ్రహ్మజ్ఞానం మోక్షప్రదం అన్నారు శంకరులు. అంగీకరించారు గంధర్వులు. భేతాళమతస్థులు స్వామిని ఢీకొన్నారు. భూతాలను ఉపాసిస్తాం. భేతాళుని తృప్తిపరుస్తాం అన్నారు వారు. లోకవశ్యం మానిత్య కృత్యం అనివారనగా విని తప్పటడుగులు వేయనంత వరకే మీ విద్యలు సత్ఫలదాయకాలు. తు.చ. తప్పినచో ఛూ ఛూ అంటారు ప్రజలు. మీ ప్రాణాలకే ముప్పు ఆపైని, తాత్కాలిక శ్రేయోదాయకాలు, ప్రాపంచిక సౌఖ్య ప్రదాలు, అగు మీ విద్యలకు తిలోదకాలిచ్చి బ్రహ్మవిద్యోపాసకులు కండి

అన్నారు గురువులు. గురువాక్యంతు కర్తవ్యం అని వారందరు అద్వైతులయ్యారు.

తదనంతరం పశ్చిమతీర ప్రాంతానికి పయనమై గోకర్ణక్షేత్రంలో పాదం మోపేరు. అక్కడ శివాలయంలో స్వామి వేదాంతోపన్యాసాలిస్తున్నారు. హరదత్తుడనే శివభక్తుడు. మహావిద్వాంసుడు, నీలకంఠాచార్యుని శిష్యుడు. స్వామి ఉపన్యాసాలు విన్నాడు. ఈ స్వామి కేవలం శంకరావతారం అని నిశ్చయించుకొని తనగురువు వద్దకువెళ్ళి విషయం వివరించి చెప్పారు. శంకరులను జయించాలనే తలంపుతో నీలకంఠాచార్యులు స్వామిని దర్శించి ఉపన్యాసం విన్నారు. వాదించాలనుకుంటున్నాడు. సురేశ్వరులు శంకరుల అనుమతితో వాదనకు సిద్ధమయ్యాడు. అది కనిపెట్టిన నీలకంఠుడన్నాడు. సురేశ్వరా! నీవు, నీభార్య (మండన మిశ్ర, ఉభయభారతి) శంకరుల చేతిలో ఓడిపొయ్యేరయ్యా. నేను నేరుగా నీగురువుతోనే వాదిస్తానన్నాడు. వాదం మొదలయింది. జీవేశ్వరులు, బింబ ప్రతిబింబాలు, సర్వజ్ఞత్వం–పరిమిత తత్వం తత్‌త్వమసి, ఇవన్నీ వేరువేరని, కాదని, ఔనని, బ్రహ్మసత్యం– జగన్మిథ్య అంటూ వాదించి వాదించి, ప్రజ్ఞావిహీనుడైన నీలకంఠుడు స్వామి ముందు మోకరిల్లాడు. శంకరా! నీవు సాక్షాత్తు శంకరుడవన్నాడు. నీలకంఠుని ఓటమి వార్తవిని ఆయన గురువు ఉదయనాచార్యుడు నిద్రాహారాలుమాని శల్యగత ప్రాణియైనాడు.

ద్వారకానగరానికి చేరారు శంకరులు. పాంచరాత్రులనబడే వైష్ణవులు దర్శించారు స్వామిని. పాంచరాత్రమంటే–జీవేశ్వరభేదం. జీవుల పరస్పర బేధం. జీవజడ భేదం, ఈశ్వర జడభేదం. జడజడ ములపరస్పర భేదం – అనేవి అయిదు. ఇవి పూర్తిగా తెలిసిన వారికే మోక్షం అంటారు వారు. పద్మపాదులు వీరితో వాదించి, వారిలోని జడత్వం తొలగించారు. స్వామి సంతోషించారు. ద్వారక నుండి ఉజ్జయిని చేరారు శంకరులు. వేలాది శిష్యులు వారిని అనుసరించారు. మహాకాళేశ్వరాలయంలో ప్రదేశించి ఆ స్వామిని అనేక ఆశు శ్లోకాలతో స్తుతించారు స్వామి. శంకరుల దర్శనానికి ఉజ్జయినీ వాసులందరును వచ్చారు. వేదాలకు వ్యాఖ్యానం వ్రాసిన మహా పండితుడైన భట్టభాస్కరుడు మాత్రం రాలేదు. పద్మపాదుని ద్వారా తమ రాకను తెలియజేశారు శంకరులు. పద్మపాదుని బలవంతంపై బయలు దేరారు భట్టభాస్కరులు. మీగురువు అజ్ఞాని, వాని వ్యాఖ్యానాలు వ్యతిరేక ర్థాలు గలవి. అంతా స్వకపోలకల్పన. పిచ్చివాగుడు. వెర్రిరాతలు అని

తిట్టుకుంటూ వచ్చాడు. పండితసభ నిండుగా ఆలయం కలకలలాడి పోయింది. యుక్తి ప్రయుక్తుల, ప్రమాణములతో వాదం సాగుతున్నది కర్మ సిద్ధాంతముతో భాస్కరులు, జ్ఞాన యోగముతో శంకరులు వాదప్రతివాదాలు సాగించారు. జీవేశ్వరులకు భేదంలేదు. అనేది సరికాదని సప్రమాణంగా వాదించారు భాస్కరులు. భేదం వున్నదంటూ ఉపమానాలు, తార్కాణాలు, దృష్టాంతాలు చూపించారు శంకరులు. 'జితోస్మి' (ఓడితిని)అన్నారు భాస్క రులు. శంకర శిష్యుడయ్యాడు. కామరూపదేశం చేరారు శంకరులు. అక్కడ అభినవ గుప్తుడు అనే మహాపండితుడు శంకరుని దర్శించి, ఆ దివ్యతేజం వల్ల కనులు మూసుకొనిపోగా, స్వామిని వాదంలో ఓడించలేమని తలచి, శిష్యులకు కనుమరుగై కుయుక్తితో స్వామిని వాదంలో ఓడించదలచి, కుట్ర పన్ని, సమయం వస్తుందిలే అనుకుంటూ స్వామివారి శిష్యగణంలోచేరి, కపటం, క్రూరత్వం, ఆయుధాలుగా ధరించి స్వామి వారిని ఆశ్రయించాడు. జగద్గురువు మిన్నకున్నారు.

స్వామికి భగంధర వ్యాధి

కొన్నాళ్ళకు శంకరులకు భగంధర వ్యాధిశోకింది. మర్మస్థానం నుండి రక్తస్రావం అపారంగా అవుతుండె. కాపీనాలు, శాఠీలు రక్తంలో తడిపి పోతుండె, తోటకాచార్యులు వాటిని ఉతికి శుభ్రం చేస్తుండిరి. శిష్యులు సకలోపచారాలు చేయుచుండిరి. వ్యాధి ఆరోజుకారోజు ముదిరిపోతుండె. శిష్యులు కన్నీరుమున్నీరై వ్యాధి నాశనకారణం ఆలోచించమని గురుదేవులను వేడుకున్నారు. ఆయన యోగం వీడుటలేదు. చివరకు 'ప్రారబ్ధంభోగతో నశ్యేత్' పూర్వకర్మ అనుభవించితీరాలి. అది అప్పుడు నశిస్తుందన్నారు. తశ్శాంతికి ఔషధం చెప్పబడిందికదా ఆయుర్వేదంలో. అదీ వేద వాక్యమే కదా! వైద్యులను రప్పిస్తామన్నారు. వ్యాధిని మధ్యలో చంపకండి. కర్మఫలం నశించగానే దానంతట అదే చస్తుంది అన్నారు వారు. శరీరం నీటి బుడగ. క్షణంలో పేలిపోతుంది. అని మిన్నకుండిరి.. శిష్యులకు ఎటూ పాలుపోలేదు. లోక క్షేమంకోసం, శిష్యరక్షణకోసం తమరు నిరోగులు కావాలి. మమ్మల్ని మన్నించండి అంటూ అశ్వనీ దేవతలవంటి వైద్యులను తీసుకువచ్చారు శిష్యులు. వారు స్వామిని పరీక్షించి అమృత గుళికలు ప్రయోగించారు. కాలం గడుస్తున్నది. రోగం పెరుగుతున్నది. ఎవరికీ ఏమీ పాలుపోలేదు. ఇదిరోగం కాదన్నారు వైద్యులు. పద్మపాదులు మరి మరి ఆలోచించారు.

గురువులు యోగ సమాధిలో మైమరచి పొయ్యేరాయె ఎలా? ఏం చేయాలి? ఇలా అనుకొంటూ పద్మపాదులు-ఎవడో పాపాత్ముడు ప్రయోగం చేసివుండాలి. ఇది నా నిశ్చితాభిప్రాయం. అనుకుంటూ తన మనస్సులో నరసింహ స్వామిని ప్రార్థించారు. నిజమే అని వినిపించింది. ఆయనకంతరాత్మలో ప్రయోగం మళ్ళీంచబడింది. అభినవగుప్తుని ఆవహించిందది. వాడు చచ్చాడు. స్వామి కోలుకున్నారు. వ్యాధి నిర్మూలనం అయింది. సంపూర్ణారోగ్యం సమకూరింది. పద్మపాదుడు నిజమైనశిష్యుడు. ఆయన కీర్తిచిరస్థాయి. ఇలా ప్రశంసించారందరును.

గౌడపాదులు, శంకరభగవత్పాదులను దర్శించ వచ్చారు. పరస్పరావలోకనం పరమహర్షదాయకం అయింది ఉభయత్ర. గౌడపాదు లకు శిష్యుని అవిరళ పరిశ్రమ పరమానందదాయకం అయింది. వరం అనుగ్రహిస్తామన్నారు. స్వస్వరూపానుసంధానమే నాకు తమరిచ్చే వరం అన్నారు శంకరులు. నారాయణ అంటూ అదృశ్యులయ్యారు గౌడపాదులు.

సర్వజ్ఞ పీఠం

కాశ్మీరంలోవున్నది సర్వజ్ఞపీఠం. దానిని అధిరోహించాలి. దానికి గల దక్షిణద్వారం తెరవాలి. అనుకొంటూ శిష్యగణంతో అటు కదిలారు శంకరులు. పీఠప్రదేశం చేరుకున్నారు. పరీక్ష మొదలయింది. కాణాదులు వచ్చారు. షడ్భావములను వివరించమన్నారు వారు. ద్రవ్య, గుణ, కర్మ, సామాన్య, విశేష, సమవాయం అన్నారు శంకరులు. మహా సూక్ష్మ అణువుత్పత్తి?-ద్విత్వసంఖ్య వలన సమాధానం నైయాయికులు ముక్తివిషయంలో - కణాద, గౌతమమునుల మతంలోగలభేదం? గుణ సంబంధం నశించాలి. గుణ సంబంధం నశించినా గాని అందులో జ్ఞానముండాలి.

సాంఖ్యుడు : శంకరాచార్య! మూల ప్రకృతి స్వతంత్రంగా జగత్కారణమా? పరమాత్మ నాశ్రయించియా?

అస్వతంత్రముగా జగత్కారణమది. పరబ్రహ్మమే సర్వకారణము.

బౌద్ధుడు :యతీశ్వరా! బాహ్యపదార్థాలెన్ని? వివరించు సౌతాంత్రకములా, వైభాషికములు అని అవి రెండు వాటికి - అనుమానం - ప్రత్యక్షం అనేవి ప్రమాణాలు.

మా విజ్ఞానానికి, వేదాంతుల విజ్ఞానానికి గల భేదం?

మీది క్షణికత్వం, బహుత్వం, వేదాంతులది ఏకత్వం, స్థిరత్వం.

జైనులు : అస్తికాయమనగానేమి? ప్రదేశముల యొక్క సమూహం, జీవాస్తి, పుద్గలాస్తి, అధర్మాస్తి, ధర్మాస్తి, ఆకాశాస్తి,

మా మతము శబ్ద స్వరూపము : ఆ శబ్దము ద్రవ్యమా? గుణమా?

గుణమే. ప్రళయం వచ్చినా గాని శబ్దాలు నశించవు. పరమాత్మ నిత్యం. ఇలా అన్నిమతాధిపతులుతో ప్రశ్నోత్తరాలు జరిగిన పిమ్మట నీఆత్మ పరిశుద్ధమైవుండాలి. అపుడే నీవు సర్వజ్ఞపీఠం అధిరోహించనర్హుడవు. అనే వాక్యాలు ఆకాశవాణి పలికింది. అర్థమయింది స్వామికి. తల్లీ! నేనీశరీరంతో ఏపాపం ఆచరించలేదన్నారాయన మరి పరకాయ ప్రవేశం సంగతి? అన్నది వాణి. అమ్మా! అపుడు ఆశరీరం నాదికాదు. అమరుక మహారాజుది. అపుడు నామనసు చలించలేదు. అన్నారాయన. సరేకానీ, అధిరోహించుమన్నది అంబ. (శారద) దేవదుంధుభులు మ్రోగె. దేవతలు పూలవానకురిపించారు. స్వామిశీర్షంపైన పండితుల వేదగానాలు, శిష్యుల జయజయధ్వానాలు భక్తుల నీరాజనాలు, సర్వజ్ఞపీఠారోహణం పూర్తి అయింది. సర్వజ్ఞ చక్రవర్తీ! జయహో అపరశంకరా! జయజయహో! సంమీంద్రా జయజయహో అని కీర్తించారందరు.

చతురామ్నాయమఠ స్థాపన

1. తూర్పున పూరీజగన్నాథం. 2. దక్షిణమున శృంగేరీ, 3. పశ్చిమమున ద్వారక, 4. ఉత్తరమున బదరీ అనే పీఠాలు స్థాపించారు. శంకరులు.

1. గోవర్ధనమఠం 2. శారదామఠం 3. కాళికామఠం 4. జ్యోతిర్మఠం అని వీటి నామధేయాలు - వీటిని శంకర పీఠాలంటారు.

1. ఓం ప్రజ్ఞానం బ్రహ్మ 2. ఓం అహం బ్రహ్మాస్మి 3. ఓం తత్త్వమసి, 4. అయమాత్మా బ్రహ్మ అనేవి వరుసగా వీటికి మహావాక్యాలు.

ఇవి - ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అధర్వణ వేదము అనే నాలుగు ఈమఠాలకు వర్తించేవి. ఈ వేదముల నుండియే మహావాక్యాలు గైకొనబడినవి.

గోత్రములు నాలుగు అవిగతము, కాశ్యప,భృగు,భూర్భువః అనేవి సంప్రదాయాలు నాలుగు. కీటవారము, భోగవారము, ఆనందవారము భూరివారము-భూతదయ, జీవులను విషయ వాంఛల నుండి నివారించుట, భోగవిలాసముల నుండి జనులను వారించుట, వస్తు వాహన వైరాగ్యము వీటి లక్ష్యాలు.

10 పదములు-నాలుగుమఠాలకు - తీర్థ,ఆశ్రమ,వన,అరణ్య, గిరి, పర్వత,సాగర, సరస్వతి, భారతి, పురి-అనే పదాలలో ఏదోఒకటి మఠాధి పత్యం ఇచ్చినపుడు (సన్యాసం ఇచ్చినపుడు) ఆ పీఠాధిపతికి ఇచ్చిన నూతన నామధేయం చివర వుండాలి. ఉదా: భారతీతీర్థ విద్యారణ్య మొ.

తత్త్వమసి=తత్+త్వం+అసి = గంగా, యమున, సరస్వతి అనే త్రివేణి సంగమంతో దీనిని పోల్చారు.

అధిపతులు : 1. పద్మపాదుడు పూర్వనామం (సనంద) (తూర్పు) 2. హస్తామలకులు (దక్షిణం) పూర్వనామం (పృధీవీధరుడు) 3. సురేశ్వరులు (పశ్చిమం) పూర్వనామంమండన మిశ్ర, విశ్వరూప 4.ఉత్తరం = ఆనందగిరి. పూర్వనామం (తోటకాచార్య)

ప్రస్తుత పీఠాధిపతులు : శ్రీశ్రీశ్రీ 1008 భారతీతీర్థమహాస్వాములవారు.

ఇలా నాలుగు దిగ్గజాలను ధర్మరక్షణకు నియమించి, ధర్మ ప్రచారం చేయమని వారికి ఆజ్ఞాపించారు శంకరులు. మఠంలో పాతుకుపోయి వుండ కూడదన్నారు. వేదశాస్త్రాలలో నిష్ణాతుడు, తపశ్శాలి, శాంతుడు, ఇంద్రియ నిగ్రహం కలిగినవాడుగా వుండాలి అన్నారు. కామ్యకర్మలు చేయరాదు. ఆత్మవిచారణలో వుండాలి. భిక్షాన్నం సేవించాలి. భక్తి జ్ఞానవైరా గ్యాలు అవశ్యం ఏకాంతం ఆత్మచింతనం. లోకమే పరమాత్మ, ఇవి ముఖ్యం యతికి అని సెలవిచ్చారు శంకరులు.

వచ్చినపని అయిపోయింది. మూలస్థానానికి చేరాలి. కేదారం చేరు కున్నారు. అపరిమితమైనచలి. జీవులకు ఉష్ణగుండం సృష్టించారు. తన యోగశక్తితో, అంతర్ముఖులయ్యారు. (ఆనందభాష్పాలు నాకు) దేవతలు, మునులు, భక్తులు విచ్చేసారు. జయజయ ధ్వానాలమధ్య ఒకదివ్యతేజం స్వామి నుండి వెలువడింది. నంది, ప్రమథులు స్వాగతం యిచ్చారు. ఆ దివ్యతేజంలో వృషభంపై త్రిశూలధారి దర్శనం అందరికీ లభించింది. ఆనందకోలాహలం దేవదుందుభులు, పుష్పవృష్టి, గిరిజారమణి పూల హారం అలంకరించి స్వామిని ఆహ్వానించింది. అక్కున చేర్చుకున్నది. వామాంగ సుందరి వాలుకన్నులతో నీరాజనం అర్పించింది. (నాకు ఆనందభాష్పాలు నా సతీతిలకం జ్ఞాపకం వచ్చింది) గాఢపరిష్వంగం శాశ్వతాలింగనం. అర్థనారీశ్వరులకు హారతులిచ్చారందరు.

గోబ్రాహ్మణేభ్యం: -సమస్తసన్మంగళానిభవంతు

శుభమస్తు నిత్యం-లోకాస్సమస్తాస్సుఖినోభవంతు

ప్రభువు, ప్రజలు ధర్మంగా నడుచుకొందురు గాక! స్వస్తి.

శ్రీశంకరాచార్య తారా స్తోత్రం

1. అద్వైత మత సిద్ధాంత స్థాపకం, జ్ఞానదాయకమ్
   నమామి శంకరం సాక్షాత్ ।శంకరం శాంతిదాయకమ్
2. ఆచార్యం, జగదుద్ధారం, షణ్మత స్థాపకం, హరమ్
   పంచాయతన సత్పూజాదాయకం ప్రణమామ్యహమ్
3. నిజసన్న్యాసరూపంతం, నిత్యముక్త మహేశ్వరమ్
   నిర్మలజ్ఞానసంకేతం, నమామి జగదీశ్వరమ్
4. చతుశ్శిష్య సమోపేతం, శృంగేరీ పీఠం సంస్థితమ్
   చతుష్పీఠ సుసంస్థాప్యం, నమామి పరమేశ్వరమ్
5. శ్రీదశోపనిషద్భాష్య - వేదాంత జ్ఞానగోచరమ్
   వ్యాఖ్యాసింహాసనాధీశం, జగత్పూజ్యం నమామ్యహమ్
6. శారదపీఠ సంస్థాపకంచ తుర్వేద వాక్యదమ్
   బ్రహ్మసూత్ర మహాభాష్య దాయకం ప్రణతోస్మ్యహమ్
7. ద్విసప్తతి మహాదుష్ట మతఖండనమండితమ్ (72 మతాలు)
   శం, నా, ర, గ, దే వీతీచసమ్మతం తం నమామ్యహమ్
8. రత్నగర్భ మహాగణపతిం, శ్రీచక్రదాయకమ్
   చంద్రమౌళీశ్వరం లింగస్థాపకం ప్రణమామ్యహమ్
9. తోటకం పద్మపాదంచ హస్తామలక సంయుతం
   సురేశ్వరాఖ్య సన్న్యాసస శిష్యంతం నమామ్యహమ్
10. దయాదాక్షిణ్య సంకేతం దక్షిణామూర్తి రుమితామ్
    ప్రణమామి సదాభక్త్యానారాయణసురూపిణమ్।
11. అణిమాదిగుణోపేతం - అష్టైశ్వర్య ప్రదాయకమ్
    అష్టారిష్ట కష్టనష్ట - నాశకం ప్రణమామ్యహమ్
12. సౌందర్యలహరీదేవీ మంత్రయంత్ర ప్రదాయకమ్
    శివానంద మహానందలహరీచ నమామ్యహమ్
13. దేవీ దేవాఖ్య సంకేత శ్రీచక్ర సృష్టినైపుణమ్
    నిర్బీజం బీజరూపంచ - నిత్యరూపం నమామ్యహమ్
14. లక్ష్మీనృసింహ భక్తంతం, లక్ష్మీ సత్కృపదాయకం
    పాదచారం సుసన్న్యాసం, పరమేశం నమామ్యహమ్

15. వర్షషోడశ సంయుక్తం ద్వాత్రింశద్వర్షసంయుతం
వ్యాసశ్రీ విశ్వనాథోక్తం, ఆయుర్భాగ్యం నమామ్యహమ్
16. ఆర్యాంబా గర్భసంభూతం, సుతంశివగురోః ప్రియమ్
మాతృభక్త సమోపేతం, మహిమానం నమామ్యహమ్
17. చండాలం శ్రీవిశ్వనాథే తిజ్ఞాత్వా సాష్టాంగ దాయకం
తత్కృపాశేష విద్యాసంయుక్తం నిత్యం నమామ్యహమ్
18. నర్మదా జలసంయుక్తం, కమండులు ధరం హరమ్
ధర్మరక్షాణఖ్య సద్దండ ధరం, నిత్యం నమామ్యహమ్
19. సర్వజ్ఞం సంయమివరం – సర్వజ్ఞ పీఠాధిరోహణమ్
సరహస్యాద్భుతరూపం సుసుందరం వందయామ్యహమ్
20. పాపప్రక్షాళనం దివ్యం, పావనం పరమేష్టినమ్
బ్రహ్మసత్యం జగన్మిథ్యేతి ప్రబోధం నమామ్యహమ్
21. సద్వరేణ్యం, సదానందం, సచ్చిద్రూపం సనాతనం
సారసారం, నిరాకారం, పరాకారం నమామ్యహమ్
22. సద్వరేణ్యం, చిద్విలాసం, స్వామినమ్, శాంతరూపిణమ్
సర్వవంద్యం, జగద్వంద్యం, సద్గురుం ప్రణమామ్యహమ్
23. జగద్గురుం, జనానందదాయకం, మోక్షదాయకం
కాషాయాంబర రుద్రాక్షభూతి భాసం నమామ్యహమ్
24. కాపాలికార్థం స్వశిరప్రదాయకం, త్యాగజీవినమ్
సుకపోలం సునాసంచసుందరం ప్రణమామ్యహమ్
25. జ్ఞానాన్మోక్షమితిప్రోక్తం, జ్ఞానవిజ్ఞానదాయకమ్
అజ్ఞానతిమిరఘ్నంతం, సద్గురుం ప్రణమామ్యహమ్
25. దీక్షానామ జన్మనామ, శంకరం లోక శంకరమ్
నమామిశిరసాదేవం, తన్నమామి పునఃపునః
27. చంద్రతారార్క సత్కీర్తిమంతం సచ్చంద్ర సుందరం
గుణసుందర సంకాశం – గురోర్గురం నమామ్యహమ్

ఫలశృతి

తారాస్తోత్రమిదం నిత్యం యః పఠేత్ సుసమాహితః
భక్తిజ్ఞానసమోపేతః, మోక్షం ప్రాప్నోతి శాశ్వతమ్.

–::0::–

శ్రీశంకరాచార్య పూజా విధానమ్

శ్రీ గణపతయే నమః శ్రీగురుభ్యోనమః

శ్రీ శంకరచరణారవిందాభ్యాం నమః

ఆచమ్య –శుభతిథౌ। శ్రీమాన్ గోత్రః నామధేయః, శ్రీమతః గోత్రస్య – నామధేయస్య మమ అఖండానంద సాక్షాత్కారరూప – బ్రహ్మప్రాప్తి.

సిద్ధ్యర్థం :-

శ్రీ పరశివ నవావతార శ్రీమచ్ఛంకర గురు భగవత్పాద పూజాం గత్వేన – ఆదౌ గణపతి పూజాం కరిష్యే। గణపతి పూజ తర్వాత శ్రీ శంకర భగవత్పాదపూజాం కరిష్యే అని మరల సంకల్పించవలయును. తర్వాత

కలశపూజ :-

బ్రహ్మాండోద తీర్థాని కరైః స్పృష్టాని తేరవే।
తేన సత్యేన మే దేవ తీర్థం దేహి దివాకర॥
(అనికలశమునకు బొట్టుపెట్టి అందు గంధపుష్పాక్షతలువేయవలయును)

శంఖ పూజ :-

"త్రైలోక్యే యాని తీర్థాని వాసుదేవస్య చాజ్ఞయా
శంఖే తిష్ఠంతి దేవేశ – తస్మాత్ శంఖం ప్రపూజయేత్ ॥
(అని శంఖమునలంకరించి, శంఖోదకమును కలశమందు పోసి పూజా ద్రవ్యములపై చల్లి మరల శంఖమును నీటితో నింపవలయును)

పీఠపూజ :-

వామదేవ్యై నమః జ్యేష్ఠాయై నమః
బలవికరణ్యై నమః – బలాయై నమః
సర్వభూత దమన్యై నమః – మనోన్మన్యై నమః
బ్రహ్మ మయైక మంచ పాదాయై నమః
విష్ణుమయైక మంచ పాదాయై నమః
రుద్రమయైక మంచ పాదాయై నమః
ఈశ్వరమయైక మంచ పాదాయై నమః
సదాశివైక మంచ పాదాయై నమః
శ్రీచక్ర రాజాయై నమః– పీఠస్థ దేవతాభ్యో నమః
(అని పీఠము నలుదెసల పీఠమందు పుష్పాక్షతలు చల్లవలయును)

వేదిక నడుమ ఐదుగురు శంకరాచార్యులను, ఆగ్నేయమున గణపతిని, నైఋతికోణమున దుర్గను, వాయవ్య కోణమున సరస్వతిని, ఈశాన్యకోణ మున క్షేత్రపాలకుని ఆవాహన చేయవలయును.

(శ్రీశంకరాచార్యానమః ఆవాహయామి అని ఇట్లు అందరిని ఆవాహన చేయవలయును).

ధ్యానము :- (ఓం మీఢుష్టమ - సుమనాభవ)

శ్లో॥ కైలాసే కమనీయ రత్నఖచితే - కల్పద్రు మూలే స్థితం ।
కర్పూర స్ఫటికేందు సుందరతనుం-కాత్యాయనీ సేవితం
గంగోత్తుంగ తరంగ రంజిత జటాభారం కృపాసాగరం
కంఠాలంకృత శేష భూషణమజం - మృత్యుంజయం భావయే॥

శ్రీ శంకర భగవత్పాదాచార్యాయ నమః ధ్యాయామి (అని ధ్యానించ వలయును.)

ఆవాహనము :- (ఓం నమస్తే రుద్ర - ముతతే నమః)

ఆగత్యమృత్యుంజయ చంద్రమౌళే వ్యాఘ్రాజినాలంకృత శూలపాణే
భక్తాళి సంరక్షణ కామధేనో - ప్రసీద విశ్వేశ్వర పార్వతీశ ॥
శ్రీ - నమః ఆవాహయామి

రత్న సింహాసనము :- (ఓంయాత ఇషు - మృడయ)

భాస్వన్మౌక్తిక తోరణైర్మరకత స్తంభాయుతాలంకృతే ।
సౌధే ధూపసువాసితే మణిమయే - మాణిక్యదీపాంచితే ।
బ్రహ్మేంద్రామరయోగి పుంగవగణైర్యుక్తేచ కల్పద్రుమైః
శ్రీమృత్యుంజయ సుస్థిరో భవవిభో। మాణిక్య సింహాసనే॥
శ్రీ-నమః రత్న సింహాసనం సమర్పయామి

పాద్యం :- (ఓం యాతేరుద్ర - చాకశీహి)

మందారమల్లీ కర వీర మాధవీ - పున్నాగనీలోత్పల పంకజాన్వితైః
కర్పూరపాటీర సువాసితైర్జలైరాధత్స్వ మృత్యుంజయ పాద్య ముత్తమమ్॥
శ్రీ-నమః పాద్యం సమర్పయామి॥

అర్ఘ్యం :- (ఓం యామిషం - జగత్)

సుగంధ పుష్ప ప్రకరై స్సువాసితైర్వి యన్నదీ శీతల వారిభి శ్శుభైః॥
త్రిలోక నాథార్తి హరార్ఘ్యమాదరాద్గృహాణ మృత్యుంజయ సర్వవందిత॥
శ్రీ-నమః అర్ఘ్యం సమర్పయామి ॥

ఆచమనీయం :- (ఓం శివేనవచసా - అసత్)

హిమాంబు వాసితై స్తోయై శ్శీతలైరతి పావనైః।
మృత్యుంజయ మహాదేవ శుద్ధాచమనమాచర ॥

శ్రీ-నమః ఆచమనీయం సమర్పయామి ॥

మధుపర్కం:- (ఓం అధ్వవో - న్యః)

గుడదధిసహితం మధుప్రకీర్ణం సుఘృతసమన్విత ధేను దుగ్ధయుక్తం
శుభకర మధుపర్కమాహర త్వం ।త్రిణయన మృత్యుహర త్రిలోక వంద్య।
శ్రీ-నమః పంచామృతస్నానం సమర్పయామి ॥

పంచామృతస్నానము :-

ఆప్యాయన్వ మున్నగు 5 పంచామృత మంత్రముల చేత కొబ్బరి నీటిచే తేనె, ఫల, గంధరసోదకాలతో పన్నీటితో అభిషేకించవలయును.

ఓం భవందేవం తర్పయామి : మహాంతం దేవం తర్పయామి

మధుపర్కస్నానం :- (ఓం అసౌయ - దిక్షు)

(నమక-చమక-పురుషసూక్తములతో శంకరునభిషేకించవలయును)

జగత్త్రయఖ్యాత సమస్త తీర్థైః సమాహృతైః
కల్మష హారిభిశ్చ। స్నానంస్తుతోయైస్సముదా గృహాణమృత్యుం జయానంత గుణాభిరామ
శ్రీ-నమః స్నానం సమర్పయామి॥

వస్త్రమ్ :- (ఓం శ్రితాస్సహస్ర - హితః)

శ్లో॥ పంచాస్యశత్రో పంచాస్య - పంచపాతక సంహర
పంచామృత స్నానమిదం కురుమృత్యుంజయ ప్రభో ॥
శ్రీ-నమః పంచామృతస్నానం సమర్పయామి
నానాహేమ విచిత్రాణి - చీని చీనాంబరాణి చ ।
వివిధానిచ దివ్యాని మృత్యుంజయ సుధారయ ॥
శ్రీ-నమః వస్త్రం సమర్పయామి

యజ్ఞోపవీతం :- (ఓం ఉత్తైనం-తినః)

విశుద్ధ ముక్తా ఫల జాల రమ్యం - మనోహరం కాంచన సూత్రయుక్త।
యజ్ఞోపవీతం పరమం పవిత్ర మాధత్స్వ మృత్యుంజయ భక్తిగమ్య।

భస్మము :- (ఓం త్ర్యంబకం - తాత్)

శ్రీ- నమః భస్మవిలేపనం సమర్పయామి ॥

శ్రీగంధమ్ :- (ఓం నమో అస్తునీలగ్రీవాయ - కరం నమః)

శ్రీగంధం ఘనసార కుంకుమ యుతం కస్తూరికా పూరితం ।
కాలేయేన హిమాంబునా విరచితం మందార సంవాసితం ।
సర్వాంగేషు విలేపయామి సతతం మృత్యుంజయశ్రీప్రభో ॥
శ్రీ-నమః శ్రీ గంధం ధారయామి॥

ధవాళాక్షతాః- అక్షతైర్ధవళైర్దివ్యైః సమ్యక్తిల సమిన్వితైః।

మృత్యుంజయ మహాదేవ పూజయామి వృషధ్వజ।
శ్రీ –నమః ధవళాక్షతాః పుష్పం సమర్పయామి ॥
పుష్పపూజా :– (పముంచధన్వ – వప)
చంపక పంకజ కురవ కుందైః కరవీర మల్లికాకుసుమైః
విస్తారయ జటాజూటం మృత్యుంజయ పుండరీక నయనాప్త।
ఇట శ్రీశంకరాచార్యులను 108నామాలతో పూలతో పూజింప వలయును.

1. ఓం శ్రీశంకరాచార్యాయ నమః
2. ఓం బ్రహ్మానంద ప్రదాయకాయ నమః.
3. ఓం అజ్ఞాన తిమిరాదిత్యాయ నమః
4. ఓం సుజ్ఞానాంబుధి చంద్రమసే నమః
5. ఓం వర్ణాశ్రమ ప్రతిష్ఠాత్రే నమః
6. ఓం శ్రీమతే నమః
7. ఓం ముక్తి ప్రదాయకాయ నమః
8. ఓం శిష్యోపదేశ నిరతాయ నమః
9. ఓం భక్తాభీష్ట ప్రదాయకాయ నమః
10. ఓం సూక్ష్మతత్త్వ రహస్యజ్ఞాయ నమః
11. ఓం కార్యాకార్య ప్రబోధకాయ నమః
12. ఓం జ్ఞానముద్రాంచిత కరాయ నమః
13. ఓం శిష్య హృత్తాపహారకాయ నమః
14. ఓం పారివ్రజ్యాశ్రమోద్ధర్త్రే నమః
15. ఓం సర్వతంత్ర స్వతంత్ర ధియే నమః
16. ఓం శ్రీమదద్వైత స్థాపనాచార్యాయ నమః
17. ఓం సాక్షాచ్ఛంకర రూపభృతే నమః
18. ఓం షణ్మతస్థాపనాచార్యాయ నమః
19. ఓం త్రయీమార్గప్రకాశకాయ నమః
20. ఓం వేదవేదాంతతత్త్వాయ నమః
21. ఓం దుర్వాది మత ఖండనాయ నమః
22. ఓం వైరాగ్య నిరతాయ నమః
23. ఓం శాంతాయ నమః
24. ఓం సంసారార్ణవతారకాయ నమః
25. ఓం ప్రసన్న వదనాంభోజాయ నమః

26. ఓం పరమార్ధ ప్రకాశకాయ నమః
27. ఓం పురాణశ్రుతి సారజ్ఞాయ నమః
28. ఓం నిత్యతృప్తాయ నమః
29. ఓం మహతే నమః
30. ఓం మునయే నమః
31. ఓం నిత్యానందాయ నమః
32. ఓం నిరాతంకాయ నమః
33. ఓం నిస్సంగాయ నమః
34. ఓం నిర్మలాత్మకాయ నమః
35. ఓం నిర్మమాయ నమః
36. ఓం నిరహంకారాయ నమః
37. ఓం విశ్వవంద్య పదాంబుజాయ నమః
38. ఓం సత్యప్రదానాయ నమః
39. ఓం సద్భావాయ నమః
40. ఓం సంఖ్యాతీత గుణోజ్జ్వలాయ నమః
41. ఓం అనఘాయ నమః
42. ఓం సారహృదయాయ నమః
43. ఓం సుధియే నమః
44. ఓం సారస్వత ప్రీతాయ నమః
45. ఓం సత్యాత్మనే నమః
46. ఓం పుణ్యశీలాయ నమః
47. ఓం సాంఖ్యయోగ విచక్షణాయ నమః
48. ఓం తపోరాశయే నమః
49. ఓం మహాతేజసే నమః
50. ఓం గుణత్రయ విభాగ విదే నమః
51. ఓం కలిఘ్నాయ నమః
52. ఓం కాలకర్మజ్ఞాయ నమః
53. ఓం తమోగుణనివారకాయ నమః
54. ఓం భగవతే నమః
55. ఓం భారతీ జేత్రే నమః
56. ఓం శారదాహ్వానపండితాయ నమః

57. ఓం ధర్మాధర్మ విభాగజ్ఞాయ నమః
58. ఓం లక్ష్యభేద ప్రదర్శకాయ నమః
59. ఓం నాదబిందుకళాభిజ్ఞాయ నమః
60. ఓం యోగిహృత్పద్మభాస్కరాయ నమః
61. ఓం అతీంద్రియ జ్ఞాననిధయే నమః
62. ఓం నిత్యానిత్య వివేకవతే నమః
63. ఓం చిదానందాయ నమః
64. ఓం చిన్మయాత్మనే నమః
65. ఓం పరకాయ ప్రవేశ కృతే నమః
66. ఓం అమానుష చారిత్రాఢ్యాయ నమః
67. ఓం క్షేమదాయినే నమః
68. ఓం క్షమాకరాయ నమః
69. ఓం భవ్యాయ నమః
70. ఓం భద్రప్రదాయ నమః
71. ఓం భూరిమహిమ్నే నమః
72. ఓం విశ్వరంజకాయ నమః
73. ఓం స్వప్రకాశాయ నమః
74. ఓం వేదాధారాయ నమః
75. ఓం విశ్వబంధవే నమః
76. ఓం శుభోదయాయ నమః
77. ఓం విశాలకీర్తయే నమః
78. ఓం వాగీశాయ నమః
79. ఓం సర్వలోక హితోత్సుకాయ నమః
80. ఓం కైలాస యాత్రాసంప్రాప్త చంద్రమౌళి ప్రపూజకాయనమః
81. ఓం కాంచ్యాం శ్రీచక్రరాజాఖ్య యంత్రస్థాపన దీక్షితాయ నమః
82. ఓం శ్రీ చక్రాత్మక తాటంకతోషితాంబా మనోరథాయ నమః
83. ఓం శ్రీ బ్రహ్మసూత్రోపనిషద్భాష్యాది గ్రంథకల్పనాయ నమః
84. ఓం చతుర్దిక్చతురామ్నాయ ప్రతిష్ఠాత్రే నమః
85. ఓం మహామతయే నమః
86. ఓం ద్విసప్తతిమతోచ్ఛేత్రే నమః
87. ఓం సర్వదిగ్విజయ ప్రభవే నమః

88. ఓం కాషాయవసనోపేతాయ నమః
89. ఓం భస్మోద్ధూళిత విగ్రహాయ నమః
90. ఓం జ్ఞానాత్మకైక దండాఢ్యాయ నమః
91. ఓం కమండలు లసత్కరాయ నమః
92. ఓం గురుభూమండలాచార్యాయ నమః
93. ఓం భగవత్పాద సంజ్ఞికాయ నమః
94. ఓం వ్యాససందర్శన ప్రీతాయ నమః
95. ఓం ఋషిశృంగపురేశ్వరాయ నమః
96. ఓం సౌందర్యలహరీముఖ్య బృహత్‌స్తోత్ర విధాయకాయ నమః
97. ఓం చతుష్షష్టి కళాభిజ్ఞాయ నమః
98. ఓం బ్రహ్మరాక్షసతోషకాయ నమః
99. ఓం శ్రీమండనమిశ్రాఖ్య స్వయంభూ జయ సన్నుతాయ నమః
100. ఓం శ్రీ తోటకాచార్య సంపూజ్యాయ నమః
101. ఓం శ్రీ పద్మ పాదార్చితాంఘ్రికాయ నమః
102. ఓం శ్రీ హస్తామలక యోగీంద్ర బ్రహ్మజ్ఞాన ప్రదాయకాయ నమః
103. ఓం శ్రీ సురేశ్వరాఖ్య సచ్ఛిష్యసన్యాసాశ్రమ దాయకాయ నమః
104. ఓం నృసింహ భక్తాయ నమః
105. ఓం సద్రత్న గర్భహేరంబ పూజకాయ నమః
106. ఓం వ్యాఖ్యాసింహాసనా ధీశాయ నమః
107. ఓం జగత్పూజ్యాయ నమః
108. ఓం శ్రీ జగద్గురవే నమః

ఓం శ్రీ శంకరాచార్యాయ నమః

నానా విధ పరిమళ పత్ర - పుష్పాణి పూజయామి

ధూపం :- (ఓం అవతత్య - భవ)

శ్లో॥ కర్పూర చూర్ణం కపిలాజ్యపూతం దాస్యామి కాలేయ సమన్వితైశ్చ।
సముద్భవం పావన గంధధూపం మృత్యుంజయయాంగం పరిరంజయామి।
శ్రీ-నమః ధూపమాఘ్రాపయామి ॥

దీపం :- (ఓం విజ్యం - గధిః)

వర్తిత్రయోపేత మఖండ దీప్త్యా - తమోపహం బాహ్యమధాంతరం చ।
సాజ్యం సమస్తామర వర్గహృద్యం సురేశ మృత్యుంజయ పశ్యదీపమ్॥
శ్రీ-నమః దీపం దర్శయామి

నైవేద్యమ్ :- (ఓం యాతే - భుజ)

రాజాన్నం మధురం నితాంత మృదులం మాణిక్య పాత్రేస్థితం ।
హిందూ జీరక సన్మరీచిమిళితైః శాకైరనేకైః శుభైః
పాకం సమ్యగపూప సూపసహితం సద్గోఘృతేనా ప్లుతం
శ్రీమృత్యుంజయ పార్వతీప్రియ విభో సాపోశనం భుజ్యతామ్ ॥
శ్రీ-నమః మహానైవేద్యం సమర్పయామి

పానీయమ్ :-

శ్లో॥ శీతలం మధురం స్వచ్ఛం పావనం వాసితం లఘు
మధ్యే స్వీకురు పానీయం శివ మృత్యుంజయ ప్రభో ।
శ్రీ-నమః మధ్యే పానీయం సమర్పయామి.

తాంబూలం : (ఓం నమస్తే అస్త్వాయుధా - ధన్వనే)

శ్లో॥ మౌక్తిక చూర్ణ సమేతైః మృగమదఘనసార వాసితైః।
పూగైః పర్ణైః స్వర్గసమానైః మృత్యుంజయ తేఽర్పయామి।
శ్రీ-నమః మంగళనీరాజనం సమర్పయామి॥

నీరాజనం :- (ఓం పరితేధన్వనో - హితం । నర్యప్రజాంమే)

శ్లో॥ నీరాజనం నిర్మల దీప్తి మద్భిః దీపాంకురై రుజ్జ్వల ముచ్ఛ్రితైశ్చ।
ఘంటానినాదేన సమర్పయామి మృత్యుంజయాయ-త్రిపురాంతకాయ॥
శ్రీ-నమః కర్పూర మంగళ దివ్య నీరాజనం సమర్పయామి.

మంత్రపుష్పమ్ :- (ఓంనమస్తే అస్తు-నమః) ఓం సహస్రశీర్షం దేవం

శ్లో॥ పున్నాగనీలోత్పల కుంద జాజి మందారమల్లీ కరవీరపంకజైః
పుష్పాంజలింబిల్వదళైస్తులస్యా మృత్యుంజయాంఘ్రౌవినివేశ యామి।
శ్రీ-నమః మంత్రపుష్ప సమర్పయామి

ప్రదక్షిణ నమస్కారమ్ :- (యానికానిచ - మహేశ్వర)

శ్లో॥ పదే పదే సర్వతమోనికృంతనం పదే పదే సర్వశుభప్రదాయకం।
ప్రదక్షిణం భక్తియుతేన చేతసా కరోమి మృత్యుంజయ రక్షరక్షమాం।
శ్రీం - నమః ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి

పుష్పాంజలి :- శ్రీనిర్గుణశరీరాయ -అసంగాయ-పరమాత్మనే- నాంతః ప్రజ్ఞాయ -న బహిఃప్రజ్ఞాయ న ప్రజ్ఞానఘనాయ-అదృశ్యాయ- అవ్యవహారాయ-అమాత్రాయ-ప్రపంచోపశమాయ-శివాయ శాంతాయ అద్వైతాయ -అనంత రూపాయ-అహంకార వినిర్ముక్తాయ-జగన్మంగళమూర్తయే- జగద్ధి తాయ-నిరస్తా విద్యా తమోమోహాయ-ఓంకారాయ-తురీయా తీతాయ సదా శివాయ-పరమాత్మనే

శ్రీశంకరాచార్యాయనమః పుష్పాంజలిం దదామి ॥

ఓం నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యాసంప్రదాయ కర్తృభ్యో
వంశఋషిభ్యః ఓం న కర్మణా .... సమహేశ్వరరి ॥
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జగద్గురో ।
యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే ॥
అనయా ధ్యానావాహనాది పూజయా చ భగవాన్ సర్వాత్మకః
శ్రీమచ్ఛంకరాచార్యః సుప్రీతః సుప్రసన్నో వరదో భవతు।
(పిదప శంకర విజయములలో శంకర జననము వఱకు చదువుట)

1. సర్వతంత్ర స్వతంత్రాయ సదాత్మాద్వైత వేదినే ।
   శ్రీమతే శంకరార్యాయ వేదాంత గురవే నమః ।
2. శ్రుతి స్మృతి పురాణానామాలయం కరుణాలయం ।
   నమామి భగవత్పాదశంకరం - లోకశంకరమ్ ॥
3. గురుర్బ్రహ్మా, గురుర్విష్ణు, ర్గురుర్దేవో మహేశ్వరః ।
   గురుస్సాక్షాత్పరబ్రహ్మ - తస్మై శ్రీ గురవే నమః।

ఆశీర్వచనము - మంగళ హారతి గురుపూజ
తీర్థ ప్రసాదములు తీసుకొనుట బ్రాహ్మణ భోజనము

ఓం తత్సత్ సర్వం శ్రీ శంకర భగవత్పాదాచార్యార్పణమస్తు
సర్వేజనా స్సుఖినో భవంతు । సమస్త సన్మంగళానిభవంతు ॥

దేవతల అవతారాలు

శంకరుడు-శంకరాచార్యులు
కుమారస్వామి-కుమారిలభట్టు
విష్ణుమూర్తి-పద్మపాదుడు
వాయుదేవుడు-హస్తామలకుడు
వాయుదేవునిపదవఅంశ-తోటకాచార్యులు
బ్రహ్మదేవుడు-విశ్వరూపుడు (మండనమిశ్ర) సురేశ్వరులు
సరస్వతి-ఉభయభారతి (విశ్వరూపునిభార్య)
బృహస్పతి-ఆనందగిరి
అనూరుడు-సనందుడు
వరుణుడు-చిత్సుఖాచార్యుడు

ఈశ్వరాజ్ఞపై దేవతలందరు ఇలా అవతరించి అద్వైతమత స్థాపనకు శంకరాచార్యులకు సహకరించారు.